Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 64 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 04-3-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9959479375

## నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీపాల్ రెడ్డి, కరీంనగర్ నుండి మల్కా కొమురయ్య గెలుపు

- నల్గొండ-ఖమ్మం-వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గెలుపు
- కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ నుండి మల్కా కొమురయ్య విజయం
- మల్కా కొమురయ్యకు మద్దతు పలికిన బీజేపీ




**హైదరాబాద్:** తెలంగాణలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ, బీజేపీ మద్దతిచ్చిన అభ్యర్థులు గెలుపొందారు. నల్గొండ-ఖమ్మం-వరంగల్ పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి, కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఎన్నికల్లో మల్కా కొమురయ్య విజయం సాధించారు. మల్కా కొమురయ్యకు బీజేపీ మద్దతు పలికింది.శ్రీపాల్ రెడ్డి రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో విజయం సాధించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎవరికీ మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియను చేపట్టారు. దీంతో రెండో ప్రాధాన్యత ఓట్లతో సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిపై శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. బీజేపీ మద్దతు పలికిన మల్కా కొమురయ్యకు 12,959 మొదటి ప్రాధాన్యత ఓట్లు వచ్చాయి. ఆయన పీఆర్టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డిపై విజయం సాధించారు. విజయం సాధించేందుకు 12,081 ఓట్లుగా అధికారులు నిర్ధారించారు. మల్కా కొమురయ్యకు 12,959 ఓట్లు వచ్చాయి.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం..

- గ్లోబల్ ర్యాంకింగ్స్ విడుదల..
- భారత్‌లో లోపభూయిష్టం!
- ఆసియా దేశాల్లో బలహీనంగా ప్రజాస్వామ్యం

ప్రపంచంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. "ది ఎకనమిస్ట్" కు చెందిన ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రతియేటా ఈ సంస్థ ప్రపంచంలోని 150కి పైగా దేశాల్లో వివిధ విధానాలను అనుసరించి ఆయా దేశాల్లో ఉన్న ప్రజాస్వామ్యాన్ని కొలిచి ర్యాంకులు ప్రకటిస్తోంది. 2006 నుంచి కొనసాగిస్తున్న ర్యాంకులు ప్రకటిస్తున్న ఈ సంస్థ గత ఏడాది 167 దేశాల్లో ప్రజాస్వామ్యాన్ని కొలిచి "డెమోక్రసీ ఇండెక్స్ 2024" జాబితా రూపొందించింది. సున్నా నుంచి 10 వరకు స్కోర్ పెట్టి అత్యధిక స్కోర్ సాధించిన దేశాలకు ఉత్తమ ప్రజాస్వామ్యం కల్గిన దేశాలుగా టాప్ ర్యాంక్ ఇచ్చింది. గత 16 ఏళ్లుగా మొదటి ర్యాంకులో కొనసాగుతున్న నార్వే ఈసారి కూడా 9.81 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలవగా, ఆ తర్వాతి స్థానంలో న్యూజీలాండ్, స్వీడన్ దేశాలు నిలిచాయి. అలాగే ఇండెక్స్‌లో తక్కువ స్కోర్ చేసిన దేశాలను చెత్త ప్రజాస్వామ్య దేశాలుగా పేర్కొంది.

ఆ జాబితాలో భారత పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్తాన్ ఉన్నాయి. ఈ దేశాల్లో ప్రజాస్వామ్య విలువలు నానాటికీ క్షీణిస్తున్నాయని కూడా ఈ నివేదిక పేర్కొంది.భారత్ పొరుగున ఉన్న మూడు దేశాలతో పాటు ఈ నివేదిక ప్రకారం మయన్మార్ (166), ఉత్తర కొరియా (165), చైనా (145), లావోస్ (160), వియత్నాం (133) వంటి ఇతర ఆసియా దేశాలు కూడా చెత్త ప్రజాస్వామ్య దేశాలుగా ఇండెక్స్ ర్యాంకింగ్‌లో స్థానం సంపాదించాయి.

ఇండెక్స్‌లో అఫ్ఘనిస్తాన్ కేవలం 0.25 పాయింట్లను మాత్రమే సాధించి అట్టడుగు స్థానంలో నిలిచింది. అంటే 167 దేశాల జాబితాలో ఆ దేశం సాధించిన ర్యాంక్ 167. తాలిబాన్ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు దాదాపుగా కుప్పకూలినందున 2021 నుండి అఫ్ఘనిస్తాన్ అత్యల్ప స్థానంలో

మిగతా 2లో




## కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్ : కెటిఆర్



**హైదరాబాద్:** కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. ఏడాది క్రితం చెప్పింది.. ఇవాళ అక్షరాలా నిజమైందని చెప్పారు. తెలంగాణలో జిఎస్‌టి రాబడులు తగ్గడంపై కెటిఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. అసమర్థ సిఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారని, దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారని మండిపడ్డారు. గతేడాది 10 శాతం నమోదైన జిఎస్‌టి వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థిక రంగంలో ఈ విధ్వంసం అని, మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభం అని విమర్శించారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే..రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరం అని పేర్కొన్నారు. కెసిఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి..

## గిర్ అడవుల్లో ప్రధాని మోడీ లయన్ సఫారీ



ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం గుజరాత్ జునాగఢ్ జిల్లాలోని గిర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. సమిష్టి ప్రయత్నాల ఫలితంగా ఆసియాటిక్ సింహాల సంఖ్య పెరిగిందని ఆయన తన ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆసియాటిక్ సింహాలు నివసిస్తున్న చుట్టుపక్కల గిరిజనులు, మహిళలు అందించిన సేవలను ఆయన ఈ సందర్భంగా పొగిడారు. 'ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా నేటి ఉదయం నేను గిర్‌లో సఫారీకి వెళ్లాను. ఈ గిర్ ప్రాంతం ఆసియాటిక్ సింహాలకు అభయారణ్యంగా ఉంది. గిర్ ప్రాంతం విషయానికి వస్తే, నేను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మనమంతా సమిష్టిగా పనిచేసి విషయాలు గుర్తుకొస్తున్నాయి' అని తన ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. 'గత కొన్ని ఏళ్లలో మనం ఆసియాటిక్ సింహాల పెరుగుదలకు సమిష్టిగా కృషి చేశాము. మనతోపాటు ఆసియాటిక్ సింహాలు నివసిస్తున్న చుట్టుపక్కల గిరిజనులు, మహిళలు వాటి సంరక్షణ,

మిగతా 2లో



## ఏపీ ప్రభుత్వంపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు

**న్యూఢిల్లీ :** కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు.

సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ

మిగతా 2లో

## 2050 నాటికి ప్రతి పది మందిలో ఒకరికి వినికిడి లోపం: మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్:** ప్రపంచ జనాభాలో ఐదు శాతం కంటే ఎక్కువ మందికి అంటే సుమారు 43 కోట్ల మంది వినికిడి లోపంతో బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. అంతేకాకుండా 2050 నాటికి 70 కోట్లకు పైగా వ్యక్తులు, లేదా ప్రతి పది మందిలో ఒకరు, వినికిడి లోపంతో బాధపడుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాలు వెల్లడిస్తున్నట్టు తెలిపారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని ఒక ఇ.ఎన్.టి ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ సోమవారం గోడపత్రికను ఆవిష్కరించి, శస్త్ర చికిత్సను విజయవంతం చేసుకున్న చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అనంతరం

మిగతా 2లో

## అనుమతులు లేని హోర్డింగులను తొలగించాలి




2లో



2లో

దుబాయ్‌లో సంబరాలు చేసుకున్నాడన్న రేవంత్ రెడ్డి విమర్శలపై స్పందించిన హరీశ్ రావు

## అయోధ్య రామాలయంపై దాడికి ఉగ్ర కుట్ర



2లో



## అర్జెంటుగా పిల్లల్ని కనండి : తమిళ ప్రజలకు సీఎం స్టాలిన్

**చెన్నై :** లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నం లోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ " నవదంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో

మిగతా 2లో

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం..

కొనసాగుతూ వస్తోంది. పౌర హక్కుల అణచివేత, మహిళల విద్య, పని ప్రదేశాల్లో మహిళల భాగస్వామ్యంపై ఆంక్షలు, మీడియా స్వేచ్ఛ లేకపోవడం వంటి అంశాలు ఈ దేశాన్ని అత్యల్ప స్థానంలో నిలబెట్టాయి. డెమొక్రసీ ఇండెక్స్ ర్యాంకులను విడుదల చేయడం మొదలు పెట్టినప్పటి నుంచి పాకిస్తాన్ ర్యాంక్‌ను గమనిస్తే.. 6 స్థానాలు దిగజారింది. ప్రపంచంలోని మొత్తం 167 దేశాల్లో ఆ దేశం 124వ ర్యాంకు సాధించింది. ప్రజాస్వామ్యం విషయంలో అధ్వాన్నమైన పనితీరు ప్రదర్శిస్తున్న టాప్ 10 దేశాల్లో పాకిస్తాన్ ఒకటిగా చేరింది. అంటే ఆ దేశంలో ప్రతియేటా ప్రజాస్వామ్య విలువలు నానాటికీ క్షీణిస్తున్నాయని అర్థం. రాజకీయ అస్థిరత, ఎన్నికల ప్రక్రియలో మోసాలు, పాలనలో సైనిక జోక్యం పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలపై అణిచివేత, పత్రికా స్వేచ్ఛ లేకపోవడం, పారదర్శకత లేకపోవడం వల్ల ఆ దేశ పరిస్థితి నిరంతరం క్షీణిస్తోంది.

జూలై 2024లో దేశంలో ప్రారంభమైన రాజకీయ అస్థిరత అంతమయ్యే సంకేతాలను చూపించకపోవడంతో బంగ్లాదేశ్ 100వ స్థానంలో ఉంది. ప్రధాన మంత్రి షేక్ హసీనా దేశం విడిచి పారిపోవాల్సి వచ్చిన తర్వాత, నోబెల్ బహుమతి గ్రహీత ముహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పటికీ.. పరిస్థితిలో సానుకూల మార్పులేవీ లేకపోగా ప్రజాస్వామ్య విలువలు మరింత దిగజారాయి. హిందువులపై జరిగిన దాడులు, హింస, ప్రపంచ స్థాయిలో బంగ్లాదేశ్ ప్రతిష్టను దెబ్బతీశాయి. చివరికి ప్రజాస్వామ్య సూచిక 2024 నివేదికలో ఆ దేశ ర్యాంకింగ్‌ను ప్రభావితం చేశాయి. 2023తో పోలిస్తే బంగ్లాదేశ్ 25 పాయింట్లు దిగజారినట్లు తాజా ర్యాంకింగ్ స్పష్టం చేస్తోంది.

**లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాల జాబితాలో భారతదేశం, అమెరికా, ఫ్రాన్స్**

ఆసియా దేశాల్లో భారత్ మెరుగైన స్థానంలోనే ఉన్నప్పటికీ.. ప్రపంచవ్యాప్తంగా తయారు చేసిన జాబితాలో 41వ స్థానంలో నిలించింది. మెరుగైన ర్యాంకింగ్‌తో పాటు ప్రతియేటా ప్రజాస్వామ్య విలువలను పెంపొందించుకుంటూ ముందుకెళ్లే దేశాలను సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. అలాకాకుండా ప్రజాస్వామ్య విలువల్లో తేడా వచ్చి ర్యాంకు తగ్గితే.. లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. ప్రస్తుతం భారతదేశం లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాల జాబితాలో ఉంది. ఈ నివేదిక భారతదేశంలో ప్రజాస్వామ్యం గురించి ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఫ్రాన్స్‌ను సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాల జాబితా నుంచి లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాల కేటగిరీకి తగ్గించగా, 28వ ర్యాంకు పొందిన అమెరికా కంటే 26 పాయింట్లతో కాస్త మెరుగ్గా ఉంది. ఆసియాలో దక్షిణ కొరియా కూడా సంపూర్ణ ప్రజాస్వామ్య కేటగిరీ నుంచి వైదొలిగి సూచికలో 32వ ర్యాంకును పొందింది. యూరోపియన్ సెంటర్ ఫర్ పాపులిజం స్టడీస్ ప్రకారం, ఎన్నికలు న్యాయబద్ధంగా, స్వేచ్ఛగా జరుగుతూ, ప్రాథమిక పౌర హక్కులను గౌరవిస్తున్నప్పటికీ.. మీడియా స్వేచ్ఛ లేకపోవడం, రాజకీయ ప్రత్యర్థులను, విమర్శకులను స్వల్పంగా అణచివేయడం వంటి పరిస్థితులు ఉంటే ఆ దేశాలను లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. అలాగే ఈ దేశాల్లో రాజకీయ సంస్కృతి అభివృద్ధి చెందకపోవడం, రాజకీయాల్లో తక్కువ భాగస్వామ్యాన్ని కలిగి ఉండడం, పాలన పనితీరులో సమస్యలు కలిగి ఉండడం వంటివి ప్రజాస్వామ్యం గణనీయమైన లోపాలుగా నివేదిక చెబుతోంది.

**యుద్ధంతో ప్రజాస్వామ్యం పతనం**

గత కొన్నేళ్లుగా యుద్ధం చేస్తున్న దేశాల్లో ప్రజాస్వామ్య సూచిక క్షీణించింది. రష్యా - ఉక్రెయిన్ మధ్య 2022 నుంచి యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం రష్యా డెమోక్రసీ ఇండెక్స్‌లో 150వ స్థానంలో నిలవగా, ఉక్రెయిన్ 92వ స్థానంలో నిలిచింది. రష్యాను నియంతృత్వ దేశంగా పేర్కొనగా.. ఉక్రెయిన్‌ను హైబ్రిడ్ పాలన అమలవుతున్న దేశంగా ఈ నివేదిక వర్గీకరించింది. ఇరాక్ సహా అనేక అరబ్ దేశాలను నిరంకుశ పాలన అమలవుతున్న దేశాలుగా నివేదిక పేర్కొంది.

ఈ దేశాల్లో 2012 నుంచి స్కోర్ తగ్గుతోందని.. ఆయా దేశాల్లో సంపూర్ణ రాచరికాలు, నిరంకుశ పాలనతో పాటు కొన్ని దేశాల్లో అంతర్గత ఘర్షణల కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా దేశాల్లో ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాతినిధ్యం అత్యంత అరుదు అని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇరాక్ 2018లో 4.1 స్కోరుతో ఉండగా.. అది 2024 నాటికి 2.8కు క్షీణించి 167 దేశాల్లో 126వ స్థానంలో నిలిచింది.

**ర్యాంకింగ్ ప్రక్రియ ఎలా ఉంటుందంటే?**

డెమోక్రసీ ఇండెక్స్ రూపొందించేందుకు %జుఖ×% స్కేలుగా 0 నుంచి 10 వరకు నిర్ణయించింది. ఇందులో అత్యుత్తమ ప్రజాస్వామ్య విలువలు పాటిస్తూ, ప్రజాస్వామ్య విధానాలు అమలు చేస్తున్న దేశాలకు మెరుగైన స్కోరు దక్కుతుంది. ఇందుకోసం ఆయా దేశాల్లో ఎన్నికల ప్రక్రియ, ప్రభుత్వ పనితీరు, రాజకీయ భాగస్వామ్యం, రాజకీయ సంస్కృతి, పౌర హక్కులు, స్వేచ్ఛ ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుంటారు. దేశాలను నాలుగు వర్గాలుగా విభజించారు. ఆ ప్రకారం..

సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాలు (8 కంటే ఎక్కువ స్కోర్ చేసిన దేశాలు)

లోపభూయిష్ట ప్రజాస్వామ్యాలు (6 - 8 మధ్య స్కోర్ చేసిన దేశాలు)

హైబ్రిడ్ పాలన కల్గిన దేశాలు (4 నుంచి 6 మధ్య స్కోర్ చేసిన దేశాలు)

నిరంకుశ / నియంతృత్వ దేశాలు (4 లేదా అంతకంటే తక్కువ స్కోర్ కల్గిన దేశాలు)

గత 2 దశాబ్దాల్లో ప్రపంచ సగటు కూడా తగ్గుతోందని నివేదిక గుర్తించింది. 2015లో ప్రపంచ సగటు స్కోరు 5.55గా ఉండగా.. అది 2024 నాటికి 5.17కు చేరుకుంది. ప్రపంచ జనాభాలో కేవలం 6.6 శాతం మంది మాత్రమే ఇప్పుడు సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాల్లో నివసిస్తున్నారు. పదేళ్ల క్రితం వారి సంఖ్య ప్రపంచ జనాభాలో 12.5 శాతంగా ఉండేది. ప్రపంచ జనాభాలో ఎక్కువ భాగం, అంటే ప్రతి ఐదుగురిలో ఇద్దరు - నిరంకుశ పాలనలో జీవిస్తున్నారని తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# గిర్ అడవుల్లో ప్రధాని మోడీ లయన్ సఫారీ

పెరుగుదలకు విశేష కృషి చేశారు' అని పేర్కొన్నారు.'దశాబ్దకాలంలో పులులు, చిరుతలు, ఖడ్గమృగాలు కూడా గణనీయంగా పెరిగాయి. మనం వన్యప్రాణులను ఎంతగా ఆదరిస్తున్నామో, అటవీ జంతువులకు స్థిరమైన ఆవాసాలు నిర్మించడానికి ఎంతగా కృషిచేస్తున్నామో తెలుస్తోంది' అని మోడీ మరో ట్వీట్‌లో పేర్కొన్నారు. అంతేకాక ఆయన తన సఫారీకి సంబంధించిన ఫోటోలను కూడా పోస్ట్ చేశారు. ఈ ఆసియాటిక్ సఫారీ సందర్భంగా ప్రధాని వెంట కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు శాఖ మంత్రి భూపేందర్ యాదవ్, ఇతర మంత్రులు, అటవీ శాఖ సీనియర్ అధికారులు ఉన్నారు. తరువాత ప్రధాన మంత్రి గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయం అయిన ససన్ గిర్‌లో జరిగిన జాతీయ వన్యప్రాణుల బోర్డు ఏడవ సమావేశానికి అధ్యక్షత వహించారు. గుజరాత్‌లో ఏకైక నివాసంగా ఉన్న ఆసియాటిక్ సింహాల సంరక్షణకు ఉద్దేశించిన 'ప్రాజెక్ట్ లయన్' కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 2900 కోట్లకు పైగా నిధిని ఆమోదించినట్లు ఓ ప్రభుత్వ ప్రకటన తెలిపింది.

దాదాపు 30000 చదరపు కిలోమీటర్లు ఉన్న ఆసియాటిక్ సింహాల నివాస ప్రదేశం గుజరాత్‌లోని తొమ్మిది జిల్లాలు, 53 తాలూకాల మేరకు విస్తరించి ఉంది. దీనికితోడు జాతీయ ప్రాజెక్టులో భాగంగా జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాలియా వద్ద 20.24 హెక్టార్లకుపైగా భూమిలో వన్యప్రాణుల కోసం 'జాతీయ రిఫెరల్ సెంటర్' ఏర్పాటుచేయబడుతోందని ఆ ప్రభుత్వ ప్రకటన పేర్కొంది.

దీనికి ముందు మోడీ సోమనాథ్ ఆలయాన్ని సందర్శించి శివుడికి అర్చనలు చేశారు. అంతేకాక ఆదివారం మోడీ జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను సందర్శించారు. అటవీశాఖ అతిథి గృహం అయిన సిన్హ్ సదన్‌లో ఆయన రాత్రి బసచేశారు. సోమవారం మధ్యాహ్నం గిర్ వన్య ప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించిన 'నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్' కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. తరువాత మోడీ అటవీ సిబ్బందితో ముచ్చటించారు.

# ఏపీ ప్రభుత్వంపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు

ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కార్యాలయం వెలుపల సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క - సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

ఇక నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చెప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతోపాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు.

అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలీమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు.

కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరాన్నారు. తుమ్మడిహట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించి పనులు మొదలు పెట్టనున్నామన్నారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో కూడా కేంద్రంతో చర్చించామన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు.

# ఎండలు మండుతున్నాయి.. మీటర్లు తిరుగుతున్నాయి

## - పెరుగుతున్న ఉష్ణోగ్రతలు.. రికార్డ్ స్థాయిలో విద్యుత్ డిమాండ్




**హైదరాబాద్:** ఎండలు మండిపోతున్నాయి. గ్రేటర్‌లో పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలు దాటిపోతున్నాయి. ఈ ఉష్ణోగ్రతలకు ఉక్కపోత తోడవడంతో కరెంట్ మీటర్లు గిరగిర తిరుగుతున్నాయి. దీంతో విద్యుత్ వినియోగం డిమాండ్ అనూహ్యంగా పెరుగుతోంది. ఫిబ్రవరి మొదటి రెండువారాలు సగటున డిమాండ్ 60 మిలియన్ యూనిట్లు నమోదు కాగా, తాజాగా 73 మిలియన్ యూనిట్లకు చేరింది.

**ఫిబ్రవరిలోనే ఏప్రిల్ డిమాండ్..**

సాధారణంగా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. కానీ గతంలో ఏప్రిల్‌లో నమోదైన గరిష్ఠ డిమాండ్ 3435 మెగావాట్లు దాటి ప్రస్తుతం ఈ ఫిబ్రవరిలో 3455 మెగావాట్ల డిమాండ్ నమోదవుతోంది. ఈ నేపథ్యంలో మార్చి, ఏప్రిల్‌ల్లో ఏ మేరకు డిమాండ్ నమోదవుతుందోనన్న ఆందోళనలో సిబ్బంది ఉన్నారు. మే మొదటి వారానికి రోజుకు సగటున 100 ఎంయూలు దాటే అవకాశం ఉన్నట్లుగా డిస్కం అంచనా వేస్తోంది. విద్యుత్ వాడకం పెరుగుతున్న నేపథ్యంలో టీజీఎస్‌పీడీసీఎల్ ఇంజినీర్లలో ఆందోళన మొదలైంది. వేసవిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం డిస్కం ముందస్తు లైన్ల పునరుద్ధరణ చర్యలు చేపట్టింది.

**లైన్ క్లియరెన్స్ ఆపేనా..**

సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు , డీటీఆర్‌లలో ఆయిల్ లీకేజీల నియంత్రణ, పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు, లూజులైన్లను సరిచేయడం, దెబ్బతిన్న ఇన్సులేటర్లను మార్చడం, ఎర్తింగ్ సిస్టం పకడ్బందీగా ఉండేలా చర్యలు చేపట్టారు. జనవరి చివర, ఫిబ్రవరి మొదటి వారంలో పూర్తి చేయాల్సిన లైన్ క్లియరెన్స్ పనులు ఇంకా గ్రేటర్ వ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయి. మార్చి మొదటివారంలో ఇంటర్, టెన్త్ పరీక్షలు ఉన్న నేపథ్యంలో ఈ పనులు నిలిపివేస్తారా.. లేక సమ్మర్ మొత్తం చేస్తారా అంటూ స్థానికుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బందికి వ్యంగ్యంగా ప్రశ్నలు ఎదురవుతున్నాయి.

**క్షేత్రస్థాయిలో సీఎండీ పర్యటన**

సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనులను పూర్తిచేయడంతో పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల కోసం ఇంజినీర్లతో పాటు క్షేత్రస్థాయిలో సీఎండీ ముషారఫ్ ఫరూఖీ పర్యటిస్తున్నారు. ప్రతిరోజూ సమీక్షలు నిర్వహిస్తూ ఫైల్స్ క్లియరెన్స్ లేని చోట సీరియస్ అవుతున్నారు. పనులు పూర్తికాని చోట వెంటనే పూర్తి చేయాలని చెబుతున్నారు. అయితే శివారు ప్రాంతాల్లో కనెక్షన్లు పెరగడం, డిమాండ్ పెరుగుతుండడంతో లోడ్ అధికమవుతోంది.

# 2050 నాటికి ప్రతి పది మందిలో ఒకరికి వినికిడి లోపం: మంత్రి కొండా సురేఖ

వైద్యులను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ సరైన చర్యలు తీసుకుంటే బాల్యంలో కనీసం 60 శాతం వినికిడి లోపాన్ని నివారించవచ్చని అన్నారు. వినికిడి సమస్యను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అధిగమిద్దామని తెలిపారు. ఒక శబ్దాన్ని వినగలగడం అనేది భగవంతుడు మన అందరికి ఇచ్చిన గొప్ప వరమని ఆమె పేర్కొన్నారు. కానీ, కొన్ని ప్రత్యేక సమస్యలు వల్ల మన సమాజంలోనే కొంతమంది వినికిడి లోపాన్ని కలిగి ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అయితే, అటువంటి వారికి మనమంతా అండగా నిలిచి సహకరించాల్సిన అవసరం చాలా ఉందని మంత్రి నొక్కి చెప్పారు. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న పలు సమస్యల్లో వినికిడి లోపమనే సమస్య కూడా చాలా ప్రధానమైనదని మంత్రి చెప్పారు. సాధారణంగా చెవి వ్యాధుల చుట్టూ ఉన్న అపోహలు తొలగించేందుకు నడుం బిగించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. వినికిడి లోపానికి గల అనేక కారణాలను సరైన జాగ్రత్తతో నివారించవచ్చని చెప్పారు. వినికిడి లోపం ఉన్నవారికి సకాలంలో, తగిన మేరకు చికిత్స చేయించుకుంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయవచ్చని చెప్పారు. దీనికి కావాల్సిందల్లా అవగాహన మాత్రమేనని అన్నారు. ఏ వ్యాధికైనా ముందస్తూ వైద్య పరీక్షలు చేయించుకోవాలనీ దీనికి ప్రభుత్వ,ప్రైవేటు రంగాలకు సంబంధించిన వారితో పాటు స్వచ్ఛంద సంస్థలు సహకారం తీసుకుని అవగాహన కల్పిస్తూ, ఈ వ్యాధి నియంత్రణకూ కలసి కట్టుగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే మానవతా దృక్పథంతో ఆలోచించి రూపాయికే వైద్యం అందించే వైద్యునిగా పేరుపొందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకూ ఇవే వైద్య సేవలు అందలానే తపనతో ఆరోగ్య శ్రీకి శ్రీకారం చుట్టారనీ గుర్తు చేస్తూ, ఈ శస్త్ర చికిత్స విధానం అందరికీ అందాలనే అంశంపై మంత్రివర్గంతో పాటు సందర్భం వచ్చినప్పుడు ముఖ్యమంత్రితో కూడా చర్చిస్తానని తెలిపారు. ఆరోగ్యశ్రీలో ఈ సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే విషయాన్ని కూడా ప్రస్తావిస్తానని మంత్రి తెలిపారు.

# అనుమతులు లేని హోర్డింగులను తొలగించాలి

**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని అక్రమ హోర్డింగులపై హైడ్రా కమిషనర్ కీలక ఆదేశాలుఆదివారంలోగా యాడ్ ఏజెన్సీలే స్వయంగా తొలగించాలన్న హైడ్రా కమిషనర్‌తొలగింపులో ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టీకరణహైదరాబాద్ నగరంలోని అక్రమ హోర్డింగులపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అనుమతులు లేని ప్రకటనల హోర్డింగులను తొలగించాలని ఆదేశించారు. అనుమతులు లేని హోర్డింగులను యాడ్ ఏజెన్సీలే స్వయంగా తొలగించాలని స్పష్టం చేశారు. అనుమతులు లేని హోర్డింగులను తొలగించేందుకు వచ్చే ఆదివారం వరకు గడువు ఇస్తున్నట్లు యాడ్ ఏజెన్సీలకు తేల్చి చెప్పారు. నిబంధనలను ఉల్లంఘించి ఏర్పాటు చేసిన హోర్డింగులను ఆ తర్వాత హైడ్రా తొలగిస్తుందని స్పష్టం చేశారు. అక్రమ హోర్డింగుల తొలగింపులో ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు.

# దుబాయ్‌లో సంబరాలు చేసుకున్నాడన్న రేవంత్ రెడ్డి విమర్శలపై స్పందించిన హరీశ రావు

- ఎస్ఎల్‌బీసీ ప్రమాదం ఫిబ్రవరి 22న జరిగిందన్న హరీశ్ రావు
- ఫిబ్రవరి 21న తాను దుబాయ్ వెళ్లానన్న హరీశ్ రావు
- ఎస్ఎల్‌బీసీ పనులు బీఆర్ఎస్ హయాంలో ప్రారంభం కాలేదని నిరూపించాలని సవాల్

**హైదరాబాద్:** ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగిన రోజు తాను దుబాయ్‌లో సంబరాలు చేసుకున్నానని కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ప్రమాదం జరిగిన రోజు హరీశ్ రావు దుబాయ్‌లో దావత్ చేసుకున్నారని, రెండు రోజుల తర్వాత తిరిగి వచ్చి రాజకీయం చేశాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు కదా, మీరేమంటారని టీవీ9 మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి దివాలాకోరు రాజకీయానికి ఇది నిదర్శనమని హరీశ్ రావు బదులిచ్చారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కూతురు పెళ్లి వేడుకకు తాను దుబాయ్‌కి ఈ నెల 21న వెళ్లానని, ఎస్ఎల్‌బీసీ ప్రమాదం ఈ నెల 22వ తేదీ ఉదయం జరిగిందని, మధ్యాహ్నానికి ఈ ప్రమాదం వెలుగు చూసిందని గుర్తు చేశారు. సహచర ఎమ్మెల్యే ఇంట్లో వేడుకకు వెళ్లడం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు స్పందించాల్సింది ప్రభుత్వమా? లేక ప్రతిపక్ష ఎమ్మెల్యేనా? అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లుగా భావిస్తున్నాడని చురక అంటించారు. తన తప్పును దాచుకోవడానికి రేవంత్ రెడ్డి గొంతు పెంచి మాట్లాడతాడని అన్నారు. ప్రతిపక్షాల మీద బురద జల్లి ప్రతి అంశాన్ని పక్కదారి పట్టించాలని చూస్తున్నారని అన్నారు.

**రేవంత్ రెడ్డికి సవాల్..**

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైఫల్యమే అని హరీశ్ రావు ఆరోపించారు. వారు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్‌బీసీ పనులు జరగలేదని నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, లేదంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని సవాల్ చేశారుద

# అయోధ్య రామాలయంపై దాడికి ఉగ్ర కుట్ర

**న్యూఢిల్లీ :** అయోధ్యలోని రామాలయంతో పాటు మతపరమైన పలు సంస్థలపై దాడికి ఉగ్రవాదులు కుట్ర పన్నారు. ఆ కుట్రను గుజరాత్ పోలీసుల భగ్నం చేశారు. గుజరాత్‌కు చెందిన ఉగ్రవాద నిరోధక బృందం (ఎటిఎస్) పోలీసులు హర్యానా ఫరీదాబాద్‌లో గల పాలి ప్రాంతంలో ఒక టెర్రరిస్ట్‌ను అరెస్టు చేశారు. వారుఅతని దగ్గర నుంచి రెండు గ్రనేడ్‌లు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర ఏజెన్సీలు ఫరీదాబాద్ ఎస్‌టిఎఫ్‌తో కలసి సంయుక్తంగా గుజరాత్ ఎటిఎస్ ఉగ్రవాదుల కోసం గాలింపు ప్రారంభించింది. ఉగ్రవాదుల టార్గెట్‌లలో అయోధ్య రామ మందిరంపై దాడి చేయడం కూడా ఒకటిగా ఉన్నట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. కాగా, ఫరీదాబాద్‌లో అరెస్టయిన ఉగ్రవాది ఉత్తర ప్రదేశ్‌కు చెందిన 19 ఏళ్ల అబ్దుల్ రెహమాన్‌గా గుర్తించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గ్రనేడ్‌లను నిర్వీర్యం చేశారు. రెహమాన్‌కు టెర్రరిస్ట్ సంస్థలతో ఉన్న సంబంధం, అతని టార్గెట్‌కు సంబంధించి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీసులు అతనిని గుజరాత్‌కు తరలిస్తున్నారు. రెహమాన్ అరెస్టుతో భారీ ఉగ్ర దాడి కుట్ర భగ్నమైనట్లు పోలీసులు చెబుతున్నారు. కాగా, ఉగ్రవాదుల జాడ కోసం గుజరాత్ ఎటిఎస్ చేపట్టిన గాలింపు ఇంకా సాగుతున్నట్లు అధికారులు తెలియజేశారు. అబ్దుల్ రెహమాన్ అరెస్టు ద్వారా అయోధ్య రామాలయంపై దాడికి కుట్ర పన్నినట్లు బహిర్గతం కావడంతో అయోధ్యలో హై అలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా రామాలయం దగ్గర భద్రతను పటిష్ఠం చేశారు.

# అర్జెంట్‌గా పిల్లల్ని కనండి : తమిళ ప్రజలకు సీఎం స్టాలిన్

నేనే చెప్పా. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. నియోజక వర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకు ముందు మేం కుటుంబ నియంత్రణపై దృష్టి సారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే.

కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి" అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్ లోని ఓ వివాహ వేడుక లోనూ స్టాలిన్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. మరోవైపు ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న స్టాలిన్ అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

సత్యమేవ జయతే

మంగళవారం 04 మార్చి 2025

## ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ .





**సత్య మేవ జయతే..వికారాబాద్ టౌన్.** మున్సిపల్ పరిధిలోని గెరిగేట్ పల్లి లో ఆర్ ఆర్ కన్వెన్షన్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రిబ్బన్ కట్ చేశారు ఈ కార్య క్రమంలో వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ సత్య నారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సామా రామచంద్రరెడ్డి మాజీ సర్పంచ్ కోతగడి నర్సింలు తది తరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి నీ అందజేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్. అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వికారాబాద్ మండలం ద్యాచారం గ్రామానికి చెందిన నర్సింలు కుమారుడు సుస్రుత్ కు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద 1,75,000 /- రూపాయల విలువ గల ఎల్ ఓ సి ని అందచేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అందజేశారు .ఈ కార్య క్రమంలో వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## డీజే సౌండ్స్ పెడితే జైలుకే వరంగల్ ఏ సి పి నందిరాం నాయక్ హెచ్చరిక

### వివాహాలకు ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు మరియు డీజే లను సీజ్ చేస్తాము




**వరంగల్, మార్చి 3 (సత్యమేవ జయతే)**ఇంటర్మీడియట్ ఎస్ ఎస్ సి మరియు ఇతర పోటి పరీక్షలు ఉన్నందున వివాహ ఊరేగింపులలో మరియు ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టి విద్యార్థులకు ఇబ్బంది గురిచేసిన వృద్ధులకు చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించే డీజే సౌండ్స్ ను నడిపే ఆపరేటర్లపై డీజే ల యజమానులపై మరియు వేడుకల కోసం డీజే సౌండ్స్ ని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి డీజే లని సీజ్ చేసి వారిని జైలు కి పంపబడును కావున డీజే సౌండ్స్ నిర్వాహకులు మరియు వేడుకలు జరుపుకునే వారు పై విషయమును దృష్టిలో పెట్టుకొని ఎటువంటి వేడుకలకు డీజే సౌండ్స్ పెట్టకుండా విద్యార్థులకు వృద్ధులకు చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించవద్దని వరంగల్ డివిజన్ పోలీస్ ఏసిపి నదిరాం నాయక్ హెచ్చరిక జారీ చేశారు

%ళి6:39ౖావీ, 3/3/2025రి% ం91 99633 06152: సత్యమేవ జయతే పుల్కల్
%ళి6:39 ౖావీ, 3/3/2025రి% ం91 99633 06152: సర్పంచ్‌గా గెలవాలని కార్యకర్తలతో పాదయాత్ర.....

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్‌గా గెలవాలని పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన కుమ్మరి లింగయ్య కార్యకర్తలతో కలిసి వట్ పల్లి మండల కేంద్రంలో గల వెంకటఖాజ దర్గ దర్శనానికి పాదయాత్రగా సోమవారం బయలు దేరి వెళ్ళారు. 30 మంది కార్యకర్తలు మంత్రి దామోదర్ రాజనర్సిహా చిత్రం కలిగిన టీ షర్టులు దరించి గ్రామంలోని బసవేశ్వరుని విగ్రహం వద్ద పూజలు చేసి యాత్రను ప్రారంబించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని ఓడిఎఫ్ ఫ్యాక్టరీలో ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రామంలోనే నివాసం ఉంటున్నారు. ఇప్పటికే గ్రామంలో తన స్వంత డబ్బులతో అనేక అభివృద్ధి పనులు చేసానని తెలిపారు.వచ్చే ఎన్నికలలో సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మండలంలో ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తానని చెప్పారు.

# కొత్తగడి ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేక విద్యార్థి హాస్టల్ పై దూకిన విద్యార్థి....





**సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్** మున్సిపల్ పరిది లో కొత్తగడి గురుకుల పాఠశాలలో తబిత అనే విద్యార్థి గురుకుల హాస్టల్ పై ను%శీ%డి కిందకి దూకింది. ఫిబ్రవరి 24వ తేది నాడు జరిగింది. వివిధ విద్యార్థి సంఘాలు ఎస్ ఎఫ్ ఐ ఎబివిపి గురుకుల హాస్టల్ ముందు ధర్నా చేశారు . విద్యార్థి మర్పల్లి మండలం కోత్లాపూర్ గ్రామానికి చెందిన తబిత 2 ఫ్లోర్ ను%శీ%డి కిందకు దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసింది ఆమెను వికారాబాద్ మహ వీర్ హాస్పిటల్ లో చేర్పించారు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు వికారాబాద్ జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ స్రవంతి వైస్ ప్రిన్సిపాల్ ద్వారానే మా యొక్క కూతురు బిల్డింగ్ పై దుకిందని వారు ఆరోపించారు. విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్నారని విద్యార్థి సంఘాలు నాయకులు ఆరోపించారు . హాస్టల్ ను సందర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ చిగుళ్ళపల్లి రమేష్ వికారాబాద్ కొత్తగాడి గురుకుల పాఠశాలను వికారాబాద్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుర్లపల్లి రమేష్ విద్యార్థి తబిత ను జరిగిన సంఘటనను అడిగారు వారం నుండి ఎ%శీ%దుకు. దాచి పెట్టారు అన్నారు. వెంటనే ఈ విషయం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు .. ఎలాంటి సంఘటన జరగకుండా. పోలీస్ లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు

# సర్పంచ్‌గా గెలవాలని కార్యకర్తలతో పాదయాత్ర.....





సత్యమేవ జయతే పుల్కల్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్‌గా గెలవాలని పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన కుమ్మరి లింగయ్య కార్యకర్తలతో కలిసి వట్ పల్లి మండల కేంద్రంలో గల వెంకటఖాజ దర్గ దర్శనానికి పాదయాత్రగా సోమవారం బయలు దేరి వెళ్ళారు. 30 మంది కార్యకర్తలు మంత్రి



దామోదర్ రాజనర్సిహా చిత్రం కలిగిన టీ షర్టులు దరించి గ్రామంలోని బసవేశ్వరుని విగ్రహం వద్ద పూజలు చేసి యాత్రను ప్రారంబించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని ఓడిఎఫ్ ఫ్యాక్టరీలో ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రామంలోనే నివాసం ఉంటున్నారు. ఇప్పటికే గ్రామంలో తన స్వంత డబ్బులతో అనేక అభివృద్ధి పనులు చేసానని తెలిపారు.వచ్చే ఎన్నికలలో సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మండలంలో ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తానని చెప్పారు.

# ఘనంగా జరుపుకున్నా స్వయం పరిపాలన దినోత్సవం



రాయికోడ్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హస్నాబాద్ లో స్వయం పరిపాలన మరియు వీడ్కోల సమావేశం రోజున విద్యార్థిని విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వేషధారణలతో విద్యార్థులకు పాఠాలు బోధించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలుగా మల్లీశ్వరి, డీఈవోగా వైష్ణవి, జిల్లాకలెక్టర్ గా విజయలక్ష్మి, విద్య శాఖ మంత్రి గా అంబిక తదితర విద్యార్థులు వివిధ ఉపాధ్యాయుల వేషధారణతో పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైన దాని, ఒక్కరోజు ఉపాధ్యాయునిగా పాఠాలు బోధిస్తేనే ఉపాధ్యాయుని విలువ తెలిసిందని, గురువును మించిన దైవం లేదన్నారు మాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన పాఠశాల ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే తారా సింగ్ , సీనియర్ ఉపాధ్యాయులు జి పవన్ కుమార్ సార్ గారు, కవిత కుమారి మేడం గారు, ఎన్ ప్రశాంత్ సార్ గారు, జి. ఉమాదేవి మేడం, ప్రసన్న వాని మేడం గారు, టి రమేష్ సార్ గారు, మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఏసమ్మ గారు, పంచాయతీ సెక్రెటరీ అనిల్ కుమార్ మాజీ సర్పంచ్ హన్మంతు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి . జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

•

. సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 133 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు , ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొనారు



సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్.వికారాబాదీ జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖలో ఫిబ్రవరి 2025 సంవత్సరం ఒక్క నెలకిగాను ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలను సీజ్ చేసే 46,62,375 రూపాయల జరిమానాను ఒక్క నెలలోనే వసూలు చేయడం జిరిగిందని జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా ట్యాక్స్ చెల్లించని వాహనదారులు ఆన్ లైన్ లో లేదా మీసేవా ద్వారా ట్యాక్స్ చెల్లించాలని ఆయన తెలిపారు. ట్యాక్స్ చెల్లించనీ వాహనాల్లో ఎక్కువగా మధ్య, చిన్న వాహనాలు వాహనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహనాన్ని వారి మొబైల్ నెంబర్ కి లింక్ చేసుకోవాలని, తద్వారా వాహనానికి సంభందించిన సమాచారం, ఫిటెనెస్, రెన్యువల్, టాక్సీ పేమెంట్స్ మొదలగు సమాచారం మొబైల్ ఫోన్ ద్వారా పోందవచ్చని అయన ఆ ప్రకటనలో తెలిపారు.

సత్యమేవ జయతే


## శ్రీ బీరప్ప జాతర ఉత్సవాల్లో పాల్గొన్న పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి.






**సత్యమేవ జయతే న్యూస్ నర్సాపూర్** నర్సాపూర్ నియోజకవర్గం, చిలిప్ చెడ్ మండలం, అజ్జమర్రి గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ బీరప్ప జాతర ఉత్సవాల్లో పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ బీరప్ప స్వామి దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అంటూ పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# లో వోల్టేజీతో ఎండుతున్న పంటలు







**బి: కాలిపోతున్న మోటార్లు**

**బిబీ లబోదిబో మంటున్న రైతులు**

**లో వోల్టేజ్తో కాలుతున్న మోటార్ లబి నెర్రెలు**

**పాడుతున్న భూముల**

**సత్యమేవ జయతే పుల్కల్ ప్రాంతీయ ప్రతినిధి**పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని వ్యవసాయదారులు ఈసారి తమ బోరు బావుల వద్ద మరిన్ని సావు చేశారు అయినాప్పటికీ కదా డిసెంబర్ నెలలో నాడు చేసిన రైతులు గత మూడు నెలలు గడుస్తున్న మార్చి నెల వచ్చేసరికి రైతులకు ఉన్న బోరు బావులు భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోవడంతో అట్టి రైతుల బోర్లు నీరు పోయాకపోవడంతో రైతన్నలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి పరిస్థితి గత 20 సంవత్సరాలు నుండి కూడా రాలేదని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు అంతేకాకుండా ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల ఏమాత్రం పట్టించుకోకపోవడం ఇంతవరకు సమాజం అని ఆ గ్రామాల రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు పరిస్థితి ఇలాగే ఉంటే రైతన్నలు సాగు చేసిన పంట పొలాలు పూర్తిగా ఎండిపోయే దశకు వచ్చినాయి దీనికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి రైతులను ఆదుకోవాలని పలు గ్రామాలను కోరుతున్నారు అంతేకాకుండా తలపాకకి సింగూరు ప్రాజెక్టు ఉన్న కనీసం త్రాగడానికి డానికి నీరు కూడా దొరకని పరిస్థితి దాపురించింది ఇదేనా మంత్రివర్యులు చేస్తున్న పని ఆందోల్ నియోజకవర్గం నుండి అనేకసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పలు శాఖల మంత్రి పదవులు చేపట్టిన దామోదర్ రాజనర్సింహ గారు మీకు ఆందోల్ నియోజకవర్గం పట్ల ఏమాత్రం సిద్ధ శుద్ధి ఉంటే రైతుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్న అందో నియోజకవర్గంలోని రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని హాల్లో నియోజకవర్గ ప్రజలు మీకు పాదాభివందనాలు చేస్తున్నారు ఇప్పటికైనా మా దేవుడు వస్తాడు మమ్ములను ఆదుకుంటాడు అనే నమ్మకం మా లోపం లో ఉందని ఆయా గ్రామీణ ప్రజలు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యు లు నిండు నూరేళ్లు ఆరు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో ఎల్లప్పుడూ ప్రజా సేవే ధ్యేయంగా పని చేస్తారని ఆశిస్తున్నాం

## తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ

## మనవడు ముణి మనవడి ఆరోగ్యం విషమం

### తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి

**వరంగల్, మార్చి 3 (సత్యమేవ జయతే)**తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ ముని మనుమడు చిట్యాల సంపత్ కి రెండు నెలలు క్రితం రోడ్డు ప్రమాదం జరిగింది చిట్యాల రామ్ చందర్ మాజీ సర్పంచ్ ఆరోగ్యం పూర్తిగా క్షిణించినది చాకలి ఐలమ్మ జయంతి సెప్టెంబర్ 26 సందర్భంగా రవీంద్ర భారతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చిట్యాల ఐలమ్మ జయంతి సభలో ఐలమ్మ మనవడి కోడలు చిట్యాల శ్వేతకు రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలిగా నియమిస్తామని స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు ఇప్పటివరకు ప్రమాణ స్వీకారం లేదు గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను వారి కుటుంబాలను పట్టించుకోలేదు గత ప్రభుత్వం చేసిన తప్పే మళ్లీ ఈ ప్రభుత్వం చేయకుండా ఉద్యమకారుల ను వారి కుటుంబాలను ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి రజక రిజర్వేషన్ పోరాట రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే డిమాండ్ చేశారు జనగాం జిల్లా పాలకుర్తి లో సోమవారం చిట్యాల సంపత్ స్వగ్రామంలో చాపర్తి కుమార్ గాడ్గే కర్పూరి ఠాగూర్ ఆశయ సాధన సమితి అధ్యక్షులు గొల్లపెల్లి వీరస్వామి పర్యావరణ పరిరక్షులు దేశం కోసం ప్రకాష్ కేయూ స్కాలర్ స్కాలర్ ప్రభాకర్ కొయ్యడా మారగోని వెంకటేష్ చెరుకు సత్యంను పరామర్శించడం జరిగింది



## శివ పూజ



**సత్యమేవ జయతే :వట్పల్లి**
ఒక గ్రామంలో నిత్యం శివ పూజ చేసే శివ భక్తుడు ఉండేవారు.

శివ నామ స్మరణ చేయకుండా మంచి నీళ్ళు కూడా ముట్టుకోని మహా భక్తుడు..

కొద్దిగా వ్యవసాయ భూమి ఉంటే సాగు చేసుకుంటూ కుటుంబ పోషి%శీ%చు కునే వారు.. నిత్య అనుష్ఠానపరుడు శివనామమే ఊపిరిగా బతికే ఆ శివ భక్తుడు ఏ పని చేసిన శివ నామ స్మరణతో చేయడం వల్ల అది మహా తపస్సు అయ్యింది.

అతనికి రకరకాల పూలతో శివయ్య ని అలంకారం చేసి మురిసిపోవడం పూలతో అర్చన చేయడం చాలా ఆనందంగా ఉండేది.

వీరి భక్తిని ఒక మేకలు కాచే గొల్లవాడు గమనిస్తూ వారి లాగా పూజ చేయలేక పోయిన శివ నామ స్మరణ చేయడం అలవాటు చేసుకున్నాడు.

వారిలాగా మంత్రాలతో అనుష్ఠానం చేయలేను కనుక కనీసం వారు చేసే పూజలో ఎదో రూపంలో పాలు పంచుకోవాలి అని ఆశతో ఒక రోజు శివ గానం చేస్తూ అనేక రకాల పూలు చెట్లల్లో సేకరించి శివ భక్తుని గుమ్మం ముందు నిల్చుని వివిధ రకాల పుష్పాలు వారికి చూపించి ...స్వామి నేను మీలాగా మంత్రాలతో కీర్తనలతో స్వామి కి పూజ చేసి మెప్పించ లేను నాకు అంత చదువు లేదు శివ నామ స్మరణ తప్ప ఇంక ఏమీ తెలియదు మీరు చేసే శివ పూజ నాకు చాలా ఇష్టం ఈ పూలను శివ పూజకు ఉపయోగిస్తే స్వామి కరుణించాడని సంతోషిస్తాను ..
మీరు అనుమతిస్తే ప్రతి రోజు మీ పూజకు పువ్వులు సేకరించి సేవ చేసుకుంటాను అని వేడుకున్నాడు..

మహా భక్తుడు అయిన ఆయన అతన్ని గమనిస్తున్నారు ఆ గొల్లవాని మొహంలో అమాయకత్వం తప్ప అసూయ అహంకారం లేదు చదువు లేకున్నా మాటలో సంస్కారం ఉంది,

పేదవాడు శుభ్రంగా ఉతికిన వస్త్రాలు ధరించాడు పైగా శివ నామ స్మరణతో పువ్వులు తెస్తాను అంటున్నాడు ఇస్తున్నది శివయ్యకే కదా అని చాలా సంతోషం అలాగే కానివ్వు అని ఒప్పుకున్నారు,.

శివుడే వరం ఇచ్చినట్టుగా అతను పొంగిపోయాడు .

ప్రతి రోజు శివ నామ స్మరణ చేస్తూ పూలను తెచ్చి ఇచ్చే వాడు పూజ జరిగే సమయంలో కిటికీ లోనుండి చూసి శివ నామ స్మరణతో పొంగిపోయే వాడు.

ఇలాగే కాలం గడిచింది ఇరువురికి కైవల్య ప్రాప్తి కలిగింది శివ భక్తుడి కోసం శివ గణాలు వచ్చారు , ఆ గొల్ల వాని కోసం శివుడు పూల పల్లకిని పంపిస్తాడు..

అది గమనించిన శివ భక్తుడు ఆ గొల్లవాన్ని తీసుకొని వెళ్లడానికి ఆ పల్లకీ వచ్చింది ఎందుకు అని అడుగుతారు ..

, 'అతను మహా శివ భక్తుడు శివ నామ స్మరణతో ప్రతి నిత్యం నామ స్మరణ చేస్తూ ఒక మహా శివ భక్తుడు చేసే శివ పూజకు భక్తిగా పూలు సమర్పించే వాడు అతను భక్తిగా సేకరించే సమయంలోనే ఆ పూలు శివ పాదాల చెంతకు చేరేవి అతని భక్తికి మెచ్చి అతను ఒక భక్తుడికి మంచి మనసుతో సహాయం చేయడం వల్ల తన కర్మల నుండి విముక్తి కలిగి ఆ శివయ్యే పూల పల్లకీ పంపారు' అని వివరించారు,

ఆ శివ భక్తుడికి ఆశ్చర్యం తో పాటు నిస్వార్థమైన సేవకు దక్కిన ఫలితాన్ని చూసి ఆనంద పడ్డారు..

శివ గణాలతో వెళ్లిన శివ భక్తుని కన్నా ముందే పుష్ప పల్లకీలో ఆ గొల్లవాడు శివుని సన్నిధి చేరుకున్నాడు

తోడు తోడటన్న తోడనే ఉన్నాడు,
లేదు లేడటన్న...లేనే లేడు.
కాదు కాదటన్న ..కానేకాడు,
విశ్వదాభిరామ వినురవేమ !!

భగవంతుని విషయంలో నమ్మేవారు కొందరు, నమ్మనివారు కొందరు, అటు ఇటుగా కొందరు ఉంటారు. భగవంతుడు కూడా అలాగే ఉంటాడు.

పరమేశ్వరుడు ఉన్నాడు అని పూర్తిగా నమ్మి, సంపూర్ణమైన భక్తి విశ్వాసములతో ఎవరైతే ఆయనను సేవిస్తూ ఉంటారో అటువంటి వారు ఎపుడైనా ఆపద వచ్చినప్పుడు పరమేశ్వరా నీవే దిక్కు అని తలిస్తే చాలు తప్పకుండా ఆదుకుంటాడు.

అదే విధంగా లేదు అన్న వారికి లేనట్లుగాను, కాదు అన్న వారికి కానట్లుగాను ఉంటాడు.

భగవద్గీతలో శ్రీకృష్ణుడు కూడా అదే చెప్పాడు... నన్ను ఎవరెవరు ఏవిదంగా తలిస్తే వారిని నేను ఆవిధంగానే గానే అనుగ్రహిస్తున్నాను అని చెప్పాడు కదా

## శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు..



సత్య మేవ జయతే.వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, అర్ధ సుధాకర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ప్రారంభమైన సహస్ర కలశాభిషేక పూజా కార్యక్రమం సోమవారం గణపతి పూజ, పుణ్యవచనము, మాతృక నాంది, మరియు ముఖ్యదేవతా స్థాపనము వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అదేవిధంగా రాత్రి 8 గంటల నుండి శ్రీ వెంకటేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో దేవాలయంలో భజన కార్యక్రమం నిర్వహించబడును..

## ఘనంగా జరుపుకున్నా స్వయం పరిపాలన దినోత్సవం



రాయికోడ్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హస్నాబాద్ లో స్వయం పరిపాలన మరియు వీడ్కోల సమావేశం రోజున విద్యార్థిని విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వేషధారణలతో విద్యార్థులకు పాఠాలు బోధించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలుగా మల్లీశ్వరి, డీఈవోగా వైష్ణవి, జిల్లాకలెక్టర్ గా విజయలక్ష్మి, విద్య శాఖ మంత్రి గా అంబిక తదితర విద్యార్థులు వివిధ ఉపాధ్యాయుల వేషధారణతో పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైన దాని, ఒక్కరోజు ఉపాధ్యాయునిగా పాఠాలు బోధిస్తేనే ఉపాధ్యాయుని విలువ తెలిసిందని, గురువును మించిన దైవం లేదన్నారు మాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన పాఠశాల ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే తారా సింగ్ , సీనియర్ ఉపాధ్యాయలు జి పవన్ కుమార్ సార్ గారు, కవిత కుమారి మేడం గారు, ఎన్ ప్రశాంత్ సార్ గారు, జి. ఉమాదేవి మేడం, ప్రసన్న వాని మేడం గారు, టి రమేష్ సార్ గారు, మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఏసమ్మ గారు, పంచాయతీ సెక్రెటరీ అనిల్ కుమార్ మాజీ సర్పంచ్ హన్మంతు తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో రాష్ట్రస్థాయి సమావేశం







**వరంగల్ మార్చి 3 (సత్యమేవ జయతే)**హనుమకొండలో జరిగినటువంటి నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ మీటింగ్లో వరంగల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొడకండ్ల శ్యామ్ సుందర్ ని శాలువాతో సత్కరించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ అలినేని శ్రీనివాసరావు మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ నేషనల్ మరియు రాష్ట్ర జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజల సమస్యల కోసం తాము ఈ సంస్థను నడుపుతున్నామని వారు తెలిపారు

## మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధికి సహకరించాలి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



వరంగల్ , ఫిబ్రవరి 3 (సత్యమేవ జయతే)సోమవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎంఎల్ఏ నివాసంలో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణంలో భాగంగా భూమిని కోల్పోయిన గాడే పల్లి అండ్ గుంటూరు పల్లి రైతుల తో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సర్వేకు సహకరించాలని భూసేకరణలో భాగంగా భూమి కోల్పోతున్న రైతులకు అందించే పరిహారాన్ని ఇప్పిస్తామని రైతులకు చెప్పారు రైతులు ప్రభుత్వానికి సహకరించి భూసేకరణలో ఎటువంటి ఇబ్బందులు కలుగజేయకుండా అధికారులకు ప్రభుత్వానికి సహకరించి ఎయిర్పోర్ట్ నిర్మాణానికి తమవంతుగా రైతులు సహకరించాలన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంతో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణ భూసేకరణ 10 సంవత్సరాలు వెనక్కి వెళ్లడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఎమ్మెల్సీ బస్వ రాజు సారయ్య కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు


# పుల్కొల్లో పాలిశుద్ధ్య లోపం











Government of Telangana
...MPORARY FOOD SECURITY COUPON
Valid to February,2015 Only

...erence No. : DPT776348536356
OLD RC No. : wad173300200365 Shop No:1733014
Address : H.No:24-70, Pulkal, Dist:Medak
Mandal : Pulkal
LPG Connection : Yes Mobile:
Bank A/C Name: A/C No.:
Bank & Branch: IFSC Code:

Family Members Details

| Sl. | Name | Aadhaar No. | Name in Aadhaar | HoF |
|---|---|---|---|---|
| 1 | Ashwaq | 588506558767 | Dudekula Ashwaq | |
| 2 | Uddekula Mahmood Begam | 614617190947 | Dudekula Mahemuda Begum | YES |
| 3 | Sadek Ali | 435211457915 | Dudekula Sadaq Ali | |
| 4 | Karishma | | | |
| 5 | Aslam | | | |

Food & Civil Supplies Officer's Signature
Generated From https://epds.telangana.gov.in/FoodSecurityAct

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రజలు

### పలుమాలు ఫిర్యాదు చేసిన పట్టించుకోని గ్రామ కార్యదర్శి

**సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి**పేరుకే పుల్కల్ మండలం అట్టి మండల కేంద్రంలో పారిశుద్ధ్యం ఏరులై పాడుతుంది అట్టి మురుగు నీటిపై దోమలు స్వైర వ్యాహారం చేయడమే కాకుండా అట్టి దోమల కాటు వల్ల గ్రామీణ ప్రజలు ఉక్కిరిబిక్కిరి పడుతున్నారు గ్రామాన్ని అన్ని విధాలుగా బాగోలు చూసుకుని గ్రామ కార్యదర్శి గ్రామం పట్ల ఏమాత్రం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని గ్రామస్తులు కోరుతున్నారు పరిస్థితి ఇలాగే ఉంటే రాబోయే రోజుల్లో దోమ కాటు వల్ల మలేరియా డెంగ్యూ ఇతరత్రా రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇట్టి విషయాన్ని పలుమార్లు ఇట్టి విషయాన్ని పలుమార్లు రామ కాళహస్తికి తీసుకెళ్ళినప్పటికీ వారు ఏమాత్రం స్పందించిన పాపాన పోకపోవడంతో పురుగల్ గ్రామస్తులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నామని గ్రామస్తులు కొడుతున్నారు ఇప్పటికైనా రామ కాలేజీ స్పందించి గ్రామంలో నెలకొన్న పాలుశుద్ధాన్ని వెంటనే తొలగించి గ్రామ ప్రజలను ఇలాంటి రోగాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ కాలసిపై ఎంతైనా ఉంది కావున గ్రామ కాలసీ వెంటనే స్పందించి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేది శివ పని చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు నేను యెడల ఇట్టి పుల్కల్ గ్రామ కార్యదర్శి పై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు కోరుతున్నారు అప్పటికి కార్యదర్శి తమ విధుల పట్ల మార్పు రాకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామస్తులంతా ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు

## ఆర్థిక సాయం అందజేసిన జైపాల్ నాయక్



**: సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి**చౌటకుర్ న్యూస్ గత వారం రోజుల క్రితం ద్విచక్ర వాహనం పై నుండి పడి మృతి చెందిన చౌటకూర్ మండలం బొమ్మ రెడ్డి గూడెం గ్రామానికి చెందిన బొమ్మ రాజు శోభ కుటుంబానికి సోమవారం నాడు గిరిజన సంక్షేమ సంగం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, %ఢ% జహీరాబాద్ పార్లమెంట్ కాంటెస్టెడ్ స్వతంత్ర అభ్యర్థి జైపాల్ నాయక్ పరామర్శించి వారి కుమార్తె బొమ్మరాజు మాధవికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని టి.ఆర్. జి.నాయక్ ఫౌండేషన్ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మరెడ్డి గూడెం గ్రామ నాయకులు బోయిని బుచ్చయ్య, బోమ్మరాజు శ్రీనివాస్, బొమ్మరాజు నర్సింలు, రమేష్, మూడ్ గోపాల్, మూడ్ బద్రీనాథ్, ఆంజనేయులు,బైరు అశోక్,జనార్దన్,రాజు, అకేష్ నాయక్ మాజీ వార్డ్ సభ్యులు మేగవత్ నాగమణి, మల్కి బాయి పాల్గొన్నరు.

# బేగంపేట నుంచి కమర్షియల్ విమానాలు

### ప్రయాణికులరాకపోకలకు త్వరలో అనుమతి డొమెస్టిక్ విమానాలు అందుబాటులోకి శంషాబాద్‌పై ఒత్తిడి తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం




హైదరాబాద్:బేగంపేట విమానాశ్రయం నుం చి త్వరలోనే కమర్షియల్ విమానాల రాక పోకలు ప్రారంభం కానున్నాయి. దీంతోపాటు డొమెస్టిక్ సేవలను కూడా ఇక్కడ పు నరుద్ధరిస్తే శంషాబాద్ ఎయిర్‌పోర్టుపై కొంతమేర ఒత్తిడి తగ్గుతుందని కేంద్ర విమానయాన సంస్థ భావిస్తున్నట్టుగా తెలిసిం ది. 1930లో నిజాం హయాంలో నిర్మించిన బేగంపేట విమానాశ్రయం ప్రస్తుతం వైమానిక దళ స్టేషన్‌గా సేవలందిస్తోంది. 2008లో మార్చి 23న శంషాబాద్‌లో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ప్రారంభమైన తర్వాత ఇక్కడి నుంచి విమా న సర్వీసులు నిలిచిపోయాయి. ప్రస్తుతం ఇక్కడి నుంచి విఐపి లు ప్రయాణించే విమానాలు, ప్రైవేటు ఫ్లైట్ల ల్యాండింగ్‌కు ఇక్క డ అనుమతి ఉంది. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులు హైదరాబాద్ పర్యటనకు వస్తే ఇక్కడి నుంచి రాకపోకలు సాగిస్తున్నారు.'

టన్నెల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని ఏఏఐకి హెచ్ఎండిఏ లేఖ ప్రస్తుతం బేగంపేట్ ఎయిర్‌పోర్టు వరకు ట్రాఫిక్ లేకుండా ఈజీగా ప్రయాణికులు వెళ్లేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే తాడ్ బండ్ చౌరస్తా నుంచి బేగంపేట ఎయిర్ పోర్టు ద్వారా బాలంరాయి వరకు టన్నెల్ రోడ్డు నిర్మించాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేసినట్టుగా తెలిసింది. ఈ మేరకు బేగంపేట ఎయిర్ పోర్టు రన్ వేను ఆనుకొని 600 మీటర్ల వెడల్పుతో 1.1 కి.మీ సొరంగం నిర్మించాలని భావిస్తున్నట్టుగా సమాచారం. విమానాశ్రయం ప్రహరీ పొడవునా తాడ్ బండ్ రోడ్డు వరకు 1.5 కి.మీ విశాలమైన రహదారిని నిర్మించాలని ఇప్పటికే అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టుగా తెలుస్తోంది. అంతకు ముందు ప్యారడైజ్ నుంచి సుచిత్ర సర్కిల్ వరకు స్కైవే నిర్మించాలని భావించగా ఎయిర్ పోర్టు అధికారులు దీనికి అభ్యంతరం తెలిపారు. దీంతో టన్నెల్ నిర్మించేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ ఏఏఐకి హెచ్ఎండిఏ అధికారులు లేఖలు రాశారు. ప్రస్తుతం ఏఏఐ నుంచి ఎలాంటి అనుమతి రాలేదు. ఒక వేళ బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి కార్యకలాపాలు మొదలైతే టన్నెల్‌కు అనుమతి వస్తుందా..? లేదా..? అన్నది త్వరలోనే తేలనుంది.

# మండలి కోసం మస్తు పోటీ



**ఎంఎల్ఏ కోటా ఎంఎల్సీ స్థానాల**

**కోసం కాంగ్రెస్‌లో పోటాపోటీ**

**అధికారపక్షం గెలిచే నాలుగు**

**స్థానాల కోసం 20మంది పోటీ**

**మిత్ర ధర్మం ప్రకారం కనీసం ఒక్కొక్క**

**సీటైనా ఇవ్వాలంటున్న సిపిఐ, టిజెఎస్**

**ఐదు స్థానాలకు నోటిఫికేషన్**

**10వరకు నామినేషన్ల దాఖలు**

**20న పోలింగ్, అదే రోజు కౌంటింగ్**

హైదరాబాద్: ఎం ఎల్ఎ కోటా ఎమ్మెల్సీ ఎన్నికల సందడి మొదలైంది. నోటిఫికేషన్ వెలువడటం తో అధికార కాంగ్రెస్ పార్టీలోని ఆశావ హులు జోరుగా ప్రయత్నాలు చేస్తున్నా రు. వివిధ సందర్భాల్లో ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని హామీ దక్కించుకున్నవారు ఈసారి గట్టి ప్రయత్నాలు చేస్తుండగా, ఈ ఎమ్మెల్సీలో తమకు ఓ అవకా శం ఇవ్వాలని కాంగ్రెస్ మిత్ర పక్షాలు సైతం కాంగ్రెస్‌పై ఒత్తిడి తెస్తున్నాయి. తాజాగా మిత్రపక్షాలు ఒకవైపు, పార్టీ ఆశావహులు ఒకవైపు పిసిసి అధ్యక్షుడిని, సిఎం రేవంత్‌లపై ఒత్తిడి తెస్తున్నట్టుగా సమాచారం. అయితే, పార్టీ ఆశావహుల్లో సుమారుగా 20 మంది ఎమ్మెల్సీ సీటుకోసం దరఖాస్తు చేసుకున్నట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే మిత్రపక్షాలకు ఎన్ని కేటాయించాలి, పార్టీ ఆశావహుల్లో ఎవరికీ ఈ సీట్లు కేటాయించాలన్న దానిపై టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, సిఎం రేవంత్‌లు ఎలా ముందుకెళ్లాలన్న దానిపై తర్జనభర్జన పడుతున్నట్టుగా తెలిసింది.

సిపిఐ, టిజేఎస్‌లు ఒక్కో సీటు కావాలని డిమాండ్%ొ.

%ఇందులో భాగంగా ఇప్పటికే సిపిఐ రాష్ట్ర నేతల బృందం సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌ను కలిశారు. తమ పార్టీ నుంచి ఒకరికి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని పిసిసి అధ్యక్షుడిని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సిపిఐ, టిజేఎస్ కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరింది. అప్పటి నుంచి మిత్రపక్షంగా ఉన్న సిపిఐ, టిజేఎస్ పార్టీలు నామినేటెడ్ పోస్టులు, ఆయా ఎన్నికల్లో తమ వాటా కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐ ఒక సీటు కోసం ప్రయత్నాలు చేసింది. కానీ, బిజెపిని ఓడించాలంటే తమ అభ్యర్థులే పోటీలో ఉండాలని కామ్రేడ్‌లనును కాంగ్రెస్ ఒప్పించింది. ఆ తర్వాత సిపిఐ నేతలు పలు సందర్భాల్లో ముఖ్యమంత్రిని కలిసి పదవుల విషయంలో చర్చలు జరుపుతూనే ఉన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కావడంతో తాజాగా పిసిసి చీఫ్‌ను కలిసి ఎమ్మెల్సీ అవకాశంతో పాటు నామినేటెడ్ పోస్టులపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇక కాంగ్రెస్ మిత్రపక్షంగా ఉన్న టిజేఎస్ సైతం ఎమ్మెల్సీ స్థానం కోసం అంతర్గతంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆ పార్టీ అధినేత కోదండరాంకు కాంగ్రెస్ ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది. అయితే ఒప్పందంలో భాగంగా మరో ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులు కోరాలని టిజెఎస్ నేతలు భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.

కాంగ్రెస్‌లోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, రెడ్డిలకు ఒక్కో సీటు ఇవ్వాలని%ొ.

%ప్రస్తుత పార్టీ బలబలాలను పరిశీలిస్తే కాంగ్రెస్ కు 4 ఎమ్మెల్సీ సీట్లు, బిఆర్‌ఎస్‌కు 1 ఎమ్మెల్సీ సీటు దక్కే అవకాశం ఉంది. ఐదు కన్నా ఒక్క నామినేషన్ ఎక్కువగా దాఖలైతే పోలింగ్ ఉంటుంది. లేకుంటే అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. అయితే ఈ నాలుగు సీట్లు కాంగ్రెస్ కేడర్‌కే కేటాయించాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నట్టుగా తెలిసింది. ఇప్పటికే 20 మంది ఆశావహులు ఈ ఎమ్మెల్సీ సీటు కోసం దరఖాస్తు చేసుకోవడంతో పాటు తమవంతు ప్రయత్నంగా లాబీయింగ్ చేస్తున్నట్టుగా తెలిసింది. అయితే ఒక్కో సామాజిక వర్గానికి ఒక్కో ఎమ్మెల్సీ సీటును ఇవ్వాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నట్టుగా తెలిసింది. అయితే ఇందులో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, రెడ్డి సామాజిక వర్గాలు తమకే ఎమ్మెల్సీ సీటును కేటాయించాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి చేసినట్టుగా సమాచారం.

ఈసారి లంబాడా వర్గానికి ఎమ్మెల్సీ%ొ.!

%ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీలు మాత్రమే ఉండడంతో ఏ సామాజిక వర్గాన్ని ఎలా సంతృప్తి పరచాలన్న దానిపై పార్టీ తర్జన భర్జన పడుతున్నట్టుగా తెలిసింది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనుండడంతో అన్ని వర్గాల వారిని సంతృప్తి పరచడం కాంగ్రెస్‌కు కత్తిమీది సాములా మారింది. ఎస్సీ సామాజిక వర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ( మాదిగ ), పిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ ( మాల), ఎస్టీల నుంచి మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ( లంబాడా), ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ (లంబాడా ) సీటు ఆశిస్తున్నారు. మంత్రి వర్గంలో ఆదివాసీలకు ( సీతక్క ) ప్రాతినిథ్యం ఉండడంతో, ఈసారి లంబాడా వర్గానికి ఎమ్మెల్సీ ఇవ్వాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

బిసిల నుంచి యాదవ, కుర్మ, ముదిరాజ్‌లు

ఇక బిసిల నుంచి యాదవ, కుర్మ, ముదిరాజ్ లు బలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. యాదవుల నుంచి మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, పిసిసి ఉపాధ్యక్షుడు చరణ్ కౌశిక్, ఇటు కుర్మ సామాజిక వర్గం, మహిళా కోటా కింద గద్వాల జడ్పీ మాజీ చైర్పర్సన్ సరితా యాదవ్, ముదిరాజ్ , మహిళా కోటా కింద రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ప్రయత్నాలు చేస్తున్నారు. పిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధు యాష్కీ కూడా ఈ సీటు ఆశిస్తున్నట్టుగా తెలిసింది. మైనార్టీ కోటాలో సీనియర్ నేత షబ్బీర్ అలీ, నాంపల్లి ఇన్‌చార్జ్జి ఫిరోజ్ ఖాన్, సిఎం రేవంత్ సన్నిహితుడు ఫహీం ఖురేషీలు కూడా పోటీ పడుతున్నట్టుగా తెలిసింది. వీరితో పాటు ఓసీలో రెడ్డి సామాజిక వర్గం నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి, పిసిసి మీడియా ఇన్‌చార్జి సామ రాంమ్మోహన్ రెడ్డి, ఓసీ బ్రాహ్మణ కోటాలో ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, కమ్మ సామాజిక వర్గం నుంచి కుసుమ కుమార్ ఈ సీట్లపై ఆశలు పెట్టుకోవడం విశేషం.

ఐదు స్థానాలకు నోటిఫికేషన్ విడుదల

రాష్ట్రంలో ఐదు ఎంఎల్ఎ కోటా ఎంఎల్‌సి స్థానాలకు ఈనెల 20న ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలకు సంబంధించిన సోమవారం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలుకు అవకాశం ఉంటుంది. 11వ తేదీన నామినేషన్ల పరిశీలన, 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. ఈనెల 20వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనున్నది. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుంది. తెలంగాణలో ఈనెల 29 నాటికి ఐదుగురి ఎంఎల్‌సిల పదవీకాలం ముగియనుంది. పదవీకాలం ముగిసే వారిలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఎంఎల్ఎ కోటా ఎంఎల్‌సి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది.

# పదవ రోజు కొనసాగిన రెస్క్యూ



నాగర్‌కర్నూల్ ప్రతినిధి : ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదం జరిగి పది రోజులు పూర్తి కావడం%ొ%సహాయక చర్యలకు అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతూ ఉండడం హై రిస్క్%ొ%! హై టెన్షన్..! వాతావరణం నెలకొంది. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంట పాటు రెస్క్యూ ఆపరేషన్ చేపడుతున్న బృందాల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించా రు. తదనంతరం జరిగిన విలేకరుల సమావేశం లో సిఎం మాట్లాడుతూ ఒక ప్రమాదంలో తొందరపాటు చర్యలకు పోయి మరో ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడం ఎందుకన్న భావనను వ్యక్తం చేశా రు. ప్రస్తుతం పది రోజులుగా అహర్నిశలు సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడడానికి శ్రమిస్తు న్న వారికి చిన్న గాయం కూడా కాకూడదన్న సం కల్పంతో ముందుకు పోతున్నట్లు వివరించారు. అవసరమైతే టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడడానికి

రోబోల సహాయమైనా తీసుకుంటాం కానీ రెస్క్యూ సిబ్బందిని రిస్కులో వేయకూడదని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. సహాయక బృందాలకు సొరంగంలో పరిస్థితిలు అనుకూలంగా లేకపోవడం సొరంగంలో చిక్కుకున్న వారి కుటుంబాలలో హైటెన్షన్ నెలకొందని చెప్పవచ్చు. సొరంగం కూలిన జీరో పాయింట్ వద్ద ప రిస్థితులు దారుణంగా ఉన్నట్లు తెలుస్తోంది. పది రోజులుగా శ్రమిస్తున్న కార్మికులకు ఎస్‌ఎల్‌బిసి సొరంగంలోని పరిస్థితులు అంతుచిక్కకుండా ఉ న్నాయి. తట్టెడు మట్టిని తీయడానికి కదిలిస్తే అం తే మోతాదులో సొరంగం పైకప్పు భాగం నుంచి మట్టి కూలుతుండడంతోరెస్క్యూ ఆపరేషన్‌కు ప్రధాన అడ్డంకిగా మారిందని చెప్పవచ్చు. సహాయక చర్యలకు వెళ్లిన కార్మికులు వారికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతినిధులు ముట్టుకుంటే మరో ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడం అవుతుందని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు సమాచారం.

జిపిఆర్ గుర్తించింది కన్వేయర్ బెల్ట్ శిథిలాలు

సొరంగంలో ప్రమాదం జరిగిన సమయంలో కన్వేయర్ బెల్ట్ కూడా పూర్తిగా ధ్వంసమైంది. ఆ సమయంలో మట్టి శిథిలాల మధ్య బెల్ట్ ధ్వంసమై పడిన దృశ్యాలను రాడార్ గుర్తించిందని తెలుస్తోంది. సహాయక బృందాలు తవ్విన సమయంలో ఇనుము, కన్వేయర్ బెల్ట్ శిథిలాలు బయటపడినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. ఇదిలా ఉండగా రాడార్ ఇప్పటివరకు గుర్తించింది సొరంగంలో చిక్కుకున్న వారి మృతదేహాలు కావని స్పష్టమవుతోంది.

సంఘటన రోజు పరిణామాలపై దృష్టి పెట్టాలి

ఫిబ్రవరి 22వ తేదీన ఎస్‌ఎల్‌బిసి సొరంగం కూలిన రోజు ఉదయం 8.30కు జరిగిన సంఘటనపై సహాయక బృందాలు, అధికారులు దృష్టి పెట్టాలి. మొత్తం 50 మంది కార్మికులు, టెక్నీషియన్‌లు సొరంగంలోకి వెళ్లిన తరుణంలో పనులకు ఉపక్రమించగా 8 మంది టిబిఎం వద్ద ఉన్నారు. టిబిఎం వద్ద ఉన్నవారే మిగతా 42 మందిని తమ వైపు రావద్దని, సొరంగంలో మట్టి కూలుతుందని హెచ్చరించిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ సమయంలో టిబిఎం వద్ద ఉన్న వారు అప్రమత్తమై ఉండి ఉంటే వారంతా కలిసికట్టుగా ఒకేచోటికి ప్రాణాలు కాపాడుకోవడం కోసం ఒక మూలగా దాగి ఉంటారని లేదా టిబిఎం చుట్టూ ఉన్న మట్టిపెళ్లలు పడకుండా కాపాడుకోవడం కోసం తల దాచుకుని ఉండి ఉంటారన్న కోణంలో కూడా దృష్టి పెట్టాలి. ప్రస్తుత పరిస్థితుల్లో రాడార్ ద్వారా ఎంత ప్రయత్నించినా సొరంగంలో చిక్కుకున్న వారి ఆచూకీ దొరకడం లేదంటే ఖచ్చితంగా వారు టిబిఎంను అనుసరించి తలదాచుకుని ఉంటారనే అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ కోణంలో కూడా సహాయక బృందాలు దృష్టి పెట్టాల్సి ఉంది. టిబిఎంపై కూడా మట్టి పేరుకుపోవడంతో రాడార్‌కు సిగ్నల్స్ చిక్కకపోవడం కూడా దాని పనితీరుపై అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

రోబోల ప్రస్తావనతో మరింత ఆందోళన

సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడడానికి రోబోల సహాయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్‌ఎల్‌బిసి పర్యటన అనంతరం విలేకరులకు తెలిపారు. దీనిని బట్టి చూస్తే మనుషులు అక్కడికి వెళ్లి పని చేసే పరిస్థితులు కనిపించడం లేదని స్పష్టమవుతోంది. ఇదే విషయాన్ని సమీక్షలో సహాయక బృందాల ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించినట్లు స్పష్టమవుతోంది. అందుకే ముఖ్యమంత్రి రెస్క్యూను రిస్క్‌లో పడేయడం భావ్యం కాదని భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, సొరంగంలో చిక్కుకున్నవారు ప్రాణాలతో బయటపడడం అనేది జరిగితే అది ఒక మిరాకిల్‌గా భావించాల్సి ఉంటుంది. సొరంగంలో కూలిపోయిన 12 కిలోమీటర్ల లోపు ఓపెన్ టన్నెల్‌లో శ్వాసకు ఇబ్బందులు ఎదురవుతున్న తరుణంలో మట్టిలో కూరుకుపోయిన వారికి ఆక్సిజన్ అందడం ప్రశ్నార్థకంగా మారింది. వారు మట్టిలో కూరుకుపోయినట్లు సహాయక బృందాలు ఒక అంచనాకు వచ్చినా.. అది పూర్తి అంచనా కాదని సిఎం స్పష్టం చేశారు.

నీరు, ఆహారం లేకుండా ఆక్సిజన్ అందితే పది నుంచి 15 రోజులు వరకు బతికే అవకాశాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అయితే, ఎస్‌ఎల్‌బిసి సొరంగంలో పరిస్థితులు దానికి భిన్నంగా ఉన్నాయి. నీటి ఊట అధికంగా ఉండడం, మట్టి మొత్తం తడిసి ముద్దగా ఉండడం, సొరంగంలో చిక్కుకున్నవారు చలికి తట్టుకునే పరిస్థితులు కూడా ఒక రోజుకు మించి ఉండబోవని వైద్యులు చెబుతున్నారు. ఈ నిర్ధారణకు వచ్చిన తర్వాతే చిక్కుకున్నవారు కచ్చితంగా చనిపోయి ఉంటారని భావిస్తున్న కార్మికుల కుటుంబాల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ఖరాఖండీగా చెప్పడం లేదని స్పష్టమవుతోంది. జరిగిన నష్టం ఎలాగో జరిగిపోయింది..మళ్లీ కొత్త నష్టాన్ని కొని తెచ్చుకోకుండా పకడ్బందీ ప్రణాళికతో రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం సహాయక బృందాల ప్రతినిధులు భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

ఎస్‌ఎల్‌బిసిలో ప్రమాదం జరిగి సోమవారానికి పది రోజులు పూర్తయింది. ముఖ్యమంత్రి పర్యటించి వెళ్లిన మరుసటిరోజు కూడా 11 రెస్క్యూ బృందాలు సొరంగ మార్గంలో షిఫ్టుల వారీగా సహాయక చర్యలు చేపట్టారు. ప్రధానంగా రాడార్స్ ద్వారా చిక్కుకున్న వారిని గుర్తించే పనిని యథావిధిగా కొనసాగిస్తున్నారు. మరొక ఇనుప విడుదలను గ్యాస్, ప్లాస్మా కటింగ్ విధానంతో తొలగిస్తున్నారు. అనుమానం ఉన్నచోట మట్టిని తవ్వుతూ శిథిలాల కింద ఎవరైనా చిక్కుకున్నారా కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

కన్వేయర్ బెల్ట్ కీలకం

ఎస్‌ఎల్‌బిసి సొరంగ నిర్మాణంలో కన్వేయర్ బెల్ట్ పాత్ర కీలకమైంది. టన్నెల్ బోరింగ్ మెషిన్ తవ్విన మట్టిన 13 కిలోమీటర్ల మేర బయటకు తరలించేందుకు కన్వేయర్ బెల్ట్ ప్రధాన భూమికను పోషిస్తోంది. ప్రమాద ఘటన నేపథ్యంలో కూడా ఈ బెల్టే ప్రధానం కావడం విధితమే. ప్రమాదం జరిగిన రెండవ రోజే కన్వేయర్ బెల్ట్ ప్రాధాన్యతను 'మన తెలంగాణ' దినపత్రిక ద్వారా పాఠకులకు తెలియజేసిన విషయం తెలిసిందే. ఈ బెల్ట్ ద్వారానే వ్యర్థాలను సైతం బయటకు పంపే వీలుంటుందని, మంగళవారం నాటికి కన్వేయర్ బెల్ట్ మరమ్మతులు పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కన్వేయర్ బెల్ట్ అందుబాటులోకి వస్తే రెండు రోజులు సొరంగంలో ఉన్న వ్యర్థాలను బయటకు పంపడం జరుగుతుంది. ఆ తర్వాత రెస్క్యూ ఆపరేషన్ పకడ్బందీగా చేపట్టడానికి సొరంగంలో యంత్రాలు ఇతర పరికరాలను సమకూర్చడానికి వీలుంటుంది.సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడడాని కొనసాగిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించిన సందర్భంగా తెలిపిన విషయం విధితమే. అవసరమైతే రోబోలు, ఇతర చర్యలు కూడా చేపట్టడానికి వెనుకాడబోమని స్పష్టం చేసిన విషయం విధితమే. ప్రస్తుతం జరుగుతున్న సహాయక చర్యలను బట్టి చూస్తే మరో నాలుగు రోజుల్లో రెస్క్యూను పూర్తి చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఎడిటోరియల్

# చెప్పేదొకటి... చేసేదొకటి..!

కేంద్రానికి అరాచక సంఘపరివార్ మూకలకు మధ్య చెరిగిపోతున్న గీత సమాజంలో మతపరంగా చీలికలు తీసుకువచ్చి, తద్వారా రాజకీయ ఫలితాలు రాబట్టుకోవాలన్నదే ఆర్ఎస్ఎస్ - బిజెపి ఉద్దేశపూరిత కుట్రగా వుంది. ఎన్నికలు సమీపిస్తున్నందున, ఇటువంటి కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటున్నాయి. ప్రభుత్వ అధికారాలను ఉపయోగించి, వారు పాలనా యంత్రాంగం లోని వివిధ విభాగాలు, అధికారుల ద్వారా తమ సైద్ధాంతిక ప్రభావాన్ని విస్తరిస్తున్నారు. తమ ప్రయోజనాలకు వారిని విధేయులుగా వుండేలా చేస్తున్నారు. ప్రపంచ దేశాల ప్రజలను ఆకర్షించడానికి ప్రజాస్వామ్యంపై, సహనంపై ప్రధాని చేసే వ్యాఖ్యలు, మైనారిటీలపై జరిగే ఈ దాడులను కప్పిపుచ్చలేవు. ఇటీవల అమెరికాలో పర్యటన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ, కులం, మతం, వర్గం, వయస్సు లేదా భౌగోళిక ప్రాంతాల ప్రాతిపదికన భారతదేశంలో వివక్ష లేదని చెప్పుకొచ్చారు. కానీ అవన్నీ తప్పని ఆ వెంటనే రుజువైపోయింది. ఈద్ సందర్భంగా మైనారిటీలపై వరుసగా దాడులు, అటువంటి దాడులకు పాల్పడిన వారికి బహిరంగంగా లేదా రహస్యంగా ప్రభుత్వం రక్షణ కల్పించడం చూస్తుంటే, బిజెపి ప్రభుత్వం చెప్పే మాటలకు, చేతలకు అస్సలు పొంతన లేకపోవడం కనిపిస్తోంది. జూన్ 24న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసి 24 గంటలు కూడా గడవక ముందే, కాశ్మీర్ లోని పుల్వామా జిల్లా లోని జాదూరా గ్రామంలో గల మసీదులోకి భారత సైన్యానికి చెందిన ఒక మేజర్ నేతృత్వంలో సైనికులు ప్రవేశించారు. అక్కడున్న వారిచేత బలవంతంగా 'జై శ్రీరాం' అంటూ నినాదాలు చేయించారు. అదే గ్రామంలోని అతి పెద్ద జామియా మసీదును కూడా వారు ధ్వంసం చేశారని ఆరోపణలు వచ్చాయి. తద్వారా మత స్వేచ్ఛ హక్కును వారు అణచివేశారు. సైన్యం వంటి లౌకికవాద సంస్థ లౌకికవాద భావజాలంతో సంబంధం లేకుండా, ఇటువంటి పక్షపాత ధోరణితో వ్యవహరించడం, రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం చూస్తుంటే... ప్రస్తుత ప్రభుత్వ నేతృత్వంలో ప్రభుత్వ సంస్థల తీరుతెన్నులెలా వున్నదీ స్పష్టంగా అర్థమౌతోంది. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా విమర్శలు చేసిన నేపథ్యంలో మోడీని సమర్థించడంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఒకవైపు బిజీగా వున్నారు. మరోపక్క ముంబయికి 150 కిలోమీటర్ల దూరంలో జూన్ 25న గొడ్డు మాంసం తీసుకెళు తున్నాడన్న కారణంతో ఒక యువకుడిని కొట్టి చంపడం ప్రభుత్వం పాటించే సంయమన విధానాలకు ప్రత్యక్ష సాక్షిగా వుంది. ముంబయి-నాసిక్ ప్రాంతాల మధ్య కేవలం 15 రోజుల వ్యవధిలో ఇటువంటి ఘటన జరగడం ఇది రెండవసారి. రెండు కేసుల్లోనూ దాడికి గురైంది పసమందా ముస్లింలే. ఈ రెండు ఘటనలు ఆర్ఎస్ఎస్-బిజెపి ద్వంద్వ ప్రవృత్తిని తేటతెల్లం చేస్తున్నాయి. కానీ పసమందా ముస్లింల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నది తానేనని చెప్పుకోవడానికి, చూపించుకోవడానికి ఆర్ఎస్ఎస్-బిజెపి పోటీపడుతున్నాయి. ఈ రెండు సంఘటనల్లోనూ బాధితులు రోజువారీ కూలీలు, నిరుపేద కుటుంబాలకు చెందినవారు. వీరు మాంసం, కూరగాయలు రవాణా చేస్తూ బతుకీడుస్తారు. గో రక్షకులుగా చెప్పుకునే పది, పదిహేను మంది గూండాలు వీరిపై దాడి చేశారు. రాష్ట్రీయ బజరంగ్ దళ్ నేతృత్వంలో వీరు పనిచేస్తారు. జంతువుల పట్ల క్రూరంగా వ్యవహరించడాన్ని నివారించే చట్టం కింద బాధితులపై మహారాష్ట్ర పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. అయితే ఇక్కడ వారు జంతువులను రవాణా చేయడంలేదన్నది వాస్తవం. ప్రభుత్వ యంత్రాంగంపైన, మత వివక్షను మరింత పెంచడంపైన సంఘ పరివార్ భావజాల ప్రభావం ఎలా వుంటుందో చెప్పడానికి మరో ఉదాహరణగా దీనిని చెప్పుకోవచ్చు. షిండే-ఫడ్నవిస్ ప్రభుత్వ హయాంలో, ఈ గోరక్షక ముఠాలు బరితెగిస్తున్నాయి. దాడులకు పాల్పడే గోరక్షకులు హంతకుల అవతారమెత్తారు. మహారాష్ట్రలో ఇలా జరగడమిదే ప్రథమం. రెండో సంఘటన జరిగిన రెండు రోజుల తర్వాత, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పోలీసులకు హుకుం జారీ చేసే వరకూ వెళ్లారు (అసలు ఆయనకు ఇలా ఆదేశాలు చేయడానికి అధికారమే లేదు). తప్పుడు ఆరోపణలపై గోరక్షకులను వేధించవద్దని ఆయన పోలీసులకు సూచించారు. ఇది విచారకరం. గో రక్షకుల వెనుక వీరి మద్దతు ఎలా వుందన్నది ఈ సంఘటనతో స్పష్టమవుతున్నది. వారిని కాపాడడం కోసం చివరకు తమ రాజ్యాంగ పదవులను కూడా దుర్వినియోగపరుస్తున్నారుదేశవ్యాప్తంగా మైనారిటీలను ఇలా వేధించడం, కొట్టి చంపడం వంటి ఘటనలు జరుగుతున్న తీరు ఆందోళనకరం. మహారాష్ట్రలో ఈ సంఘటన జరిగిన కొద్ది రోజుల తర్వాత, బీహార్ లోని సరాన్ జిల్లాలో ఈద్ సందర్భంగా మరో దాడి జరిగింది. ఇక్కడ బాధితుడు 55 ఏళ్ళ వికలాంగుడైన ముస్లిం డ్రైవర్. సమీపంలోని ఫ్యాక్టరీకి జంతువుల ఎముకలను తీసుకెళుతుంటే ఆ డ్రైవర్‌ను కొట్టి చంపేశారు. మందులు తయారుచేసే ఫ్యాక్టరీలో ఉపయోగించడానికి ఈ ఎముకలను తీసుకెళుతున్నారు. ఈ ఫ్యాక్టరీ గత 50 ఏళ్ళుగా నడుస్తోందివ్యంగా చేసుకుని, వాటిని మూసేయించేలా ఒత్తిడి తీసుకువచ్చారు. ఆ తర్వాత, మిగిలిన ముస్లింలను కూడా వెంటాడసాగారు. ఈద్ సందర్భంగా ఒకచోట గుమికూడి, నమాజ్‌లు చేయవద్దని, చివరకు వారి ఇళ్లలో కూడా చేయకూడదని విశ్వహిందూ పరిషత్, ముస్లింలను ఆదేశించింది. ఫలితంగా, ముస్లింలందరూ పురోలా, బార్కోట్ పట్టణాలకు దూరంగా దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో గల అడవుల్లో పండగ రోజున నమాజ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఏకరూపత వర్సెస్ సమాన హక్కులు



ఉమ్మడి పౌర స్మృతిని రుద్దేందుకు చేసిన ప్రయత్నాన్ని 21వ లా కమిషన్ తిరస్కరించిన తర్వాత, ఎలాంటి కారణాలు లేకుండానే, మరోసారి ఈ అంశాన్ని పరిశీలించాలంటూ జస్టిస్ రీతూ రాజ్ అవస్థి నేతృత్వంలో 22వ లా కమిషన్‌ను ఏర్పాటు చేశారు. దాంతో మరోసారి అభిప్రాయాలు తెలియచేయాల్సిందిగా కోరారు. ఇదంతా కేవలం ప్రజల సమయాన్ని, ధనాన్ని వృధా చేయడమే. కమిషన్‌ను తన స్వంత విధుల నుండి, ప్రాధాన్యతల నుండి పక్కకు మళ్ళించడమే. అయితే మోడీ ప్రభుత్వ హయాంలో, ఈ అసంబద్ధత కూడా సాధ్యమే. ఇక్కడ మహిళల హక్కులకు సంబంధించి చర్యలు తీసుకోవాలన్నది వారి ఎజెండా కాదని, సమాజంలో చీలిక తెచ్చేందుకుగాను ఎన్నికల ఎజెండాతో ముందుకెళ్ళడానికే ఇదంతా అన్నది సుస్పష్టం.మహిళల హక్కుల కోసం సాగిన సంఘ సంస్కరణల ఉద్యమాలు చారిత్రాత్మకంగా పురుషుల ప్రత్యేక హక్కు ఏకరూపతపై పోరాడాయి. ఈ దిశగా పడిన ప్రతి అడుగుకూ నిర్దిష్టమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ నేపథ్యం వుంది. భారతదేశంలో, అదీ మన స్వాతంత్ర్యం లభించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంలో, మహిళల హక్కులు చాలావరకు మెరుగైనప్పటికీ, ఆ హక్కులకు సంబంధించిన చట్టపరమైన చట్రపరిధి ఇప్పటికీ ఇంకా వివక్షలు, పక్షపాతాలు, సాంస్కృతిక భేదాభిప్రాయాలతో మగ్గుతోంది. ఇంకా జరగాల్సింది చాలా వుందనడంలో కొంచెం కూడా సందేహ పడాల్సిన అవసరం లేదు. అయితే, 2023వ సంవత్సరంలో భారత్‌లో ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఏది ఉత్తమమైన మార్గం అన్నది ప్రశ్న. ఒక దేశం, ఒక చట్టం అన్న నినాదంతో ఉమ్మడి పౌర స్మృతి (యుసిసి)ని అమలు చేయాలని మోడీ ప్రభుత్వం భావిస్తోంది. భారతదేశ పరిస్థితుల్లో ఒకే చట్టమంటే లింగ న్యాయంతో సమానం కాదు. అన్ని కమ్యూనిటీలకు చెందిన మహిళలకూ సమాన హక్కులు సాధించాలన్న లక్ష్యాన్ని చేరేందుకు రెండంచెల వ్యూహాన్ని సిపిఎం సమర్థిస్తోంది. అన్ని కమ్యూనిటీలకు చెందిన మహిళలకూ వర్తించే ప్రస్తుతమున్న లౌకిక చట్టాలను బలోపేతం చేసి, విస్తరించాలన్నది మొదటి వ్యూహం. అన్ని కమ్యూనిటీల స్త్రీ, పురుషుల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి, ఆయా కమ్యూనిటీల పర్సనల్, సాంప్రదాయ చట్టాల్లో సంస్కరణల దిశగా ఉద్యమించేందుకు హామీ కల్పించడమన్నది రెండో వ్యూహం. దీనివల్ల ఆ యా కమ్యూనిటీల పరిధిలో మహిళలకు సమాన హక్కులు లభిస్తాయి. అంటే హిందూ పురుషులు, హిందూ మహిళలు, ముస్లిం పురుషులు, ముస్లిం మహిళలు, అలాగే గిరిజన పురుషులు, గిరిజన మహిళల మధ్య సమాన హక్కులు లభిస్తాయి. అలాగే కమ్యూనిటీల మధ్య అంటే హిందువులు, ముస్లింలు, గిరిజనులు, పార్శీలు, క్రైస్తవులు, సిక్కులు తదితరాల మధ్య సమాన హక్కులు లభిస్తాయి. దీనిపై కూలంకషంగా కసరత్తు చేసిన తర్వాత, 2016లో మోడీ ప్రభుత్వం జస్టిస్ బి.ఎస్.చౌహాన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన 21వ లా కమిషన్ ఇదే రీతిలో నిర్ధారణకు వచ్చింది. 'కుటుంబ చట్టాల సంస్కరణలు' శీర్షికతో 2018 ఆగస్టులో తీసుకువచ్చిన కన్సల్టేషన్ పేపర్‌లో ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఉమ్మడి పౌర స్మృతి అమలును పరిశీలించాల్సిందిగా ప్రభుత్వం లా కమిషన్‌ను ప్రత్యేకంగా కోరింది. ఇది "అవసరమూ కాదు, వాంఛనీయమూ కాదు" అంటూ లా కమిషన్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ప్రత్యేక వివాహ చట్టం, గృహ హింస నిరోధక చట్టం తదితర లౌకిక చట్టాలను బలోపేతం చేసి, విస్తరించాలంటూ మొదటగా ఈ కమిషన్ సవివరమైన సిఫార్సులు చేసింది. ఇక రెండోది, హిందువులు, ముస్లింలు (సున్నీలు, షియాలు రెండు వర్గాలు), క్రైస్తవులు, పార్శీలు, సిక్కులు, వివిధ రకాలైన గిరిజన కమ్యూనిటీలకు వర్తించే విభిన్నమైన వ్యక్తిగత (పర్సనల్), సాంప్రదాయ చట్టాలను సవివరమైన రీతిలో అధ్యయనం చేసిన తర్వాత, వివాహం, విడాకులు, పిల్లల సంరక్షణ, దత్తత, వారసత్వం వంటి కీలకమైన కుటుంబ చట్టాలపై సిఫార్సులు చేసింది. విభిన్న కమ్యూనిటీల పర్సనల్ చట్టాల పరిధిలో లక్షిత సంస్కరణలు తీసుకురావాలని పేర్కొంది.చర్చలు, సంప్రదింపులు విస్తృతంగా జరిపిన తర్వాత, 75,378 స్పందనలు కమిషన్‌కు అందాయి. సమాన చట్టాల కోసం అన్ని కమ్యూనిటీల మహిళల పోరాటాలను కచ్చితంగా ముందుకు తీసుకెళ్ళగలిగేలా అత్యంత ఉపయుక్తమైన నిర్దిష్ట ప్రణాళిక (బ్లూ ప్రింట్)ను కమిషన్ రూపొందించింది. ప్రస్తుతమున్న హిందూ పర్సనల్ చట్టాల్లో హిందూ మహిళలు ఎదుర్కొంటున్న అనేక వివక్షలను ఈ నివేదిక వివరించింది. సహ భాగస్వామి లేదా సహ వారసత్వం అన్న హిందూ చట్ట భావనను రద్దు చేయాలని సిఫార్సు చేసింది. 2005 సంస్కరణ తీసుకువచ్చిన తర్వాత కూడా మహిళలకు దీనివల్ల అన్యాయం జరుగుతోందని పేర్కొంది. హిందూ అవిభాజ్య కుటుంబం భావన నుండి వచ్చిన పన్ను మినహాయింపులను కూడా రద్దు చేయాలని సిఫార్సు చేసింది. కేవలం ముస్లింలకే సంస్కరణలు అవసరమని చెబుతున్న బిజెపి నేతల అభిప్రాయాలకు భిన్నంగా లా కమిషన్ పై సిఫార్సులు చేసినందునే ఆ నివేదికను చెత్త బుట్ట దాఖలు చేశారా ? మూడుసార్లు తలాక్ చెప్పి విడాకులు తీసుకునే పద్ధతిని నిషేధించి 'మన ముస్లిం కుమార్తెలకు' సాయం చేసిన ఏకైక ప్రభుత్వం తమదేనని మోడీ ప్రభుత్వం చెప్పుకుంటోంది. కానీ, తలాక్‌ను ముఖ్యమైన మతాచారం కాదంటూ అది చట్టవిరుద్ధమని ప్రకటించింది సుప్రీంకోర్టని...లా కమిషన్ తన నివేదికలో పేర్కొనడం బహుశా మోడీ ప్రభుత్వానికి మరింత ఇబ్బందికరంగా పరిణమించి వుండవచ్చు. మోడీ ప్రభుత్వ చట్టాన్ని నేరుగా విమర్శించకుండా, గృహ హింసను నివారించడంపై పౌరచట్టం నిబంధనలను వర్తింపచేయడం ద్వారా ముస్లిం బాధిత మహిళను కాపాడేందుకు చర్యలు తీసుకోవడం అవశ్యమని లా కమిషన్ పేర్కొంది. ఎందుకంటే...మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం మహిళలకు ఎలాంటి ఉపశమనాన్ని ఇవ్వకుండా, కేవలం ముస్లిం పురుషులను జైలుకు పంపుతుంది.

తన ఎజెండాను అమలు చేయడానికి సంకుచిత రాజకీయ పరిశీలనలను అనుమతిస్తూ, మోడీ ప్రభుత్వం ఈ విలువైన నివేదికను పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరం. 2018లో ఈ నివేదికను ప్రభుత్వానికి అందచేశారు. ఏ ఒక్క చట్టాన్ని తీసుకురాకుండా లేదా ఏ కమ్యూనిటీకి కూడా పర్సనల్‌లా లో సంస్కరణలు తీసుకువచ్చేందుకు తీవ్ర స్థాయిలో చర్చలు, సంప్రదింపులు జరపకుండానే మోడీ ప్రభుత్వం తన రెండవ దఫా పదవీ కాలాన్ని మొత్తంగా వృధా చేసింది. యుసిసిని రుద్దేందుకు చేసిన ప్రయత్నాన్ని 21వ లా కమిషన్ తిరస్కరించిన తర్వాత, ఎలాంటి కారణాలు లేకుండానే, మరోసారి ఈ అంశాన్ని పరిశీలించాలంటూ జస్టిస్ రీతూ రాజ్ అవస్థి నేతృత్వంలో 22వ లా కమిషన్‌ను ఏర్పాటు చేశారు. దాంతో మరోసారి అభిప్రాయాలు తెలియచేయాల్సిందిగా కోరారు. ఇదంతా కేవలం ప్రజల సమయాన్ని, ధనాన్ని వృధా చేయడమే. కమిషన్‌ను తన స్వంత విధుల నుండి, ప్రాధాన్యతల నుండి పక్కకు మళ్ళించడమే. అయితే మోడీ ప్రభుత్వ హయాంలో, ఈ అసంబద్ధత కూడా సాధ్యమే. ఇక్కడ మహిళల హక్కులకు సంబంధించి చర్యలు తీసుకోవాలన్నది వారి ఎజెండా కాదని, సమాజంలో చీలిక తెచ్చేందుకుగాను ఎన్నికల ఎజెండాతో ముందుకెళ్ళడానికే ఇదంతా అన్నది సుస్పష్టం.

మహిళలందరి సమానత్వాన్ని పెంచగల–మహిళా రిజర్వేషన్ బిల్లు, కుల దురహంకార నేరాల వ్యతిరేక చట్టం, వివాహ కాలంలో (వివాహ సమయంలో సంపాదించుకున్న ఆస్తులన్నింటికీ ఉమ్మడి యాజమాన్యం) ఏర్పాటు చేసుకున్న ఆస్తులన్నింటికీ కమ్యూనిటీ ఆఫ్ ప్రాపర్టీ లా, వైవాహిక బంధంలో అత్యాచారాన్ని నేరపూరితంగా ప్రకటించే చట్టం – వంటి పెండింగ్‌లో వున్న లౌకిక చట్టాలను అలక్ష్యం చేయడమో లేదా తిరస్కరించడమో చేస్తోంది. మోడీ ప్రభుత్వం తన మొదటి పదవీ కాలంలో గానీ లేదా రెండవ పదవీ కాలంలో కానీ ఇప్పటి వరకు మహిళల అనుకూల చట్టాన్ని ఒక్కటంటే ఒక్కటి కూడా తీసుకురాలేదు. ఇటీవల భోపాల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ, ఉమ్మడి పౌర స్మృతిని తీసుకు రావడానికి తమ ప్రభుత్వ కృతనిశ్చయాన్ని మరోసారి చెప్పుకొచ్చారు. దీన్ని వ్యతిరేకించే వారందరూ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఒకే ఇంట్లో ఒక సభ్యుడికి ఒక చట్టం, మరో సభ్యుడికి మరో చట్టం వుంటే, ఆ ఇల్లు లేదా కుటుంబం నడపగలమా? అటువంటపుడు ద్వంద్వ వ్యవస్థతో దేశాన్ని ఎలా పాలించగలం? అని ఆయన ప్రశ్నించారు. ఆయన అవగాహనలో లక్ష్యంగా చేసుకున్న ద్వంద్వ వ్యవస్థ అంటే ముస్లిం కమ్యూనిటీ పర్సనల్ చట్టాలు. అందుకే ఆయన పదేపదే మన ముస్లిం కుమార్తెలంటూ ప్రస్తావిస్తున్నారు.

కానీ ఇక్కడ ఈ ద్వంద్వ వ్యవస్థలను మనకు అందచేసింది భారత రాజ్యాంగమనే విషయం భారత ప్రధానికి తెలియదని అనుకోగలమా? భారత్‌కి సంబంధించినంతవరకు దురదృష్టవశాత్తూ ప్రధాని రాజ్యాంగబద్ధమైన కళ్ళద్దాల్లో నుండి దేశాన్ని చూడడం లేదు. సంఘ పరివార్ రాజకీయ కళ్ళద్దాల్లో నుండి చూస్తున్నారు. అందువల్లే, ప్రధాని మొత్తంగా ముస్లిం కమ్యూనిటీ పట్ల తనకు గల మతపరమైన వ్యామోహాన్ని అధిగమించి మరీ, ఉమ్మడి పౌర స్మృతిని దేశంలో విధించడం వల్ల తలెత్తే పర్యవసానాల గురించి ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చేస్తున్నారు.

"రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌కు సంబంధించి (ఉమ్మడి పౌర స్మృతి) సాధ్యాసాధ్యాలనేది మొట్టమొదటగా కనిపించే సమస్యగా వుంది." అని లా కమిషన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొంది (పేరా 1.23). త్రిపుర, అస్సాం, మిజోరాం, మేఘాలయలో నిర్దిష్ట ప్రాంతాలకు వర్తించే 244వ అధికరణం కింద ఆరవ షెడ్యూల్ ప్రత్యేకంగా జిల్లా, ప్రాంతీయ మండళ్ళను ఏర్పాటు చేసింది. ఈ షెడ్యూల్ కింద వివాహం, విడాకులు, ఆస్తి హక్కులు వంటి కుటుంబ చట్టాలతో సహా పలు అంశాలపై గవర్నర్ అనుమతితో శాసనాలు రూపొందించే హక్కు వుంది. అదనంగా, 371ఎ, బి, సి, ఎఫ్, జి, హెచ్ అధికరణలు, ఆరు ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక హక్కులు, మినహాయింపులను అందచేస్తున్నాయి. ఉదాహరణకు, 371ఎ అధికరణం నాగా తెగలకు, 371జి మిజో తెగలకు సంబంధించినది. సాంప్రదాయ చట్టానికి సంబంధించిన మతపరమైన, సామాజిక ఆచారాలు, సాంప్రదాయాలు, పౌర న్యాయం, క్రిమినల్ న్యాయం వంటి వాటిని కాపాడేందుకు ప్రత్యేక నిబంధనలను ఈ రెండు అధికరణలు అందిస్తున్నాయి. తమ సాంప్రదాయ చట్టానికి సంబంధించి తమ రాజ్యాంగ హక్కులను ప్రభావితం చేసేలా ఏ చర్యలైనా తీసుకునేటపుడు ఈశాన్య ప్రాంతంలోని ఈ రాష్ట్రాల్లో గిరిజన తెగలు ఎలా ప్రతిస్పందిస్తాయి? ఇప్పటికే మణిపూర్ కొండ ప్రాంత గిరిజనుల వంటి వారు అనేక విషయాల్లో దెబ్బతిన్నారు. ఐదవ షెడ్యూల్ ఏరియాల్లో, షెడ్యూల్ ఏరియాలకు పంచాయితీ విస్తరణ చట్టాన్ని (పిఇఎస్ఎఎ) చేయడం ద్వారా గ్రామ సభలకు చట్టపరమైన హక్కులు ఇవ్వబడ్డాయి. స్వయం పాలన ద్వారా సాంప్రదాయ, సామాజిక ఆచారాలకు రక్షణ కల్పించబడింది. మధ్య, తూర్పు భారతంలో గిరిజన కమ్యూనిటీలు ఇప్పటికే నయా ఉదారవాద ఆర్థిక విధానాల వల్ల దాడులకు గురయ్యాయి. ఈ విధానాలు వారి అటవీ భూములను లాక్కుంటున్నాయి. ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలని చూడడం వల్ల భారతదేశవ్యాప్తంగా గిరిజన తెగల రాజ్యాంగ, చట్ట నిబంధనలతో ప్రత్యక్ష ఘర్షణ తలెత్తుతుంది. ముందుగా దీనిపై ప్రధాని సమాధానం చెప్పాలి. ద్వంద్వ వ్యవస్థలకు, గిరిజన తెగల రాజ్యాంగ, చట్ట నిబంధనలకు ప్రధాని, ఆయన ప్రభుత్వం, పార్టీలు వ్యతిరేకమా? ఉమ్మడి పౌర స్మృతిని బలవంతంగా రుద్దేందుకుగాను ఆయన ఈ రక్షణలన్నింటినీ రద్దు చేయాలని చూస్తున్నారా? లేదా గిరిజన తెగలకు కాకుండా కేవలం ముస్లింలకు మాత్రమే ఉమ్మడి పౌర స్మృతి వర్తిస్తుందా? వీటిపై ప్రధాని తన వైఖరిని స్పష్టం చేయాల్సి వుంది.

# హిందూత్వ- కార్పొరేట్ కూటమిది ఏ విధానం ?

కొత్త గుత్త పెట్టుబడిదారీ సంస్థలైన అదానీ, అంబానీలు మోడీ ప్రభుత్వానికి మద్దతును అందించడంలో బాగా చురుకుగా వ్యవహరిస్తున్నారు. దానికి ఫలితంగా ఈ సంస్థలు పొందుతున్న ప్రయోజనాలు కూడా ఇబ్బడిముబ్బడిగా ఉన్నాయి. వీటితో పోల్చితే ఎప్పటి నుండో గుత్త సంస్థలుగా ఉన్నవి ఈ విషయంలో వెనకబడ్డాయి. దానర్థం ఆ పాత గుత్త సంస్థలు మోడీని బలపరచడానికి విముఖంగా ఉన్నట్టు కాదు. నిజానికి టాటా సంస్థల అధినేత నాగపూర్ లోని ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయానికి వెళ్ళి తమ మద్దతు ప్రకటించడం ఆ సంస్థ హిందూత్వ ప్రభుత్వానికి ఎంత సన్నిహితంగా ఉందో సూచిస్తుంది. ప్రతీ ఆధునిక సమాజంలోనూ ఫాసిస్టు శక్తులు ఉంటాయి. సాధారణ పరిస్థితుల్లో అవి సమాజ జీవితపు ప్రధాన స్రవంతికి దూరంగానో, కాస్త ఎడంగానో నామమాత్రపు శక్తులుగా కొనసాగుతూ వుంటాయి. ఒకసారి గుత్త పెట్టుబడిదారీ వర్గం ఈ శక్తులకు మద్దతునివ్వడం జరిగితే అవి అమాంతం కేంద్ర స్థానాన్ని ఆక్రమించుకుంటాయి. గుత్త పెట్టుబడిదారీ వర్గం ఈ ఫాసిస్టు శక్తులకు కావలసినంత ధనాన్ని అందిస్తుంది. విపరీతమైన మీడియా కవరేజి ఇస్తుంది. పెట్టుబడిదారీ సంక్షోభం ఏర్పడి దాని వలన నిరుద్యోగం బాగా పెరిగిపోయి దాని పర్యవసానాలు ఆ గుత్త పెట్టుబడిదారీ వర్గ ఆధిపత్యానికే ఒక సవాలుగా మారినప్పుడు ఆ వర్గం ఫాసిస్టు శక్తులకు పూర్తి మద్దతునందిస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో జీవిస్తూ ఆ వ్యవస్థలో ఏర్పడిన సంక్షోభం ఫలితంగా తీవ్ర పేదరికాన్ని అనుభవించే ప్రజానీకపు దృష్టిని మళ్ళించి సమాజంలో ఎవరో మైనారిటీ మతాలుగానో, మైనారిటీ జాతులుగానో ఉన్న ప్రజల పట్ల విద్వేషాన్ని, శతృత్వాన్ని పెంచడం అనేది ఈ ఫాసిస్టు శక్తులు చేసే పని. దీనికి తోడు ఒకసారి ఫాసిస్టు శక్తులు అధికారంలోకి రాగానే రాజ్యాధికారాన్ని ఉపయోగించి అణచివేతకు పాల్పడతాయి. అంతే కాక, మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని వారిపై ఫాసిస్టు గూండాలను ఉసిగొల్పి నానారకాలుగా అత్యాచారాలకు పాల్పడతాయి. ఈ గూండాలు కేవలం మైనారిటీలనే గాక, ఆలోచనాపరులమీద, మేధావుల మీద, రాజకీయ ప్రత్యర్థులమీద, స్వతంత్రంగా వ్యవహరించే విద్యావేత్తలమీద సైతం దాడులకు తెగబడతాయి. ప్రస్తుతం భారతదేశంలో ఇదే జరుగుతోంది. ఫాసిస్టు శక్తులు అధికారం లోకి రావడంతోపాటు ఇంకో కొత్త శక్తులు కూడా ముందుకొచ్చాయి. "నూతన గుత్త పెట్టుబడిదారీ వర్గం" అనేదే ఆ కొత్త శక్తి. ఈ వర్గం ఫాసిస్టు శక్తులతో ఒక ప్రత్యేకమైన సన్నిహిత సంబంధాన్ని కలిగివుంది. డేనియల్ గ్యూరిన్ అనే ఫ్రెంచి మేధావి "ఫాసిజం, బడా పెట్టుబడిదారీ వర్గం" అనే తన గ్రంథంలో జర్మనీలో జరిగిన పరిణామాలను ఈ విధంగా వివరించాడు: జర్మనీలో కొత్తగా ఉక్కు, వస్త్రోత్పత్తి రంగం, ఆయుధాల తయారీ రంగాల్లో తలెత్తిన గుత్త పెట్టుబడిదారీ వర్గం 1930 దశకంలో నాజీలకు సంపూర్ణ మద్దతునందించింది. జౌళి రంగం, వినిమయ వస్తువుల తయారీ తదితర రంగాల్లో ముందునుంచీ ఉన్న గుత్త పెట్టుబడిదారులు అందించిన మద్దతుతో పోల్చితే ఈ కొత్త గుత్త పెట్టుబడిదారీవర్గం అందించిన మద్దతు చాలా ఎక్కువ. దానర్థం పాత గుత్త పెట్టుబడిదారీ వర్గం నాజీలను బలపరచలేదని మాత్రం కాదు. కొత్తగా తలెత్తిన గుత్త పెట్టుబడిదారీ వర్గం మరింత దూకుడుగా నాజీలను బలపరిచింది. అదే మాదిరిగా జపాన్ లో నిస్సాన్, మోరీ వంటి కొత్త గుత్త పెట్టుబడిదారీ సంస్థలు అక్కడి మిలిటరీ–ఫాసిస్టు ప్రభుత్వాన్ని 1930 దశకంలో బలపరిచాయి. వాళ్ళతో పోల్చితే పాత గుత్త పెట్టుబడిదారులుగా ఉన్న మిత్సుయి, మిత్సుబిషి, సుమిమోటో వంటి గుత్త సంస్థలు అంత ఉధృతంగా బలపరచలేదు. దానర్థం ఈ పాత గుత్త సంస్థలు అక్కడి ప్రభుత్వాన్ని బలపరచలేదని కాదు. బలపరిచే ఉధృతిలోనే తేడా ఉంది. జపాన్ లోని గుత్త పారిశ్రామిక సంస్థలు అక్కడి మిలిటరీ–ఫాసిస్టు ప్రభుత్వాన్ని బలపరిచాయి గనుకనే రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ ఓడిపోయిన అనంతరం అక్కడ జనరల్ డగ్లస్ మెకార్థర్ ఆధ్వర్యంలో అమెరికన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వం అంతవరకూ అక్కడున్న గుత్త పారిశ్రామిక సంస్థలను అన్నింటినీ మూసేసింది ( ఐతే అలా మూతబడ్డ సంస్థలన్నీ వేరే రూపాల్లో తిరిగి రంగం మీదకొచ్చాయి అన్నది వేరే విషయం). జపాన్‌లో కూడా కొత్తగా ఏర్పడ్డ గుత్త సంస్థలు అక్కడి మిలిటరీ–ఫాసిస్టు ప్రభుత్వానికి తిరుగులేని, పూర్తి మద్దతునందించాయి. ఇప్పుడు మన దేశంలో కూడా ఇదే ధోరణి కనిపిస్తోంది. కొత్త గుత్త పెట్టుబడిదారీ సంస్థలైన అదానీ, అంబానీలు మోడీ ప్రభుత్వానికి మద్దతును అందించడంలో బాగా చురుకుగా వ్యవహరిస్తున్నారు. దానికి ఫలితంగా ఈ సంస్థలు పొందుతున్న ప్రయోజనాలు కూడా ఇబ్బడిముబ్బడిగా ఉన్నాయి. వీటితో పోల్చితే ఎప్పటి నుండో గుత్త సంస్థలుగా ఉన్నవి ఈ విషయంలో వెనకబడ్డాయి. దానర్థం ఆ పాత గుత్త సంస్థలు మోడీని బలపరచడానికి విముఖంగా ఉన్నట్టు కాదు. నిజానికి టాటా సంస్థల అధినేత నాగపూర్ లోని ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయానికి వెళ్ళి తమ మద్దతు ప్రకటించడం ఆ సంస్థ హిందూత్వ ప్రభుత్వానికి ఎంత సన్నిహితంగా ఉందో సూచిస్తుంది. గుత్త పెట్టుబడిదారీ వర్గంతో, అందునా కొత్తగా తలెత్తిన గుత్త పెట్టుబడిదారీ శక్తులతో మోడీ ప్రభుత్వం అత్యంత సాన్నిహిత్యాన్ని కలిగివుండడాన్ని తరచూ 'ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం' (క్రోనీ క్యాపిటలిజం) అని వర్ణిస్తున్నారు. ఫాసిస్టు శక్తులకు, గుత్త పెట్టుబడిదారీ వర్గానికి, అందునా కొత్త గుత్త పెట్టుబడిదారులకు మధ్య నెలకొన్న సాన్నిహిత్యాన్ని ఇది సూచిస్తుంది. కాని ఈ బంధం తాలూకు నిర్దిష్ట ప్రత్యేక లక్షణాన్ని అది సూచించడం లేదు. కార్పొరేట్–హిందూత్వ కూటమి అని ఆ బంధం ప్రత్యేక లక్షణాన్ని గురించి చెప్పవచ్చు. ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అనేది అన్ని తరహాల ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థలకూ వర్తించే వర్ణన. ఐతే, ఫాసిస్టు శక్తులు ఆధిపత్యంలోకి వచ్చిన ప్రత్యేక పరిస్థితుల నిర్దిష్ట స్వభావాన్ని అది సూచించదు. ఒక అర్థంలో చెప్పుకుంటే, పెట్టుబడిదారీ విధానం యావత్తూ ఆశ్రిత పెట్టుబడిదారీ విధానమే. పెట్టుబడిదారీ వ్యవస్థలో అందరూ "నిబంధనలకు లోబడి" నడుచుకోవాలి. కాని ఆ నిబంధనల చట్రం లోపలే కొందరు ఆశ్రితులకు ప్రత్యేక ప్రయోజనాలు సమకూర్చవచ్చు. ఉదాహరణకు: ఒకానొక కాంట్రాక్టును సంపాదించాలంటే దరఖాస్తు చేసుకున్న వారందరూ కనీసమైన అర్హతను కలిగివుండాలి. ఆ విధంగా అవసరమైన అర్హతలను కలిగివున్న వారందరిలోనూ "సరైన పరిచయాలు" ఉన్నవారికి మాత్రమే ఆ కాంట్రాక్టు దొరుకుతుంది. అక్కడ ఉన్న నియమ నిబంధనల చట్రానికి లోబడే కొందరి పట్ల ప్రత్యేక పక్షపాతాన్ని ప్రదర్శించడం జరుగుతుంది. ఇక గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థలోనైతే రాజ్యానికి, గుత్త పెట్టుబడిదారులకూ మధ్య ఉండే సంబంధం మరింత సన్నిహితంగా తయారౌతుంది. ద్రవ్య పెట్టుబడిపై రుడాల్ఫ్ హిల్ఫర్డింగ్ (జర్మనీ) రాసిన ఉద్గ్రంథంలో బ్యాంకులకు, పారిశ్రామిక పెట్టుబడికి మధ్య "వ్యక్తిగత సంపర్కం" జరిగి, దాని ప్రాతిపదికన "ద్రవ్య గుత్తాధిపత్య సంస్థలు" ఏర్పడతాయని ఆయన సూచించాడు. అదే మాదిరిగా, ఈ "ద్రవ్య గుత్తాధిపత్య సంస్థలకు", ప్రభుత్వానికి నడుమ "వ్యక్తిగత సంపర్కం" ఉంటుందని కూడా ఆయన సూచించాడు. బహుళజాతి కంపెనీలలో ముఖ్య అధికారులుగా పని చేసినవారు ప్రభుత్వ పదవులలో ముఖ్య స్థానాలను చేపడతారు, అదే మాదిరిగా ప్రభుత్వంలో ముఖ్య పదవులు నిర్వహించినవారు బహుళజాతి కంపెనీలలో ముఖ్య అధికారులుగా నియమించబడతారు. ఈ క్రమంలో ప్రభుత్వ విధానాలు గుత్త పెట్టుబడిదారుల ప్రయోజనాలను సంరక్షించే విధంగా మలచబడతాయి. ఈ విధంగా గుత్త పెట్టుబడిదారులకు ఎంత అనుకూలంగా మారిపోతున్నా, ఈ వ్యవహారం అంతా కొన్ని "నియమ నిబంధనల" చట్రం లోపలే జరుగుతూ వుంటుంది.గ్వాటెమాలాలో అధినేతగా ఉండిన జాకొబో ఆర్బెంజ్ ప్రవేశపెట్టిన భూసంస్కరణలు అమెరికాకు చెందిన యునైటెడ్ ఫ్రూట్స్ కంపెనీ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పరిణమించాయి.

అప్పుడు సిఐఎ కుట్ర పన్ని ఆ ప్రభుత్వాన్ని కూలదోసింది. అదే విధంగా ఇరాన్‌లో మొస్సాద్ ప్రధానిగా ఉన్న కాలంలో చమురు పరిశ్రమను జాతీయం చేశాడు. దాని ఫలితంగా బ్రిటిష్ యాజమాన్యంలో ఉన్న చమురు కంపెనీ తన ఆధిపత్యాన్ని కోల్పోయింది. అప్పుడు బ్రిటిష్, అమెరికన్ గూఢచారి సంస్థలు రెండూ కలిసి కుట్ర పన్ని మొస్సాద్ ప్రభుత్వాన్ని కూలదోశాయి. ఐతే ఈ అన్ని సందర్భాలలోనూ ఆ గూఢచారి సంస్థలు కొన్ని గుత్త పెట్టుబడిదారీ సంస్థల ప్రయోజనాల కోసం కుట్రలు చేశాయి తప్ప అక్కడి ప్రభుత్వాల నియమ నిబంధనలను ఎన్నడూ తిరస్కరించలేదు. నిజానికి ఈ రోజు వరకూ బ్రిటిష్ ప్రభుత్వం ఇరాన్ లో మొస్సాద్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి జరిగిన కుట్రలో తమ ప్రభుత్వానికి భాగస్వామ్యం ఉన్నట్టు ఒప్పుకోనేలేదు.తే ఫాసిస్టు శక్తులు రాజ్యాధికారాన్ని చేపట్టాక అంతా మారిపోయింది. ఒక మౌలికమైన మార్పే జరిగింది. "నియమ నిబంధనలు" అనే వాటినే తోసిరాజనే కొత్త పద్ధతి వచ్చింది. ఇది మన దేశంలో స్పష్టంగా కనిపిస్తుంది. రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందంలో మన ప్రధాని అప్పుడే కొత్త గా అనిల్ అంబానీ స్థాపించిన సంస్థను రాఫెల్ యుద్ధ విమానాల స్థానిక తయారీదారుడిగా గుర్తించాలని ఫ్రెంచి ప్రభుత్వాన్ని కోరాడు.

# అమ్మాయిలు ఆకాశమే హద్దుగా ఎదగాలన్నదే ఆమె ఆశయం!







**పేదరికం చదువును చంపేస్తుంది. కుటుంబ పరిస్థితులు బాల్య వివాహాన్ని ప్రోత్సహిస్తాయి. అజ్ఞానం, అమాయకత్వం లైంగిక వేధింపులను నిలదీయలేని పిరికితనాన్ని నింపుతాయి. వీటన్నిటి నుంచి విముక్తి లభిస్తేనే.. అమ్మాయిలు చదువుకుంటారు, ఉద్యోగాలు చేస్తారు, సాధికారత సాధిస్తారు. పేదరికం చదువును చంపేస్తుంది. కుటుంబ పరిస్థితులు బాల్య వివాహాన్ని ప్రోత్సహిస్తాయి. అజ్ఞానం, అమాయకత్వం లైంగిక వేధింపులను నిలదీయలేని పిరికితనాన్ని నింపుతాయి. వీటన్నిటి నుంచి విముక్తి లభిస్తేనే.. అమ్మాయిలు చదువుకుంటారు, ఉద్యోగాలు చేస్తారు, సాధికారత సాధిస్తారు. 'వాయిస్ ఫర్ గర్ల్స్' లక్ష్యం అదేనంటున్నారు ఆ సంస్థ వ్యవస్థాపకురాలు అనూష భరద్వాజ్.**

అమ్మాయి పెద్ద మనిషి అయిపోగానే ఆంక్షలు మొదలవుతాయి. 'ఇలా ఉండాలి. అది చేయొద్దు. ఇది చేయొద్దు. బయటికి పోవద్దు. అబ్బాయిలతో మాట్లాడొద్దు' వగైరా వగైరా హద్దులు గీస్తారు. చిన్న వయసులో అయితే తక్కువ కట్నంతో పెండ్లి అవుతుందని తల్లిదండ్రులు అనుకుంటారు. వివాహానికి ఒప్పుకొని తీరాలని ఆడపిల్లలపై ఒత్తిడి చేస్తారు. దీనివల్ల వాళ్లు చదువులకు, మంచి భవితకు దూరం అవుతారు. చదువుకునే అమ్మాయిల ఆలోచనల్ని పెండ్లి నుంచి తప్పించి ఉన్నత విద్య, మంచి భవిష్యత్ వైపు నడిపించడమే 'వాయిస్ ఫర్ గర్ల్స్' ఆశయం.

**గ్రామీణులే లక్ష్యం..**

ఆడపిల్లలకు చదువు ప్రాధాన్యం చెప్పి.. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, గృహ హింస పట్ల అవగాహన కల్పించడం ద్వారా లైంగిక సమానత్వం సాధించవచ్చు. అందుకే, వాయిస్ ఫర్ గర్ల్స్ బాలికలు చదివే విద్యా సంస్థలకు వెళ్లి అమ్మాయిల ఆలోచనల మార్పునకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. గ్రామీణ బాలికలకు బయటి అవకాశాల గురించి తెలియదు. కాబట్టి గ్రామీణ ఇంటర్, డిగ్రీ విద్యార్థులపై ఎక్కువగా దృష్టి పెడుతుంది. ఇప్పటికే, 75 గవర్నమెంట్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలతో ప్రత్యేక ఒప్పందం చేసుకున్నాం. దాదాపు 200 విద్యా సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. ఆ ఆవరణలలో ఏడాదికి మూడు క్యాంపులు నిర్వహిస్తాం. మొదటి క్యాంప్‌లో టీనేజ్‌లో వచ్చే శారీరక మార్పుల గురించి తెలియజేస్తాం. ఆడపిల్లల ఆరోగ్య సమస్యలు, పీరియడ్స్ సమయంలో పాటించాల్సిన శుభ్రత గురించి అవగాహన కల్పిస్తాం. వాళ్ల సందేహాలు నివృత్తి చేస్తాం. రెండో క్యాంప్‌లో చదువు, కెరీర్ గురించి అవగాహన కల్పిస్తాం. అమ్మాయిలు కాలేజ్ చదువుకు దూరం కావడానికి ప్రధాన కారణం పెండ్లి. ఈ ప్రమాదాన్ని తప్పించుకుంటే విశ్వవిద్యాలయాల మెట్లెక్కుతారు. ఉన్నతమైన ఉద్యోగాలు సాధిస్తారు. నిజానికి, అమ్మాయిలంతా మంచి కెరీర్‌నే కోరుకుంటారు. కానీ, దాన్నెలా సాధించాలో తెలియదు. అందుకే చదువుకుంటే జరిగే మేలు ఏమిటన్నది ముందుగా తెలియాలి. 'పెండ్లి కంటే చదువే ముఖ్యం' అనే భావన వాళ్లలో పెంపొందించాలి. మూడో క్యాంప్‌లో మేం చేస్తున్నది అదే.

**'నో' చెప్పాల్సిందే**

శారీరక, మానసిక, లైంగిక హింస గురించి చాలామందికి సరైన అవగాహన లేదు. లైంగిక వేధింపులకు గురవుతున్నా అర్థం చేసుకోలేరు. అర్థమైనా 'నాదే తప్పేమో' అని భయపడతారు. ఆ హింసను గుర్తించి, విశ్వసనీయ వ్యక్తులతో ఎలా పంచుకోవాలో బోధిస్తాం. చట్టప్రకారంగా ఎలా రక్షణ పొందాలో వివరిస్తాం. 'నో' చెప్పడం నేర్పిస్తాం. ఫలానా డియోడరెంట్ వాడితే చాలు.. అమ్మాయిలంతా వెంటపడతారని భ్రమ పడిపోయే అబ్బాయిలు తిరస్కరణను ఫెయిల్యూర్‌గా భావిస్తారు. అమ్మాయి ఎందుకు కాదన్నదనే కోణంలో ఆలోచించరు. నెగెటివ్ ఉద్వేగాన్ని బుర్రనిండా నింపుకొని ఆత్మహత్య దాకా పోతున్నారు. 'నన్ను లవ్ చేయాల్సిందే' అని భయపెడుతున్నారు. 'నో.. చెప్పడం ఆమె హక్కు' అని గ్రహించడం లేదు. రిజెక్షన్, ఫెయిల్యూర్ సాధారణం అని అబ్బాయిలకు తెలియజెప్పాలి. ఆ దిశగానూ మేం కృషి చేస్తున్నాం.

**సఖి.. శిక్షణ**

పైన చెప్పిన మూడు క్యాంప్‌లలో పాల్గొన్న అమ్మాయిల్లో ఆసక్తి ఉన్నవాళ్లను 'యంగ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ (సఖి)'కు ఎంపిక చేస్తాం. వివిధ విద్యా సంస్థల్లో శిక్షణ ఇచ్చేందుకు వారిని పంపుతాం. సఖి (వలంటీర్) వయసు, విద్యార్థినుల వయసు ఒకటే కావడం వల్ల వాళ్ల మధ్య ఏర్పడే రిలేషన్‌షిప్ బ్యూటిఫుల్‌గా ఉంటుంది. బిడియం మాయమై పోతుంది. 'అక్కా! క్లాత్ వాడితే అసౌకర్యంగా ఉంది, ఏం చేయాలి?', 'మా పొరుగింటాయన ఇబ్బంది పెడుతున్నాడు. ఎవరికి చెప్పాలి?', 'ఐఏఎస్ కావాలంటే ఏం చదవాలి?'.. ఏ సందేహమైనా నిస్సంకోచంగా ముందుంచుతారు. 'ఏ ప్రశ్న అడగాలన్నా అడగండి. తెలిసినంత చెబుతాను. తెలియనిది తెలుసుకుని చెబుతాను' అని సఖి ప్రోత్సహిస్తుంది. కాలేజ్ సురక్షితమైన ప్రదేశం. కాబట్టి అమ్మాయిలు ఓపెన్ అవుతారు. ఆ ఆవరణలోనే ఏదైనా సమస్య ఉంటే మేనేజ్‌మెంట్ జోక్యాన్ని కోరతాం. ఇలా శిక్షణ గొలుసుకట్టుగా సాగిపోతుంది. మా సఖి నుంచి ఇతర ఆడపిల్లలు కూడా స్ఫూర్తి పొందుతారు. 'ఈ అక్క చదువుకుంటున్నది. కాన్ఫిడెన్స్‌తో ఉన్నది. ధైర్యంగా మాట్లాడుతున్నది. నేనూ ఈ అక్కలా కావాలి' అని మిగతా ఆడపిల్లలు కోరుకుంటారు. ఇలా, ఇప్పటి వరకు రెండున్నర లక్షల మందికి అవగాహన కలిగించాం.

# కూతుర్ని అందంగా ముస్తాబు చేయాలన్న సరదా.. ఆ అమ్మను సెలబ్రెటీగా మార్చేసింది !







బిడ్డ కోసం మొదలుపెట్టిన కుట్టుపనిలో.. ఒక బ్రాండ్ స్థాయికి ఎదిగారు. సినిమాలు చూస్తూ, పత్రికలు తిరగేస్తూ.. వినూత్నమైన దుస్తులు కుట్టారు. ఇప్పుడు సినిమా పాటలకు, టీవీ తారలకు కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తున్నారు. పదో తరగతితో చదువు ఆగిపోయినా.. ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఇమేజ్ సృష్టించుకున్నారు రజితా రాజ్ రావుల. చిన్నప్పుడే, పదో తరగతిలో ఉండగానే నా పెండ్లయ్యింది. వెంటనే తల్లినయ్యాను. నా బిడ్డ నాకు బొమ్మలా తోచేది. ఆటబొమ్మలకు దుస్తులు తొడిగి అందంగా ముస్తాబు చేసినట్టు, కూతుర్ని వింతవింత దుస్తులతో అలంకరించడమే నాకు తెలిసిన ఆటా పాటా. మా అత్తగారి పాత చీరలు కత్తిరించి, చేతితోనే రకరకాల దుస్తులు కుట్టేదాన్ని. మా ఆయన కూడా నాలాగే మురిసిపోయేవాడు. మా అమ్మాయి పెద్దయ్యేకొద్దీ.. లంగా, జాకెట్, గౌన్, ఫ్రాక్స్, లంగా-ఓణీ కుట్టడం మొదలు పెట్టాను. తన కోసమే కుట్టుపని కూడా నేర్చుకున్నాను. పెయింటింగ్స్ అంటే చిన్నప్పటి నుంచీ ఇష్టం. దీంతో పాప దుస్తులపై బొమ్మలేసి సరదా తీర్చుకున్నాను. ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌తోపాటు ఎంబ్రాయిడరీ వర్క్ కూడా మొదలుపెట్టాను. మా ఆయన రైల్వేలో సెక్షన్ ఇంజినీర్‌గా చేసేవాడు. అప్పుడు మేము కాజీ పేటలో ఉండేవాళ్లం. తనకు సీనియర్ సెక్షన్ ఇంజినీర్‌గా ప్రమోషన్ వచ్చింది. సికింద్రాబాద్‌కు బదిలీ చేయడంతో ఇక్కడికి (మల్కాజిగిరి) వచ్చాం. అప్పటికి మా పాప అయిదో తరగతి చదువుతున్నది. తన స్కూల్ డ్రెస్‌లు, ఫ్యాన్సీ డ్రెస్‌లు నేనే కుట్టేదాన్ని. చూసినవాళ్లంతా బాగున్నాయి అనుకునేవారు. తమ పిల్లలకూ కుట్టిపెట్టమని అడిగేవాళ్లు. హైదరాబాద్‌లో ఇంటి ఖర్చులు ఎక్కువ. పాకెట్ మనీ వస్తుంది. కాలక్షేపం కూడా. దీంతో కుట్టడం మొదలుపెట్టాను.

**మ్యాగజైన్లే నా డిజైన్లు**

వివిధ పత్రికల్లో కొత్తకొత్త దుస్తులు కనిపించేవి. సినిమా పాటల్లో హీరోయిన్లు వైవిధ్యమైన దుస్తులు ధరించేవారు. అవే నా ఫ్యాషన్ పాఠాలు. అచ్చంగా అలాంటి మెటీరియల్‌ను మార్కెట్లో కొని, మక్కికి మక్కి అదే డిజైన్‌లో డ్రెస్ కుట్టేదాన్ని. నేను కుట్టిన దుస్తులను ఫంక్షన్లు, పండుగలకు ధరించేవారు ఇరుగుపొరుగూ. అలా ఒకరి నుంచి మరొకరు తెలుసుకుని.. ఎక్కడెక్కడి నుంచో వచ్చేవారు. మళ్లీ మళ్లీ కుట్టించుకునేవారు. దీంతో నాకు చేతినిండా పని దొరికింది. ఆదాయం బాగానే ఉండేది. కానీ, వచ్చిన ఆర్డర్లన్నీ కుట్టే తీరిక ఉండేది కాదు. అదే సమయంలో 'అక్కా మాకూ నేర్పించవా ప్లీజ్?' అని అమ్మాయిలు వచ్చేవారు. కాదనలేక, టైలరింగ్ చేస్తూనే టైలర్ ట్రైనర్‌గా మారాను. పిల్లల్ని స్కూల్‌కి పంపాక ఇంటి దగ్గరే టైలరింగ్, ఎంబ్రాయిడరీ క్లాసులు చెప్పాను. ఇరవై సంవత్సరాల నుంచీ శిక్షణ ఇస్తూనే ఉన్నాను. నా దగ్గర నేర్చుకున్న వాళ్లలో కొంతమంది ఇంట్లోనే తమకు కావాల్సినవి కుట్టుకుంటున్నారు. కొంతమంది కుట్టుపనితో తమ కాళ్లపై తాము నిలబడ్డారు. నాలుగు రాళ్లు సంపాదించుకుందామని మొదలుపెట్టిన వ్యాపకం వందలమందికి జీవనాధారం అయ్యింది. ప్రపంచం మారుతున్నది. మార్కెట్ పెరుగుతున్నది. అవసరాలు అధికం అవుతున్నాయి. కాలానికి అనుగుణంగా.. నలుగురు పనివాళ్లను పెట్టుకుని డిజైనర్ డ్రెస్‌లు తయారు చేయాలని నిర్ణయించుకున్నా.

**నేనొక బ్రాండ్**

పది లక్షల రూపాయలు రుణం తీసుకుని అయిదేండ్ల క్రితం వర్క్‌షాప్ ప్రారంభించాను. మగ్గం వర్క్స్, ఎంబ్రాయిడరీ, జర్దోసి, కస్టమైజ్డ్ డిజైన్స్ చేస్తున్నా. మా ఇంట్లో వాళ్ల పేర్లలోని మొదటి ఆంగ్ల అక్షరాలతో 'చోర్స్' అనే బ్రాండ్ సృష్టించాను. డిజైనర్ వేర్ తీసుకువచ్చాను. మొదలుపెట్టిన కొత్తలో బిజినెస్ బాగుండేది. అంతలోనే కరోనా వచ్చింది. వ్యాపారం ఆగిపోయింది. వేలవేల అద్దెలు కట్టాల్సి వచ్చింది. దీంతో బాగా నష్టపోయాను. లాక్‌డౌన్ తర్వాత మళ్లీ పనులు ప్రారంభించాను. అమ్మకాలు మళ్లీ పెరిగాయి. ప్రస్తుతం, పద్నాలుగు మంది పని చేస్తున్నారు.

**సినిమాల్లో నా డ్రెస్**

ఏ సినిమా పాటలు చూసి నాలోని నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ పోయానో.. అవే సినిమాల్లో ఇప్పుడు నా డ్రెస్‌లు కనిపిస్తున్నాయి. 'సమ్‌వన్ బిహైండ్' సినిమాలో పాట కోసం మూడు దుస్తులు ఇచ్చాను. టీవీ సీరియల్స్, సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్స్, సక్సెస్ మీట్స్‌లో.. యాంకర్లకు డ్రెస్‌లు డిజైన్ చేసి ఇస్తున్నాను. 'జీవన జ్యోతి', 'జానకి కలగనలేదు' సీరియల్స్‌కు కాస్ట్యూమ్స్ ఇచ్చాను. ఆ పరిచయాలతో, సొంత అవసరాలకూ సీరియల్ నటీమణులు నా దగ్గరికి వస్తున్నారు. ఆ పరిచయాలకు తోడు వాట్సాప్, ఇన్‌స్టా గ్రామ్, గూగుల్‌లో డ్రెస్‌లు ప్రమోట్ చేస్తున్నాను. ఫ్యామిలీ కాంబో, మదర్ అండ్ చైల్డ్ కాంబో, హల్దీ, సంగీత్, బ్రైడల్, ఫొటోషూట్‌కి బాగా డిమాండ్ ఉంది. ఈవెంట్‌కు తగ్గట్టుగా దుస్తులు తీర్చిదిద్ది ఇస్తున్నాను.

**విజయ రహస్యం**

కాలాన్ని బట్టి కొత్త కొత్త ఫ్యాషన్లు పరిచయం అవుతూ ఉంటాయి. వాటిని ఫాలో అయితేనే మన పేరు నిలబడుతుంది. ఇదొక్కటే నా విజయ రహస్యం. ఇరుగుపొరుగుతో మొదలైన అమ్మకాలు కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, యూకే, దుబాయ్ దాకా విస్తరించాయి. ఆన్‌లైన్‌లో ఆర్డర్లు తీసుకుని దేశ విదేశాల్లో ఉన్నవాళ్లకు కొరియర్ చేస్తున్నా. నా కస్టమర్లే నా ప్రచారకర్తలుగా మార్కెట్ పెంచారు. గుర్తు చేసుకుంటే ఈ గెలుపు ఎంత ఆనందంగా ఉందో!

# ఈ క్లిప్స్‌తో చిటికెలో మీకు నచ్చిన రకంగా జడ వేసుకోండి!

జడ వేసుకోవడం వచ్చినా రాకపోయినా.. హెయిర్ ట్కస్టైల్ మాత్రం ఫ్యాషన్‌గా ఉండాలని కోరుకుంటారు చాలామంది. ఇష్టం కదా అని రకరకాల జడలు చిటికెలో వేసుకోవడం రావాలంటే కష్టమే. అందుకే అనుకున్నదే తడవుగా ఎవరి జడను వాళ్లే సరికొత్తగా అల్లుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి 'క్లోవర్ డక్‌బిల్ క్లిప్స్'. జడ వేసుకోవడం వచ్చినా రాకపోయినా.. హెయిర్ స్టైల్ మాత్రం ఫ్యాషన్‌గా ఉండాలని కోరుకుంటారు చాలామంది. ఇష్టం కదా అని రకరకాల జడలు చిటికెలో వేసుకోవడం రావాలంటే కష్టమే. అందుకే అనుకున్నదే తడవుగా ఎవరి జడను వాళ్లే సరికొత్తగా అల్లుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి 'క్లోవర్ డక్‌బిల్ క్లిప్స్'. ఒక పొడవైన క్లిప్‌లో మూడు, నాలుగు చిన్న క్లిప్పులు ఉంటాయి. పెద్ద క్లిప్పును జుట్టుకు పెట్టాక, పైన పాయలను తీసి మెలివేసి ఈ చిన్న క్లిప్పులలో పెట్టవచ్చు. జుట్టు ముందు భాగంలో ఈ తరహా క్లిప్‌తో ఓ పక్కగా జడ వేసుకుంటే, మరో క్లిప్ అందంగా కనిపించడంతో పాటు అందులోని పాయలు వెరైటీగా అనిపిస్తాయి. కొత్త రకం జడను తలపిస్తాయి. ఈ జడపిన్నును వెనకవైపు పెడితే ఫ్రెంచ్ ప్లెయిట్ తరహాలో జడ అల్లుకోవచ్చు. అలాగే చిన్న చిన్న జడలు అల్లి ఈ చిన్న క్లిప్పుల్లో అమర్చినా వెరైటీ తలకట్టు ఆవిష్కృతం అవుతుంది. ఇదే తరహాలో హెయిర్ బ్యాండ్లూ తయారవుతున్నాయి. అంటే సాధారణ హెయిర్ బ్యాండ్‌లాగే దీన్నీ పెట్టుకోవచ్చు. బ్యాండ్ పైన చుట్టూ చిన్న చిన్న క్లిప్పులు ఉంటాయి. ఈ 'క్లిప్ హెయిర్ బ్యాండ్' లోపల వెంట్రుకలను పాయలు చేసి పెడితే విభిన్నమైన లుక్ మన సొంతం అవుతుంది.



# కన్నవారు దూరమైన ఎల్‌జీబీటీ బిడ్డలెందరికో ఇప్పుడామె అమ్మ !

'నేను.. గే' అని కొడుకు చెబితే..'నువ్వు ఎవరైతేనేం.. నా బిడ్డవే' అంటూ ఆ తల్లి అండగా నిలిచింది. 'ఇక్కడ అవమానాలుంటాయ్. దేశం వదిలి వెళ్లిపో' అని తల్లి హెచ్చరిస్తే..'నా హక్కుల కోసం ఇక్కడే పోరాడతా' అన్నాడా కొడుకు. 'ఆ పోరాటానికి నేను మద్దతుగా నడుస్తా' అని మాటిచ్చింది తల్లి. ఇరుగు పొరుగు హేళన చేసినా, బంధుమిత్రులు అంగీకరించకున్నా తన బిడ్డను పై చదువులకు ప్రోత్సహించింది. ఆ అమ్మ పేరు ముకుంద మాల. కన్నవారు దూరమైన ఎల్‌జీబీటీ బిడ్డలెందరికో ఇప్పుడామే అమ్మ! ఆ తల్లి అంతరంగం..నేను ఒక బహుళజాతి కంపెనీలో ఉన్నత ఉద్యోగిని. చదువుకునే రోజుల్లో (విశాఖపట్నంలో) రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యురాలిని కూడా. హాస్పిటల్స్‌కు వెళ్లి రక్తం అవసరం ఉన్న పేషెంట్స్ గురించి జనానికి ఉత్తరాలు రాసేవాళ్లం. కుష్టు వ్యాధిగ్రస్తులకు ఆహారం అందించేవాళ్లం. ఆ తర్వాత, ఉద్యోగం చేస్తూనే సమాజానికి కొంత సమయం కేటాయించాను. నా వంతుగా హెచ్‌ఐవీ బాధిత పిల్లలకు పౌష్టికాహారం, మందులు ఇప్పించాను. స్కూల్ ఫీజులు కట్టాను. హోమ్స్‌లోని పిల్లలకు ఏ సమస్య వచ్చినా వాటిని తీర్చడా నికి నిర్వాహకులకు సాయపడ్డాను. ఆ పిల్లలు అందరిలా పెరగాలి. మంచి పౌరులు కావాలన్నది నా కోరిక. ఉద్యోగం కారణంగా ఏదైనా ఎన్జీవోలో పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకునే అవకాశం లేదు. నా అవసరం ఉన్న సంస్థలతో కలిసి ప్రయాణిస్తున్నాను.



**సమస్య కాదు.. సహజం**

ఓ రోజు మా అబ్బాయి తనే ముందుకొచ్చి. 'నేను గే' అని చెప్పాడు. అప్పుడు, నేను భయపడలేదు. ఏమవుతాడో అని ఆందోళన చెందలేదు. 'నువ్వు నా బిడ్డ. తప్పక నిన్ను సపోర్ట్ చేస్తాను' అని ధైర్యం చెప్పాను. ఇక్కడ అర్థం చేసుకునే జనం ఉండరు కాబట్టి దేశం వదిలి వెళ్లిపొమ్మన్నాను. 'లేదు. నా హక్కుల కోసం ఇక్కడే పోరాడతా' అన్నాడు. నా బిడ్డ పోరాటానికి నేను మద్దతుగా నడిచాను. 2012 నుంచి ఎల్‌జీబీటీ కమ్యూనిటీ నిర్వహించే ప్రతి 'ప్రైడ్ మార్చ్'లో మా బాబుతో కలిసి పాల్గొన్నాను.అప్పటి నుంచీ మా అబ్బాయిని సపోర్ట్ చేయడమే కాదు, తనలాంటి వాళ్లందరి కోసం పని చేయడం మొదలు పెట్టాను. ఎవరూ లైంగికతను ఎంచుకుని పుట్టరు. లైంగికత పుట్టుకంత సహజం. గేగా ఉండాలనుకోవడం తన ఇష్టం. తన ఆలోచనలను బలవంతంగా మార్చాలని నేను కనుక అనుకుని ఉంటే, వాడి జీవితం దారి తప్పేది. ఇదేమీ తప్పుకాదు. ప్రపంచం నెమ్మదిగా అర్థం చేసుకుంటున్నది. సమాజం లేకపోయినా బతకొచ్చేమో కానీ బిడ్డ లేకుండా బతకలేను. నేను లేకపోతే నా బిడ్డ బతకలేడు. అందుకే బిడ్డే నా మొదటి ప్రాధాన్యం. మా ఆయన నన్ను సపోర్ట్ చేశారు. కాబట్టే నా బిడ్డ చదువు ఆగిపోలేదు. ఎంబీబీఎస్ చదివి, మాస్టర్ ఆఫ్ సర్జన్ చేశాడు. ఇప్పుడు అమెరికాలో వైద్య శాస్త్రంలో పీహెచ్‌డీ చేస్తున్నాడు.

**సర్కారు భరోసా**

మారుతున్న సమాజానికి తగ్గట్టే ప్రభుత్వాల్లోనూ మార్పులు వస్తున్నాయి. చట్టాలు మారుతున్నాయి. స్వలింగ సంపర్కాన్ని నేరంగా పరిగణించే ఐపీసీ సెక్షన్ 377ను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. దీనిని రద్దు చేయడం లేదా సవరించడం మంచిదని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఎల్‌జీబీటీ చట్టం వచ్చాక స్త్రీ, శిశు సంక్షేమ శాఖ వాళ్లను కలిశాం. తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా ఉండటంతో.. ఆ శాఖ కమిషనర్ జనపనార బ్యాగుల తయారీలో శిక్షణ ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ట్రాన్స్ కమ్యూనిటీకి చెందిన వాళ్లకు భోజనంతో పాటు నెలకు రూ. 15,600 ఇచ్చి జూట్ బ్యాగుల తయారీలో శిక్షణ అందిస్తున్నారు. రెండో బ్యాచ్ శిక్షణ కొనసాగుతున్నది. 'తెలంగాణ స్టేట్ ట్రాన్స్‌జెండర్స్ వెల్ఫేర్ బోర్డ్'లో సభ్యురాలిగా ప్రభుత్వ దవాఖానాల్లో ట్రాన్స్‌జెండర్స్‌కు వైద్య సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాను. నా బిడ్డకు ఇంట్లో మద్దతు లభించడం వల్లే అమెరికా వెళ్లి పీహెచ్‌డీ చేస్తున్నాడు. అందరికీ ఇలాంటి భరోసా లభించాలి. అప్పుడే ప్రయోజకులవుతారు. ధైర్యంగా సమాజంలో బతుకుతారు. ఇప్పుడు,ఆ వైపుగానే నా ప్రయాణం.

**మార్పు కోసం పోరాటం**


ఏ తల్లికైనా కన్నబిడ్డల మీద ప్రేమ ఉంటుంది. కానీ గే, లెస్బియన్, ట్రాన్స్ జెండర్స్ తల్లి సమాజానికి భయపడుతుంది. బిడ్డల్నీ భయపెడుతుంది. తల్లిదండ్రుల మద్దతు దొరికితే.. ఆ పిల్లలకు మంచి భవిష్యత్ ఉంటుంది. జీవితంలో నిలదొక్కుకోగలరు. పిల్లలు తమ కోరిక ప్రకారం కాకుండా.. ఇంట్లో వాళ్ల ఇష్టప్రకారమే దుస్తులు వేసుకోవాల్సి వస్తున్నది. అలంకరణ చేసుకోవాల్సి వస్తున్నది. అవమానాలు, భయాల వల్ల ఇల్లు వదిలి పోతున్నారు. దీంతో చదువు ఆగిపోతుంది. ఉద్యోగం రాదు. జీవితంలో స్థిరపడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాళ్ల మనసెరిగిన దాన్ని కాబట్టే.. హెచ్‌ఐవీ బాధిత పిల్లలు, వృద్ధులు, అనాథలకు సాయపడినట్టే వీళ్లకూ అండగా నిలబడ్డాను. ఇల్లు విడిచిన వాళ్లకు కమ్యూనిటీ ద్వారా ఆశ్రయం కల్పిస్తున్నా. చదువుకోడానికి సాయం చేస్తున్నా. ఉద్యోగాలు ఇప్పిస్తున్నా. పదేండ్ల క్రితమే డిప్యూటీ మేనేజర్‌గా రిటైర్ అయ్యాను. దీంతో వీళ్ల కోసం ఎక్కువ సమయం కేటాయిస్తున్నాను. ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్య సహాయం చేస్తున్నాను. చదువుకుంటానంటే అందుకూ తగిన ఏర్పాట్లు చేస్తాను.

## యువతుల మనసు దోచుకుంటున్న ఫేస్ జువెలరీ..




ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత. ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత.నగుమోము చూడాలంటే కాలేజీ గేటు ముందు కాసేపు నిలబడితే చాలు. అదే నగమోము చూడాలంటే ఫ్యాషన్ దారుల్లో వెళ్లాల్సిందే. అప్పుడే, అటుగా నడిచే ఫ్యాషన్ ట్రెండ్ల గురించి తెలుస్తుంది. కొత్తదనం ఏమిటన్నది బ్లాక్ బోర్డు మీద చెప్పినంత చక్కగా బోధపడుతుంది. అందులోనూ సాఫ్ట్‌వేర్‌లా ఫ్యాషన్ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుందాయె! అందుకే, కాస్త ఫ్యాషన్ టేస్ట్ ఉన్నవాళ్లకు ఈ ఫేస్ జువెలరీ గురించి తెలిసే ఉంటుంది! సాధారణ డిజైన్లకు భిన్నంగా ఫంకీగా కనిపిస్తాయివి. జీన్స్, టీషర్ట్‌తో పాటు కుర్తీల మీదికీ నప్పుతాయి. ప్లాస్టిక్, సిరామిక్, క్లేలాంటి వాటితో పాటు బంగారం, వెండి తదితర ఖరీదైన లోహాలతోనూ ఈ జువెలరీ తయారు చేస్తున్నారు. రెండు వైపులా ఒకే రకమైన అమ్మాయి మోముతో వచ్చేవి కొన్నయితే, రాజు-రాణి, అబ్బాయి-అమ్మాయి%ॅ% ఇలా రెండు చెవులకూ వేరు వేరు ముఖాలతో తయారవుతున్నవి కొన్ని. నల్లపూసల్లోనూ, సన్నని చెయిన్లకు వేసుకునేలానూ ఈ లాకెట్లు రూపొందిస్తున్నారు.

# శ్రీసాయినాథుని మార్గనిర్దేశనం



సబ్‌కా మాలిక్ ఏక్.. అంటే అందరి ప్రభువు ఒక్కరే అని గొప్ప సిద్ధాంతం ప్రబోధించారు షిరిడీ సాయిబాబా. ఆయన్ని పూజించడానికి%ొూ%ఎలాంటి నియమాలు అవసరంలేదు. నిర్మలమైన మనస్సుతో పూజించినవారిని కరుణిస్తానని ఆయనే స్వయంగా చెప్పారు. సాయిబాబాను గురువు, సాధువు, ఫకీరు అని ప్రియంగా పిలుచుకుంటారు భక్తులు. కుల, మతాలకతీతంగా అందరూ సమానులు అని ప్రబో ధించారు సాయినాథుడు. అందుకే ఆయన్ను ము స్లింలు, హిందువులు పూజిస్తారు. మసీదులో నివ సించిన సాయినాథుడు గుడిలో సమాధి అవడమే అందుకు నిదర్శనం.సాయినాథుడు గోధుమలను విసిరి ఆ పిండిని ఊరి పొలిమేరల్లో జల్లించి ఊరి నుంచి కలరా వ్యాధి ని తరిమివేసారు. నీటితో దీపాలు వెలిగించారు. భక్తు ల పాపకర్మలను తానే స్వయంగా కడిగేసేవారు. తన ను ఆశ్రయించిన భక్తులను ఎల్లవేళలా కాపాడే వారు. కోర్కెలు తీర్చేవారు. తన చెంతకు వచ్చినవారికి వారి కి ఇష్టమైన దేవుడి రూపంలో కనిపించేవారు. ఇలా ఎన్నో%ొూ% ఎన్నెన్నో మహిమలను చూపేవారు. అయి నా కూడా సద్గురు సాయి తాను దైవం అని ఎప్పుడూ ఎక్కడా చెప్పలేదు. తనను దైవంగా కొలిచే భక్తులతో ఆయన ఎప్పుడూ తాను దైవాన్ని కాదని, తనను కేవ లం గురువుగానే భావించాలని చెప్పేవారు. ఈ జగ త్తులో దైవానికి మించినది ఏదీ లేదని భక్తులకు బోధించేవారు సాయినాథులు. అయినా ఆయనతో కలిసి జీవించినవారు సాయిబాబా సాక్షాత్తు దైవ స్వరూపులని, ఆయన సద్గురువు మాత్రమేకాదని ఆయన లీలలు సాక్షాత్తు చూశామని విశ్వసించారు.అంతేకాదు భగవంతుడిని ఏవిధంగా ఆరాధిం చాలి. భగవంతుడి పట్ల వినయ విధేయులుగా ఎలా ఉండాలో తానే స్వయంగా ఆచరించి భక్తులకు మార్గ నిర్దేశం చేశారు సాయిబాబా. సాయిబాబా తన భక్తుల కు రెండు నియమాలు తప్పకుండా పాటించాలని ఎప్పుడూ చెబుతూ ఉండేవారు. అవి శ్రద్ధ- సబూరి. ఈ రెండు లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవరుచుకో వాలని సూచించా రు. శ్రద్ధ అంటే విశ్వాసం, భక్తి, దీక్ష అని, సబూరి అంటే ఓర్పు, సాధన అని సందేశమి చ్చారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా శ్రద్ధ, సబూ రి వుంటే వాటిని పరిష్కరించుకోగలుగుతారని చెప్పే వారు. భగవంతుడు సృష్టించిన జీవరాశులన్నీ సమానమే అని చెప్పడానికి, ప్రతి దానిలో తాను ఉన్నానని చాటి చెప్పడానికి భక్తులకు ఎన్నో నిదర్శనా లు చూపించేవారు. ఏదో అవినాభావ సంబంధం ఉంటేనే ఒకర్ని ఒకరు కలుసుకుంటారు. ప్రత్యక్ష లే దా పరోక్ష సంబంధం లేకుంటే ఒకరి దగ్గరకు ఇంకొక రు రారు. కనుక అలా వచ్చిన వ్యక్తులు లేదా జంతువు లు కానీ మీ వద్దకు వస్తే నిర్దాక్షిణ్యంగా వాటిని తరిమి వేయకండి. మన వద్దకు వచ్చినవారిని ప్రేమతో ఆద రించాలి. జంతువులు అయినా అంతే. తోటి వ్యక్తుల ను, జంతుజాలాన్ని ఆదరించడం వల్ల మన సంపద లు ఏమీ కరిగిపోవు. దాహార్తితో వచ్చినవారికి తాగ డానికి నీళ్లు ఇచ్చి దాహం తీర్చాలి. ఆకలితో ఉన్నవా రికి కడుపునిండా అన్నం పెట్టాలి. కట్టుకోడానికి బట్ట లు లేక బాధపడేవారికి దుస్తులు ఇచ్చి ఆదుకో. అవస రమైనవారికి నీ ఇంటి వసారాలో విశ్రాంతి తీసుకో మని చెప్పు. ఇలా మానవ సేవ చేస్తే మాధవ సేవ చేసినట్లే. భగవంతుడు సంతోషిస్తాడు. అప్పుడు ను వ్వు భగవంతుడికి దగ్గర అయినట్లే. ఇలా సాయినా థుని బోధనలు ఎంతో ప్రబోధాత్మకంగా ఉంటాయి.

# నారద ముని సంతానం



ఆబాల గోపాలానికీ తెలిసిన మునిపుంగవుడు నారదుడు. ఎల్లవేళలా నారాయణ నారాయణ అనే మంత్రం జపిస్తూ లోకాలన్నీ తిరుగుతాడు. సనాతన ధర్మ సంప్రదాయంలో మనిషి. మనీషిగా, మహాత్ము డుగా ఉన్నతిని అందుకొని ముముక్షువుగా పరమప దంచేరి మహర్షిగా దైవత్వాన్ని పొందుతాడు. ఆజన్మ బ్రహ్మచారి అయిన నారదుడు బ్రహ్మదేవుని మానస పుత్రుడు. విష్ణు భక్తుడు. పరమశివుని ప్రియశిష్యుడు. పధ్నాలుగు లోకాలను ఇచ్ఛామాత్రంగా చుట్టిరాగల బ్రహ్మర్షి. ఆధ్యాత్మిక సాధనలో ఆయనకు ఆయనే సాటి. ఎలాంటి సంసార సంబంధమైన సమస్యలు లేకుండా ఎంతో హాయిగా తిరిగే ఆయనకు ఓ రోజు విచిత్రమైన కోరిక కలిగింది. భూలోకంలో భవసాగరా న్ని దర్శించాలన్న ఆసక్తి కలిగి విష్ణుమూర్తి దగ్గరకు వెళ్ళాడు. సంసారం మాయ అంటారు కదా! అదేంటో తెలుసుకోవాలని ఉందని తన కోరికను విష్ణుమూర్తికి తెలియజేస్తాడు. భూలోకంలో ఒక కొలను (కాకినాడ దగ్గర, సర్పవరం భావనారాయణ గుడి ఎదురుగా వున్న తటాకము) చూపించి అందులో స్నా నం చేసి రమ్మంటాడు మహావిష్ణు. సరేనంటూ వెంటనే వెళ్ళి అందులో దిగి స్నానం చేసి వచ్చేసరికి, నారదుడు ఒక స్త్రీగా మారి, పూర్వజన్మ జ్ఞానాన్ని కోల్పోతాడు. అంతలో అటుగా వచ్చిన ఒక రాజు, స్త్రీ రూపంలో వున్న నారదుడిని చూసి మోహం చి ఆమెను వివాహము చేసుకుంటాడు. సంసార బం ధాల్లో చిక్కుకుంటాడు. వీరికి 60 మంది సంతానం కలుగుతా రు. కొన్నేళ్ళ తరువాత శత్రువులతో జరిగిన యుద్ధములో, రాజు తన 60 మంది పుత్రులతో సహా మరణిస్తారు. స్త్రీ రూపంలో వున్న నారదుడు అంతు లేని దు:ఖానికి గురవుతాడు.

## అధికమాసం అంటే..

మరి కొద్ది రోజులలో ఆషాఢమాసం ముగుస్తోంది. అనంతరం లక్ష్మీప్రదమైన శ్రావణమాసం ప్రవేశిస్తుంది. ఈసారి రెండు శ్రావణమాసాలు రాబోతున్నాయి.

వాటిలో మొదటిది అధికమాసం (ఈ నెల 18 నుంచి)ఇంతకీ 'అధికమాసం' అంటే ఏమిటి? అధిక శ్రావణంలో శుభకార్యాలు చేయవచ్చా? ఇలా ఎన్నో ప్రశ్నలు సహజంగానే ఎదురవుతాయి.జ్యోతిష శాస్త్ర ప్రకారం కాలగణన సూర్య, చంద్రుల ఆధారంగా జరుగుతుంది. సూర్యుణ్ణి ఆధారంగా తీసుకొని లెక్కకట్టే కాలమానాన్ని 'సౌరమానం' అనీ, చంద్రుణ్ణి ఆధారంగా తీసుకొనే సంవతర గణనాన్ని 'చాంద్రమానం' అనీ అంటారు.చాంద్రమానంలో నెల అంటే 29.53 రోజులు. దీని ప్రకారం చాంద్రమానంలో ఏడాదికి 354 రోజులు.సౌరమానంలో ఏడాదికి 365 రోజులు. అంటే సౌరమానానికీ, చాంద్రమానానికీ మధ్య ఏడాదిలో 11 రోజుల తేడా ఏర్పడుతోంది.ఈ వ్యత్యాసాన్ని సరి చెయ్యడానికి 32 నెలలకు ఒకసారి ఒక మాసాన్ని అధికంగా జోడిస్తారు. దానినే 'అధికమాసం' అంటారు.

అధికమాసంలో ఏం చెయ్యాలి?అధికమాసాలలో శుభకార్యాలను ఆచరించడం నిషిద్ధమని శాస్త్రాలు తెలియజేశాయి

# శ్రీ వేంకటేశ్వర దివ్య చరిత్ర..1

ఒకనాడు శౌనకాది మునిపుంగవులు సూతుల వారిని సకల ఇష్టార్థ సిద్ధి ప్రదంబగు పుణ్యస్థలం బేదియయి యున్నది?

శ్రీమన్నారాయణుడు భూలోకమునకు మానవుల పూజల బొందుటకు భూతలమునకు విచ్చేయుట, దానికి సంబంధించిన కథలను మాకు చెప్పవలసినది అని ప్రార్థించిరి.

అంతట సూతులవారు %--% మునులారా!

భూలోకము మొత్తము మీద శ్రీవేంకటాచలము శ్రేష్ఠతరమయిన పుణ్యస్థలము, అందు శ్రీమహావిష్ణువు వేంకటేశ్వరుడై కలియుగమున దైవమై భక్తుల కోరికలీడేర్చుచుండును

తన భక్తుల కోరికలను తీర్చుటయందు శ్రీవేంకటేశ్వరుని ముందు సర్వదైవములున్నూ తీసికట్టుగానేయుందురు.

అనగా విని శౌనకాదులు మహానుభావా

ఆ మహావిష్ణువు శ్రీ వేంకటేశ్వరుడైన విధము,

ఆ శ్రీ వేంకటేశ్వరునికి చెందిన అనేకానేక లీలలను, మాకు తెలియజెప్పి, పుణ్యము కట్టుకొనుమనీ, తమ్ము మహానంద భరితులుగా నొనర్చవలసినదనిన్నీ కోరిరి.

అంతట సూతులవారు మునీశ్వరులారా! నేను ఆ మహిమాన్వితుని వేంకటేశ్వరుని లీలలు చెప్పుట కెంతటివాడను,

కాని మీరు ఆసక్తితో భక్తిశ్రద్ధలతో వినకోరెదరని నేను భావించి శ్రీ వేంకటేశ్వరునకు చెందిన యేవియో కొన్ని లీలలను చెప్పగలవాడను అని తన సహజ వినయమును ప్రకటించుకొని హృదయము గురువైన వేదవ్యాసుని తలపోసెను.

అట్లు వేదవ్యాసుని తలచుకొనుట వలన సూతులవారికి తాను శౌనకాదులకు చెప్పబోవు కథా విశేషములు అన్నియు కళ్ళకు కట్టినట్లు అవగతమయ్యెను. అనంతరము శౌనకాది మహర్షులతో యిట్లు చెప్పసాగినారు.

మునులారా! నారదుడు మహాభక్తుడు. అతడు మఱి యెవరోకాడు. సాక్షాత్తూ బ్రహ్మదేవుని కుమారుడే, భగవద్భక్తులను అభిమానించు నారదుడు సజ్జనుల పాలిట కామధేనువుగ నుండి గర్వముతో పెటపెటలాడువారిని ఒక చూపు చూసి గర్వపు కోరలనుతీసి వినోదించు స్వభావము కలవాడు.

నిరంతరము శ్రీమన్నారాయణుని నామస్మరణతో పరవశుడై గానము చేయుచూ యెచ్చట నాటంక మనునది లేకయే త్రిలోకములలో సంచరించు నారదుని మహిమ నారాయణునకు తెలియును.

నారాయణుని లీలలు నారదునకు తెలియవలసినంతగా తెలియును.

ఒకనాడు తన జనకుడగు బ్రహ్మదేవుని సందర్శించుటకై సత్యలోకమునకు ప్రయాణమయి వెడలినాడు.

పద్మాసనమున నాలుగు మోములతో చక్కగ కూర్చునియున్నాడు బ్రహ్మ, ఆయన భార్య అందాల రాశి, చదువుల తల్లియయిన సరస్వతీదేవి వీణ పై సామగానము చేస్తూ భర్తచెంత కూర్చొని యున్నది.

ఇంద్రుడు మున్నగు దిక్పాలకులు, సూర్యుడు మున్నగు కాంతులీను గ్రహములూ, అనేక మంది మునులు, ముఖ్యముగా సప్తఋషులు, అప్పటికే ఆ సభలో తమ అర్హమైన ఆసనముల నలంకరించియుండిరి.

అటువంటి మహాసభకు నారద మునీంద్రుడు విచ్చేసి వినయ పూర్వకంగా బ్రహ్మ, సరస్వతులకు నమస్కరించాడు. వారు నారదునను గ్రహించి దీవించినారు.

నారదుడు ఆ సభకు వచ్చుట సభాసదులకాసక్తికరముగా నుండెను. కారణము నారదుడు త్రిలోక సంచారి కదా. అతడు దేవతల వద్దకు వెడలును, రాక్షసుల వద్దకు వెడలును ఆయన ఎక్కడకు వెడలినను అడ్డు ఆపులుండవు కదా!

అందువలన అచ్చటి విశేషము లిచ్చటను, ఇచ్చటి విశేషము లచ్చటను ముచ్చటించుట ఆయన కుండనే యున్నది.

అందువలననే నారదాగమనం ఆనందకరమగుట బ్రహ్మదేవుడు తనయుని ఉచితాసనమలంకరింపజేసి యిట్లనెను

కుమారా! నారదా! నీవు మహాభక్తులలో ఒకడవు. లోకోపకార కార్యక్రమములు నిర్వహించుటయందు నీ ఆసక్తి, శక్తి నాకు తెలియనివి కావు.

నీచే నాకొక మహాకార్యము జరుగుదగియున్నది. అందువలన నీ వర్హుడవని నేననుకొందును. ఇంతకు అది ఏమన...

మానవులందరూ దైవభక్తియనునది దానంతయులేక నాస్తిక భావములతో నజ్ఞానాంధ కారమున కొట్టుమిట్టాడుచున్నారు. మూర□భావములు కలిగి, ఆ మనుష్యులు బరితెగించి యిష్టము వచ్చినట్లు చేయరాని పాపము లెన్నియో చేస్తూ యున్నారు.

తల్లితండ్రుల మాటలు పిల్లలు వినుట లేదు. భర్తల మాటలకు భార్యలు విలువనిచ్చుట లేదు. పెద్దవారిని గౌరవించుట, గురువుల పట్ల భక్తి కలిగియుండుట యివి భూలోకమున నీ కలియుగమున నల్లపూసలగుచున్నవి.

ఇవి అన్నియు మానవులందు పొడజూపుటకు కారణము యీ సర్వలోకము లకూ సర్వగ్రహ నక్షత్రాదులకు మొత్తము మీద సర్వ ప్రకృతి సృష్టికి కారకుడైన దైవము యొక్క చింతన లేకపోవుటయే.

పైగా యీ కలియుగమందు శ్రీమహావిష్ణువుయొక్క అవతారము లేకపోయెను. కనుక, నారదా! ఇంతకూ నేను చెప్పబోవునదీ, నీవు చేయవలసినదీ యేమనగా నీ యొక్క నేర్పు చూపించి, యోచించి యెట్లయిననూ శ్రీమహావిష్ణువు భూలోకమున అవతరించునట్లు చేయవలెను.

దానివలన మానవ కళ్యాణమగును. మరల భూలోకవాసులందు ఆస్తికత్వము ప్రబలుటకు వీలుండును అనెను.

సభలో గల ఇంద్రాదులకు బ్రహ్మదేవుని ఆనందమును రేకెత్తించినది. జనకుని మాటలను శ్రద్ధగా విని, నారదుడు తానా పనిని చేయబూనుట లోకోపకారమని భావించి చేయుటకు నిశ్చయించుకొని మరల తండ్రికి నమస్కరించి శెలవు గైకొని వీడి వెడలినాడు.

కశ్యపాది మహర్షులు గంగానది ఒడ్డున కలియుగ రక్షణార్థం క్రతువు చేయ నిర్ణయించారు.

యజ్ఞం ఆరంభించే సమయానికి నారదుడు అక్కడకు వచ్చి, అక్కడ ఉన్న కశ్యప, ఆత్రేయ, మార్కండేయ, గౌతమాది మహర్షులను చూసి, ఆ మహర్షులను

క్రతువు దేనికొరకు చేస్తున్నారు,

యాగఫలాన్ని స్వీకరించి కలియుగాన్ని సంరక్షించే వారు ఎవరు అని ప్రశ్నను వదలి నారదుడు వెడలిపోగా వారలు చర్చించుకొనసాగిరి.

కొందరు మునులు "బ్రహ్మ గొప్పవాడని కొందరు "కాదు విష్ణువే గొప్పవా"డనిరి. మరికొందరు 'కాదు' శంకరుడు గొప్పవాడనిరి.

తుదకు ఆయన గొప్పవారు, ఈయన గొప్పవారని అనుట నుండి ఈయన తక్కువవారు ఆయన తక్కువవారని అనుటవరకు దిగినది. చిలికి చిలికి గాలివాన అయినది.

వాదోపవాదములు పెచ్చు పెరిగినవి. ఇవి వినిన కొందరు పెద్దలు "ఋషులారా! న్యాయా న్యాయములు, ధర్మసూక్ష్మములు, నీతి సూత్రములు ప్రకటించు అర్హత గలిగిన మీరు ఈ విధముగ తర్జన భర్జనలతో పరస్పర నిందలతో అసలు పని మరచుట న్యాయమా? నారదుడు విజ్ఞాన సంపన్నుడు, ఆయన మనకు చాలా ముఖ్యమైన ఒక సమస్యను గుర్తుకు తెచ్చి వెడలినాడు.

మనము కార్యశూరులమయి సమస్యను పరిష్కరించు మార్గమును కనుగొనవలెనే కాని వ్యర్థ వాదోపవాదములు కిది తగిన కాలము కాదు గదా అనిరి.

"సత్త్వగుణము, రజోగుణము, తమోగుణము అను త్రిగుణములందున సత్త్వగుణమే మహోన్నతము కదా! అందువలన త్రిమూర్తులలో సత్త్వ గుణ ప్రధానుడెవ్వరో గ్రహించుట శ్రేయస్కరము.

మునులారా! మీ యందరి యందును త్రిమూర్తులను పరీక్షింపగల సమర్థుడెవ్వరో యాతనిని ఎంపిక చేసి పంపుడు, అందువలన మన సందేహము తీరుట జరుగును" అని కూడ ప్రవచించిరి.

మునులు దాని కంగీకరించినారు. కాని అది కత్తి పై సాము వంటిది అని వారికి తెలియకపోలేదు.

సరే ఎవ్వరిని పంపిన బాగుండునని బాగుగా యోచించసాగిరి మునీశ్వరులు, అంతలో కొంతమంది మన మునులలో ఘనుడగువాడు ఒక్క భృగువు మాత్రమే, అతడు మహా తపస్సును చేసి శక్తిని సంపాదించినవాడు.

ఆయన మాత్రమే ఈ మహా కార్యమును నిర్వహించుటకు సమర్థుడు అని వారు పలికినారు

ఇది అంతయు శ్రద్ధతో ఆలకించు చున్న మునులందరూ మహానుభావ అటువంటి మహోన్నత వ్యక్తి ,విష్ణుస్వరూపుడైన భృగు మహర్షి చరిత్రను మాకు తెలియజేయ వలసినదిగా కోరినారు

దానికి సూతమహర్షి చిరు మందహాసముతో ఆ వృత్తాంత మంతయు తెలియజేయుటకు సంకల్పించినారు


శ్రీనివాస గోవిందా,

శ్రీ వేంకటేశా గోవిందా,

భక్తవత్సల గోవిందా, భాగవతప్రియా గోవిందా

గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా, గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా.

# హనుమంతుడి పుత్రుడు మకరధ్వజుడు!





వాయుదేవుడి వరంతో అంజనాదేవి, కేసరిలకు జన్మించిన ఆంజనేయస్వామి సాక్షాత్తు పరమశివుని అవతారుడు. ప్రధానంగా రామా యణంలో శ్రీరాముని భక్తుడిగా పేరుగాంచాడు. ఇతర కొన్ని పురాణాలు, ఉపనిషత్తుల ప్రకారం ఆంజనేయస్వామికి భార్య సువర్చలాదేవి వున్న ట్టే ఆయనకు ఒక కొడుకు ఉన్నాడు. కానీ ఈ విష యం చాలామందికి తెలియదు. ఆంజనేయస్వా మి కొడుకు ఎవరు? అతని జన్మ రహస్యం%ొూ% ఆం జనేయస్వామి ఆయన కొడుకును గుర్తించిన వి ధానం అన్నీ అద్భుతంగా జరిగిన సంఘటనలే.


రామాయణ కథ ప్రకారం సీతాదేవిని వెతక డానికి ఆంజనేయస్వామి లంకకు వెళతాడు. సీతాదేవిని అప్పగించమని ఆంజనేయస్వామి చేసిన హితబోధ రావణాసురుడికి నచ్చదు. అత ను సైన్యాన్ని పిలిచి ఆంజనేయుడి తోకకు నిప్పం టించమంటాడు. ఆంజనేయస్వామి నిప్పంటిం చిన తోకతో లంకంతా అంటించాడు. చివరకు లంక నుంచి తిరిగి రాములవారి చెంతకు వెళు తూ సముద్రంలో మునిగి తోకకున్న మంటను ఆర్పుకుని సేదతీరాడు. ఆంజనేయస్వామి సము ద్రంలో మునిగినప్పుడు ఆయన శరీరం నుంచి వెలువడిన ఒక స్వేదబిందువు జలకన్య నోటిలోకి ప్రవేశించడంతో ఆమె గర్భం దాలుస్తుంది. ఈ విషయం గ్రహించిన హనుమంతుడు సముద్రం నుండి బయటకు వెళ్ళిపోతాడు.

కొన్నిరోజుల తరువాత పాతాళరాజు మైరా వణుడి భటుల వలలో ఆ జలకన్య చిక్కుతుంది. మైరావణుడికి ఆహారంగా ఆ జలకన్యను భటులు రాజుదగ్గరకు తీసుకువెళతారు. ఈ క్రమంలోనే జలకన్య పొట్టకోసినప్పుడు ఆమె గర్భంలో ఓ వింత శిశువు కనిపిస్తాడు. ఆ శిశువు శరీరం సగ భాగం కోతిని సగభాగం చేపను పోలి ఉంటుంది. ఈవిధంగా రెండు రూపాలు కలిగి ఉన్నటువం టి ఆ జీవికి మకరధ్వజుడు అని నామకరణం చేశారు. మైరావణుడు అతన్ని ద్వారపాలకుడిగా నియమించాడు. మకరధ్వజుడు సాహసోపేత మైన యుద్ధవీరుడు.


రావణాసురుడు రాముడితో యుద్ధంచేసే సమయంలో రామలక్ష్మణులను బంధించి మైరా వణుడి కోటలో బంధించాడు. ఈ విషయం తెలు సుకున్న ఆంజనేయుడు రామలక్ష్మణులను విడి పించడానికి మైరావణపురానికి వెళతాడు. అక్క డ మకరధ్వజునితో హనుమంతుడు తలపడాల్సి న పరిస్థితి తలెత్తుతుంది. ఈ క్రమంలోనే మకర ధ్వజుని బలపరాక్రమాలను చూసి ఆంజనేయ స్వామి విస్మయానికి లోనై నీవు ఎవరి పుత్రుడవు ? అని అడుగుతాడు. మకరధ్వజుడు తాను హను మంతుడు పుత్రుడినని చెప్పగా ఆశ్చర్యపోయిన ఆంజనేయస్వామి తాను బ్రహ్మచారని చెప్తాడు. జరిగిన సంఘటనలన్నిటినీ కళ్లు మూసుకుని తన మనోనేత్రంతో హనుమంతుడు గుర్తుచేసుకు న్నాడు. అప్పుడే అతడికి తన స్వేద బిందువు జల కన్య నోటిలోకి పోవడం ద్వారా మకరధ్వజుడు జన్మించాడని భావించి, అతనిని ఆలింగనం చేసు కొని పరవశించిపోతాడు. మైరావణుని సంహా రించి రామలక్ష్మణులను విడిపిస్తాడు. మకరధ్వ జుడుని పాతాళానికి అధిపతిని చేసి రామలక్ష్మణు లను తీసుకుని వెళ్ళిపోతా డు ఆంజనే యస్వామి.

## శారీరక అవసరాలు మధ్య నలిగిపోతున్న

# ఆధునిక స్త్రీ కథ నాతి చరామి



స్త్రీ జీవితాలను, జీవన అనుభవాలను, అవసరాలను ప్రధాన అంశాలుగా తీసుకుని ఎన్నో సినిమాలు వచ్చాయి. కాని మన దేశంలో స్త్రీ శారీరిక అవసరాలను కండిషనింగ్ చేస్తున్న సమాజం గురించి సినిమా ద్వారా చర్చించడానికి ఆసక్తి చూపిన దర్శకులు చాలా కొద్దిమందే. కారణం, ఇది చాలా సున్నితమైన విషయం అవడం. ఈ విషయంపై స్త్రీ ఆలోచనలను నిజాయితీగా వ్యక్తీకరించేటప్పుడు ఏ మాత్రం చిన్న తప్పు జరిగినా ఆ పాత్ర ద్వారా స్త్రీ వ్యక్తిత్వమే మారిపోయి ఆమె కేవలం సెక్స్ మానియాక్‌గా ప్రేక్షకుల దృష్టిలో నిలిచిపోతుంది. కొన్ని సినిమాలు ఈ విషయాన్ని ప్రస్తావించినా, ఆ పాత్రలు ప్రేక్షకుల సానుభూతిని, అభిమానాన్ని సమాన స్థాయిలో సంపాదించలేకపోయాయి. సెక్స్ అనే విషయం పట్ల ముఖ్యంగా స్త్రీకి సంబంధించినప్పుడు అది ఒక అవసరంగా కాక బాధ్యతగా మాత్రమే అంగీకరించే సంస్కృతి మన సమాజంలో నాటుకుపోయింది. ఇదే సమాజం పురుషుని విషయంలో సెక్స్ ఒక అత్యవసరమైన విషయంగా అంగీకరిస్తుంది. అందుకే భార్య చనిపోయిన భర్తకు వెంటనే మరో వివాహం చేసుకునే అవకాశం కల్పించింది. భార్య సంసార సుఖానికి పనికి రాకపోతే ఆ భర్తకు మరో వివాహం చేసుకునే వెసలుబాటుని ఈ సమాజం ఇచ్చింది. వేశ్యా వ్యవస్థను ఈ విషయంగానే సమాజం బతికించుకుంటూ వస్తుంది. పురుషుని జీవితంలో సెక్స్‌ను ఓ అతి పెద్ద అవసరంగా, సహజమైన ప్రక్రియగా భావించే సమాజం, అదే శారీరిక సుఖాన్ని స్త్రీ విషయానికి వస్తే ఓ భాధ్యతగా, నైతికతకు చిహ్నంగా ఉంచి ఆమెపై ఎన్నో అంక్షలను విధించింది. నైతికత అనే విషయాన్ని కాసేపు ప్రక్కన పెట్టి స్త్రీ విషయంలో కూడా ఇదే ఉదార భావాన్ని చూపే పరిస్థితులు సమాజంలో లేకపోవడం వెనుక ఉన్న రాజకీయం గురించి మాట్లాడుకోవలసిన అవసరం ఇప్పటికన్నా ఉంది. ఈ సంభాషణను ప్రస్తావించకుండా జెండర్ సెన్సిటివిటి గురించి పూర్తిగా చర్చించలేం. ఇది నిజంగా చాలా సున్నితంగానూ లోతుగాను చర్చించవలసిన విషయం. ఇది విచ్చలవడితనాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో చేయవలసిన చర్చ కాదు. స్త్రీ పరంగా ఎన్నో మానసిక సమస్యలు, రోగాలు, స్త్రీ స్వభావాలలోని మార్పుల గురించి అర్థం చేసుకుని కొన్ని సంస్కరణలు దిశగా సమాజాన్ని నడిపించడానికి జరపవలసిన చర్చ. అప్పటికీ అణచబడిన శారీరిక అవసరాలు స్త్రీ మెదళ్ళపై పని చేసే విధానం, వారిలో ఎన్ని మానసిక రుగ్మతలకు కారణమవుతుందో ఫ్రాయిడ్ లాంటి మానసిక విశ్లేషకులు చెప్పే ప్రయత్నం చేసారు. చలం లాంటి రచయితలు తెలుగులో ఈ విషయం పై పెద్ద చర్చలనే లేవనెత్తారు. అయినా ఇటువంటి విషయాలపై గంభీరమైన చర్చలు మన సమాజంలో ఎప్పుడూ జరగవు. స్త్రీ శారీరక అవసరాలు, కోరికల విష యానికి వస్తే చాలా అసహ్యంగానూ, చులకనగానూ స్త్రీలను ప్రస్తావించే పురుషులే అధికం. ముఖ్యం గా ఈ విషయంగా స్త్రీని ఉప యోగిం చుకునే పరిస్థితులే సమాజంలో ఎక్కువగా ఉన్నాయి. కాని స్త్రీ అవసరాల పట్ల ఓ పాజిటీవ్ దృక్పధంతో చర్చ జరపాలనే ఉద్దేశంతో చాలా బోల్డ్ గానూ సున్నితంగానూ ఎక్కడా స్త్రీ వ్యక్తిత్వాన్ని కించ పరచకుండా, ఆమెను చులకన చేయకుండా కన్నడ భాషలో వచ్చిన సినిమా "నాతిచరామి"2018 లో వచ్చిన ఈ సినిమాకు దర్శకత్వం వహించింది మన్సోరే. శృతి హరిరన్, సంచారి విజరు, శరణ్య, ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమాకు ఐదు జాతీయ పురస్కారాలు లభిం చాయి. గౌరీ అనే ఓ స్త్రీ భర్త ఆక్సిడేంట్ లో మరణిస్తాడు. ప్రేమించి వివాహం చేసుకున్న భర్త మరణం ఆమెను కృంగదీస్తుంది. ఆ భర్త జ్ఞాపకాలను ఆమె దూరం చేసుకోలేకపోతుంది. అతనికి సంబంధించిన ప్రతి చిన్న వస్తువును కూడా తన ఇంట్లో అదేస్థానంలో ఉంచి అతనున్న ట్టుగానే జీవిస్తూ ఉంటుంది. ప్రతి రోజూ అతని కిష్టమైన పూలను అతని ఫోటో దగ్గర పెట్టడం ఏ సందర్భంలోనూ ఆమె మరచిపోదు. అతని స్థానంలో మరెవ్వరినీ దగ్గరకు రానివ్వలేకపోతుంది. పోయిన భర్తపై ఆమె చూపే ఈ శ్రద్ధ వల్ల ఆమె జీవితంలో ముందుకు సాగలేకపోతుందని శ్రేయోభిలాషులు ఆమె గురించి అనుకుంటూ ఉంటారు. గౌరి తల్లిదండ్రులు ఆమెకు మళ్ళీ వివాహం చేయాలనుకుం టారు. కాని ఆమెను వివాహం చేసుకోవాలనుకునే బంధువు ఆమె ఆర్ధిక స్టేటస్‌ను, ఉద్యోగాన్ని కోరుకుంటున్నాడని, గౌరికి అర్థం అవుతుంది. అందుకే తాను వివాహం చేసుకోనని తల్లిదండ్రులతో చెబుతుంది. రెండో వివాహం విషయంలో స్త్రీ కుండే ఆప్షన్స్ ఎంత తక్కువో ఆమెకు తెలుసు. ఓ ఉన్నతమైన ఉద్యోగంలో ఉంటూ, అదే స్థాయి జీవితాన్ని, ఆలోచనలను పంచుకోగల వ్యక్తి స్త్రీకి రెండో భర్తగా రావడం సాధారణంగా చాలా మంది స్త్రీల జీవితాలలో జరగదు. వివాహం అనే బంధం కోసం తనకే మాత్రం సరిపోని వ్యక్తితో జీవించడానికి గౌరి సిద్దపడదు. ఇక ఆమె ఉద్యోగం చేసే చోట ఆమె ఒంటరితనాన్ని ఉపయోగిం చుకుని ఆమెకు శారీరికంగా దగ్గరవ్వాలని చూసే వ్యక్తులు చాలా మంది ఉంటారు. తననో శరీరంగా మాత్రమే చూడాలనుకునే ఆ మగవారికి ఎదురు తిరిగి వారిలోని ద్వంద్వ బుద్ధిని బైటపెట్టి వారికి బుద్ధి చెపుతుంది గౌరి.



కాని ఆమె శరీరం తోడు కోరుకుంటూ ఉంటుంది. శరీరం కోరే కోరికల కారణంగా చాలా అలజడికి ఆమె గురవుతూ ఉంటుంది. తల్లిదండ్రులు చూపే వారిని వారి స్వార్ధాన్ని గ్రహిస్తూ పెండ్లి చేసుకుని జీవితంలోని ఆహ్వానించడానికి ఆమె సిద్ధంగా ఉండదు. అలా అని తన శరీరాన్ని ఆకలితో చూసే వ్యక్తులకు లొంగిపోవ డానికి ఆమె ఇష్టపడదు. కాని ఆమె శరీరం ఓ తోడు కోసం కలవరిస్తూ ఉంటుంది. ఈ బాధ తప్పించుకోవడానికి ఆమె స్నేహితులు ఆమెకో డేటింగ్ యాప్ చూపించి, దాని ద్వారా తన బాధ తీర్చుకొమ్మని చెబుతారు. గౌరి ఓ వ్యక్తిని ఆన్‌లైన్‌లో ఈ యాప్ ద్వారా పరిచయం చేసుకుని అతన్ని ఇంటికి ఆహ్వానిస్తుంది కూడా. కాని అలా వచ్చిన అతను గౌరి జీవిస్తున్న విధానాన్ని గమనించి ఆమె భర్తను ఇంతగా తన స్మృతులలో ఉంచుకుని మరో వ్యక్తిని కోరుకోవడం వెనుక సెక్స్ కన్నా మించిన మరో అవసరం ఉందని, తాను ఆమెకు ఆ కాసేపు కూడా భర్తగా మారలేనని చెప్పి వెళ్ళిపోతాడు. శారీరిక కోరకలని నియంత్రించుకోలేని తన అశక్తత, భర్తను మరచిపోవడానికి ఇష్టపడని తన ప్రేమ వీటి మధ్య నలిగిపోతున్న గౌరి సైక్రియాటిస్టుని సంప్రదిస్తుంది. సమాజం నియంత్రించలేని అవసరాల మధ్య మనిషి నిత్యం పోరాడుతూనే ఉంటాడని అతనితో జరిపిన సంభాషణతో ఆమె అర్థం చేసుకుంటుంది. తన అవసరాలు, సమాజం విధించే నైతిక సూత్రాల మధ్య సంయమనం కుదుర్చుకోవడం కోసం మనిషి చేసే కృషి ఎంత ఒత్తిడికి గురి చేస్తుదో అర్థం అయిన తరువాత తాను ఈ ఒత్తిడిని, నీతికి కట్టుబడి ఉంటూ, తన స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ఎలా జయించాలో ఆమెకు అర్థం కాదు. ఇదే సమయంలో ఆమెకు సురష్ అనే ఓ ఇంజనీర్‌తో పరిచయమవుతుంది. ఇతను వివాహితుడు. జీవితంలో పైకి రావాలని కలలుకనే ఓ సగటు మానవుడు. విధి లేని పరిస్థితులలో ఓ పల్లెటూరి పిల్లను వివాహం చేసుకున్నానని నిత్యం కుమిలిపోతూ సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా ఓ మెట్టు ఎదగాలని నిరంతరం అర్థం కాని కోపంతో రగిలిపోతూ ఉంటాడు. సురేష్ భార్య, భర్త దగ్గర ప్రేమ దొరకక, భర్త తనను కనీసం మనిషిగా గుర్తించకపోవడంతో తీవ్రమైన ఒంటరితనంలో జీవిస్తూ ఉంటుంది. భార్య మనసు అర్థం చేసుకోలేని సురేష్ ఆమెలోని నిరాశను గుర్తించక, తన జీవితంలోని చీకటికి ఆమే కారణం అని ఆమెపై కోపాన్ని చూపుతూ ఉంటాడు. తన అవసరాలు తీర్చుకోవడానికి ఆమెను ఓ వస్తువులా ఉపయోగించుకుంటూ ఉంటాడు. కాని పరస్త్రీ పొందు కోసం జంతువులా సురేష్ ఆశపడక పోవడం గౌరిని ఆకర్షిస్తుంది. అతనిలోని ఆ మంచితనాన్ని ఆమె ఇష్టపడుతుంది. భార్య దగ్గర అతను ప్రదర్శించే కఠినత్వం బైట అతను చూపకపోవడం కారణంగా గౌరి సురేష్‌లో మరో మనిషిని చూస్తుంది. అతన్ని ఇష్టపడుతుంది.

తన శారీరక కోరిక తీర్చమని నిసిగ్గుగా అడుగుతుంది. ఓ స్త్రీ దగ్గర నుంచి ఈ ప్రతిపాదన రావడంతో దిమ్మతిరిగుతాడు సురేష్. ఇలాంటి కోరికను మనసులో పెట్టుకుని స్నేహం ముసుగు వేసుకుని జీవించే మనుషులను అంగీకరించినట్లు తనను సురేష్ అంగీకరించలేక పోవడం వెనుక అతని హిపోక్రసిని గౌరి ఎత్తి చూపుతుంది. గౌరి ప్రస్తావన విని సురేష్ ఆమెకు దూరం అవుతాడు. కాని ఇద్దరికీ ఒకరి పట్ల మరొకరికి ఓ ఇష్టం, గౌరవం ఉంటాయి. గౌరితో పరిచయం అతనిలో ఎప్పుడో చనిపోయిన సున్నితత్వాన్ని, ప్రేమను బైటకు తీసుకువస్తే సురేష్ తో పరిచయం గౌరిలో తాను తన జీవితంలో గతం నుండి బైట పడాలనే అవసరాన్ని గుర్తించేలా చేస్తుంది. ఓ రాత్రి ఇద్దరూ కలిసి గడిపుతారు. గౌరితో ఓ రాత్రి గడిపడానికి ఆమె ఇంటికి వెళ్ళిన సురేష్, తన భార్యకీ గౌరికి ఉన్న ఒకే రకమైన ఇష్టాలను గుర్తిస్తాడు. గౌరి తన ఇంటిని అలంకరించుకునే తీరులోనే తన భార్య కూడా ఉండే ప్రయత్నం చేస్తుందని, కాని తాను చూపే నిర్లక్ష్యం చేసే అవమానాల వల్ల ఆమె అన్నిటిని వదులుకుని ఓ బండరాయిలా జీవిస్తుందని అతనికి అర్థమవుతుంది. గౌరి భర్తను ప్రేమించినట్లే తన భార్య కూడా తనను ప్రేమిస్తుందని, ఆమెను అవమానించి తాను ఆమెను ప్రెమరాహిత్యంలోకి నెట్టి పడేస్తున్నానని అతనికి అర్థం అవుతుంది. ఆ అనుభవం తరువాత అతను తిరిగి తన భార్యను చేరుకుంటాడు. తన కన్నీళ్ళతో ఆమె క్షమను సంపాదిస్తాడు. గౌరి తాను భర్త జ్ఞాపకాలను మదిలో దాచుకుని జీవితంలో ముందుకు సాగాలని నిర్ణయించుకుంటుంది. భర్త జ్ఞాపకాలు గతం అని, తన వర్తమానాన్ని, భవిష్యత్తును తాను నిర్మించు కోవడానికి కృషి చేయాలని అర్థం చేసుకుని ఆ రకంగా జీవించడానికి సిద్ధపడుతుంది. గతించిన భర్తను ఓ జ్ఞాపకంగా మాత్రమే మిగుల్చుకోవడానికి సురేష్‌తో ఆమె పొందిన అనుభవం ఆమెని సిద్ధపరుస్తుంది.


గౌరి, సురేష్‌ల కలయిక వారికి వారి వారి జీవితాలలో ముందుకు సాగడానికి సహాయపడుతుంది. ఈ సంబంధాన్ని వారు కొనసాగిస్తారని దర్శకులు చెప్పరు. కాని ఒక చోట ఇరుక్కుపోయిన వారి జీవితాలు ముందుకు సాగడానికి ఈ అనుభవం వారిని సిద్ధపరిచింది అన్న దిశగా సినిమాను ఆయన ముగించారు. ఈ సినిమా ద్వారా దర్శకులు చర్చకు తీసుకువచ్చిన విషయాలను, ఏ మాత్రం ప్రెజిడీస్ లేకుండా గమనించవలసిన అవసరం ప్రేక్షకులది. స్త్రీకి శారీరిక అవసరాలు ఉంటాయి. అవి ఆమెను కలవర పెడుతూ ఉంటాయి. వాటిపై నియంత్రణ పురుషున్ని బాధించినట్లే స్త్రీని బాధిస్తూ ఉంటుంది అన్నది ప్రధానంగా పరిగణలోకి తీసుకోవలసిన విషయం. వివాహేతర సంబంధాలు గురించి చర్చించేటప్పుడు కొంత సున్నితంగా ఆలొచించ వలసిన అవసరం ఉంటుందనే విషయాన్ని అంగీకరించవలసిన అవసరం కూడా కనిపిస్తుంది.

ముఖ్యంగా శారీరిక అవసరాల దిశగా నైతికత పేరుతో సమాజం స్త్రీ పైనే ఎంతో భారాన్ని ఉంచడం వెనుక రాజకీయాన్ని అర్థం చేసుకునే క్రమంలో ఈ సినిమాను చూడాలి. భర్త మరణించిన స్త్రీ మరో పురుషునితో సంబంధం పెట్టుకోవలసిందేనా, స్త్రీ తన కోరికల కోసం పక్క దారులు తొక్కవలసిం దేనా, ఏం మరో వివాహం చేసుకోవచ్చుగా లాంటి ప్రశ్నలను వేసే ముందు వితంతువుని భార్యగా స్వీకరించే క్రమంలో ఆమెని సెకెండ్ హాండ్గా మాత్రమే చూస్తూ ఆ వివాహం ద్వారా తాము ఇచ్చేదానికన్నా పొందే లాభాన్ని లెక్కలు వేసుకుంటూ ఆమెను వివాహం చేసుకోవాలనుకునే పురుషుల నైజాన్ని ప్రశ్నించవలసిన అవసరం కూడా ఈ సినిమా కల్పిస్తుంది. ఓ పురుషునితో జీవించిన స్త్రీని, ఓ స్త్రీతో సంబంధం ఉండిన పురుషుడిని ఒకే దృష్టితో చూడలేని సమాజం కల్పించే ఒత్తిడి కారణంగా ఎక్కువగా స్త్రీ నష్టపోతుందనే సత్యాన్ని కూడా ఈ సినిమా ప్రస్తావిస్తుంది. ఈ సినిమా లో గౌరి ఎన్నుకున్న మార్గం అందరి స్త్రీలకు నిస్సందేహంగా వర్తించదు. వర్తించకూడదు కూడా.

కాని ఆమె ఎన్నుకున్న మార్గం వెనుక సమాజంలో స్త్రీ అవసరాలను తక్కువ దృష్టితో చూసే పురుషాధిక్య భావజాలం ఉంది. నైతికత అనే విషయం కారణంగా తీవ్రమైన ఒత్తిడిని అనుభవించవలసిన స్త్రీల జీవన సత్యం ఉంది. "నాతిచరామి" ఈ విషయాలన్నిటినీ చర్చించే అవసరాన్ని కల్పించిన సినిమా. ఈ సినిమాకు సంభషణలే చాలా బలం.

ముఖ్యంగా సైక్రియాటిస్టుతో గౌరి జరిపే సంభాషణలు సమాజం, మనిషి మధ్య జరిగే సంఘర్షణలోని ఎన్నో పార్శ్వాలను స్పష్టపరుస్తాయి. అందరికీ ఈ సినిమా నచ్చకపోవచ్చు కాని ఎవరూ ఆలోచించడానికి ఇష్టపడని, ధైర్యం చేయనై కొన్ని విషయాల పట్ల మనలో అలజడికి మాత్రం కారణం అవగల సినిమాగా దీన్ని ప్రస్తావించుకోవాలి.

## ఒక పదం పుట్టాలేగానీ



ఒక పదం పుట్టాలేగానీ కడుపులోంచి
దాన్ని పట్టుకుని ఇక అల్లుతుంది
లోపలి జిజ్ఞాస సాలెగూడులా
పదాల శృంఖలాలను
వాక్యాల తీగలను
లాగీ లాగీ అటూ ఇటూ
అందమైన చేనేతవస్త్రంలా
ఇంకా సౌష్టవం అమరిక
సొంపున్న నిర్మితిని
పిట్టలు కూడా పొద్దస్తమానం
గడ్డిపోచనో కర్రపుల్లనో
ముక్కున కరుచుకుపోయి
తుర్రుమంటూ ఎక్కడో నిర్మిస్తాయి
అబ్బురపరిచే ప్రపంచాన్ని!
మెల్లగా అంచెలంచెలుగా
పరిణామం అద్భుత ఆవిష్కరణలు
మననుంచే మనలోంచే
ప్రకృతినుంచే పదార్థంలోంచే
బుద్ధుద ప్రేరణలోంచే
దాన్ని చూసి ఏదో ఆకృతి
ఇవ్వాలని తపన దేనికో
ఉపయోగానికి తేవాలని
యాతన ఎందుకో
అర్థం ఆపాదించేవరకూ
అంతరార్థం శోధించేవరకూ
పని పరిపూర్ణమయ్యేవరకు
కొనసాగుతూనే నిరంతరం
దీన్నుంచి భవిష్యత్తరాలు
ఇంకా వేరే నిర్మితుల్లోకి
అడుగులేస్తూ ఆవిష్కరిస్తూ
మున్ముందుకు
వాళ్ళూ ఆపాదిస్తూ
కొత్త వ్యాఖ్యలు చేస్తూ
కొత్త అర్థాలు వెతుకుతూ
సమన్వయంసంతులనం చేకూరుస్తూ
కోల్పోతూ అప్పుడప్పుడు
సమానమైన ఊపిరిని అందరికీ
ఆ అందరూ కలసి–
ఓ వినూత్న ఉషోదయాన్ని తిలకిస్తూ
లేలేత ప్రభాత గీతం!!

# అపూర్వమైనది అమ్మ

ఈ ప్రపంచంలోనే అపురూపమైనది, అపూర్వమైనది అమ్మ. అమ్మకు ప్రత్యామ్నాయం లేనేలేదు. అమ్మకు ప్రతిరూపం లేనేలేదు. సృష్టిలో ఎన్ని అనుబంధాలు కలుషితమై పోతున్నా శతాబ్దాల మాతృత్వం మాత్రం కల్మషం లేనిది. కలుషితం కానిది. అమ్మ ఎన్నెన్నో పూల ఆత్మీయతల్ని భుజస్కంధాలపై మోసే రెమ్మ. ఎన్నెన్నో దుఃఖాలను తనలో ఇముడ్చుకొనే కన్నీటి చెమ్మ. ఆమె నవ్వు కురిపించే కాంతులు చీకటిని చిదిమేస్తూ జగమంతా పరచుకునే వెన్నెల కిరణాలు. ఆమె మాట అందించే ఆహ్లాదం పూల సరాగాలతో అలరించే మధుమాసం. అమె ఆత్మీయత వెదజల్లే చల్లదనం ఎదఎదలో ర%ఝు%ల్లుమంటూ పారే తొలకరి గానం. ఆమె అనురాగం వినిపించే సుస్వరాల ర%ఝు%రి నడిరేయి సెలయేటి గలగలల సంగీత విభావరి. అనుబంధపు వులితో బ్రతుకుల రాళ్లను మహత్తర శిల్పిలా అందంగా, బహుచందంగా రూపుదిద్దుతుంది. అటువంటి అనంత పార్శ్వాలున్న అమ్మ ప్రేమకు కవిత్వమూ దాసోహమైపోతుంది. అమ్మలో పరకాయప్రవేశం చేసి తానే అమ్మ అయిపోతుంది. మనకు గోరుముద్దలు తినిపిస్తూ వెన్నెలంత అనుభూతుల్ని పంచుతుంది. అమ్మ ఆశీనురాలు కావడానికి తానే సింహాసనం అయిపోతుంది. అమ్మ తలపుల ఆత్మీయతల్ని మన మనసుల్లోకి అలవోకగా వొంపుతుంది. కవిత్వం అమ్మపాట్కె పొటమరిస్తుంది. 'నువు పాడుతుంటే అమ్మా/ అమ్మలందరూ ఒక సముద్రమైమన ఇంటిముందుకు/ పొంగిపొరలుకుంటూరావడంనాకు అగుపించిందమ్మా/ అమ్మా, ఇప్పుడు నీ పాట నా చిటికెన వేలికినువ్వు చేయించిన నీలంరాయి ఉంగరంలా/ తగులుతున్నదమ్మా'('అమ్మచెట్టు' సంకలనం నుంచి)అంటూ అమ్మను విలక్షణ పదచిత్రాలతో కీర్తిస్తారు పైగంబర కవి దేవిప్రియ. అమ్మ పాటను ఉప్పొంగే కడలిలో దర్శించింది కవిత్వం. అమ్మ గొప్పతనాన్ని వర్ణించడానికి, అమ్మ ఆత్మీయతను బేరీజు వేయడానికి పొంగిపొరలి వచ్చే సముద్రానికి మించిన ప్రతీక ఇంకే ముంటుంది!?. ఎందరో అమ్మల కలయిక సముద్రమైతే సముద్రం ఎంత శక్తిమంతమైనది అయివుండాలి!?. ఆ శక్తిని పాలపుంతలుగా కురిపించి తానూ శక్తిమంతమైపోయింది కవిత్వం. అమ్మపాటను సముద్రం చేసినందుకు గర్వంగా తలెత్తుకొని తన ఠీవిని ప్రదర్శించింది. తన చిటికెన వేలిని అమ్మ చేయించిన నీలం రాయి ఉంగరం ఎంత ఇష్టంగా హత్తుకుంటుందో అంతే ఇష్టంగా అమ్మపాట తన హృదయాన్ని హత్తుకున్నదంటూ కవి అమ్మకు నీరాజనా లర్పిస్తాడు. ఆ నీరాజనాలతో కవిత్వం చేతులు కలిపి అమ్మకు సమున్నత గౌరవాన్ని కల్పించింది. సముద్రపు పొంగులలో అమ్మకు ఎన్నో హంగులు కల్పించింది. మాతృత్వాన్ని రంగులమయం చేసింది. 'బానిసత్వపు అలుపెరుగని పేగుల్లోంచి/ గుండెల్ని కుతకుతలాడిరచే చెమట చిత్తడుల్లోంచిఆకలి ఊటలు సముద్రాల్కెనా యజమాని ఆజ్ఞలను పాటస్తూ/ సూర్యుడితో పోటీపడే అమ్మఎన్నో దీపాల్ని కళ్లలో పెట్టుకొని చూసినా/ తనివితీరని ఓ పండువెన్నెల జాలిని పాలించే రాజ్యాధినేత్రి. నాలోంచి నన్ను చేదుకొని తరతరాలుతలెత్తుకొని సెల్యూట్ చేసే/ అసలుసిసల్కెన అమ్మజెండానావిష్కరించాలి' ('అమ్మజెండా' ఖండిక నుంచి)అంటూ శ్రమజీవన సౌందర్యానికి ప్రతీకలా కనిపించే అమ్మను ఆత్మగౌరవ పతాకంగా దర్శించాలని తపిస్తారు కొమ్మవరపు విల్సన్ రావు. ఇక్కడ అమ్మ గుండెలోతుల్లోని ఆర్ధ్రతను మరింతగా తడుముతూ ఆవేదన్కె వర్షించింది కవిత్వం. తరతరాల బానిసత్వాన్ని పెంచిపోషించే ఆజ్ఞలను ప్రశ్నించింది. అనంత సముద్రంలో తీరని ఆమె ఆకలి ఊటల్ని దర్శించింది. వేదనను అనుభవిస్తూనే అమ్మ విధిని నిర్వహిస్తూ చూపించే నిబద్ధతను సూర్యుడితో పోల్చింది. పండు వెన్నెల లాంటి, జాలి రాజ్యానికి అధినేత్రి వంటి అమ్మఅస్తిత్వ పోరాటంలో పాలుపంచుకుంది కవిత్వం. అందుకే ఆమె పట్ల నిర్లక్ష్యం చూపిన తరతరాలే నీరాజనాలర్పించే నిలువెత్తు ఆత్మగౌరవ పతాకంగా ఆమెను



ఆవిష్కరించాలని సమాయత్తమవు తోంది. కవిత్వం అమ్మ అయినప్పుడు గొప్ప వాక్యాలుగా ప్రవహిస్తూ వుంటుంది. ఆత్మీయతా జలపాతాల్కెపోతూ వుంటుంది. మనల్ని లాలిస్తూ ముప్పిరిగొంటుంది. కవిత్వం అమ్మలోని కమ్మదనాన్ని పాలలోని వెన్నెలా వెలికితీస్తుంటుంది. అమ్మతనానికి ఎన్నో భాష్యాలు చెబు తుంటుంది. అమ్మ ఒక పూల రుతువైతే కవిత్వం ఆమనిలా ఆమె వెన్నంటే వుంటూ మాతృత్వపు సొబగుల్ని ప్రపంచానికి చాటిచెబుతూ వుంటుంది.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 87,800.0 | 87,700.0 |
| ముంబయి | 87,490.00 | 87,390.00 |
| న్యూఢిల్లీ | 87,670.00 | 87570.00 |



# వ్యాపారం

## మీకు అద్దె ద్వారా అధిక ఆదాయం వస్తుందా? ఈ సింపుల్ టిప్స్



%2022-23 ఆర్థిక సంవత్సరానికి ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేయడానికి గడువు సమీపిస్తున్నందున అద్దె ఆదాయాన్ని ఆర్జించే వ్యక్తులు తమ పన్ను బాధ్యతలను తగ్గించుకోవడానికి మార్గాలను అన్వేషిస్తున్నారు.

%ఝఇ-ాాంఝుత్ఝుస్త్రవం%: మీకు అద్దె ద్వారా అధిక ఆదాయం వస్తుందా? ఈ సింపుల్ టిప్స్‌తో మీ ఆదాయపు పన్ను ఆదా%=వత్

భారతదేశంలో కొన్ని రకాల ఆదాయాలపై పన్ను మినహాయింపు ఉంది. అయితే కచ్చితంగా ఆదాయపు పన్ను చెల్లించాల్సిన ఆదాయాల గురించి ఆదాయపు పన్ను చట్టాల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ముఖ్యంగా స్థిరాస్తి అద్దెల ద్వారా ఆదాయాన్ని సంపాదించే వారు పన్ను చిక్కులను తొలగించుకోవడం కోసం ఆదాయపు పన్ను చట్టంలో పేర్కొన్న నిబంధనల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేయడానికి గడువు సమీపిస్తున్నందున అద్దె ఆదాయాన్ని ఆర్జించే వ్యక్తులు తమ పన్ను బాధ్యతలను తగ్గించుకోవడానికి మార్గాలను అన్వేషిస్తున్నారు. మీరు రెసిడెన్షియల్ ప్రాపర్టీలు, కమర్షియల్ స్పేస్‌లు లేదా ఖాళీగా ఉన్న భూమిని అద్దెకు ఇచ్చినా నియమాలను అర్థం చేసుకోవడంతో పాటు సమర్థవంతమైన వ్యూహాలను ఉపయోగించడం వల్ల పన్నును ఆదా చేసుకోవచ్చు.ఆదాయపు పన్ను చట్టం ప్రకారం అద్దె ఆదాయం స్థిరాస్తి ఆదాయం వర్గంలోకి వస్తుంది. ఇందులో నివాస స్థలాలు మాత్రమే కాకుండా కార్యాలయ స్థలాలు, దుకాణాలు, భవన సముదాయాలు, ఇతర సారూప్య ఆస్తులు కూడా ఉన్నాయి. మీరు ఖాళీ స్థలం నుంచి ఆదాయాన్ని సంపాదిస్తే, అది "ఇతర వనరుల నుంచి వచ్చే ఆదాయం"గా వర్గీకరిస్తారు.

ద్దె ఆదాయం గణన

అద్దె ఆదాయాన్ని లెక్కించడం అనేది వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది. ముందుగా మీరు చెల్లించిన మునిసిపల్ పన్నులను తీసివేయాలి. ఆ తర్వాత మీకు అర్హత ఉన్న స్టాండర్డ్ డిడక్షన్ అంటే మీకు ఆస్తిపై రుణం ఉంటే వడ్డీ మొత్తాన్ని తీసివేయాలి. ఫలిత సంఖ్య ఆస్తికు సంబంధించిన స్థూల వార్షిక విలువను సూచిస్తుంది. అలాగే 30 శాతం ప్రామాణిక తగ్గింపు వర్తిస్తుంది.×అఏశీఏవ ఝఇ =వ్బతీఅ%: ఇన్‌కమ్ ట్యాక్స్ వెబ్‌సైట్‌లో కొత్త అప్‌డేట్.. క్షణాల్లో మీ ముందుకు ట్యాక్స్ రిటర్న్ స్టేటస్..

ఆదాయపు పన్ను చట్టం ప్రకారం ఆస్తి యజమాని పొందిన వార్షిక అద్దె విలువపై అద్దె ఆదాయపు పన్ను విధిస్తారు. ఆస్తి స్థూల వార్షిక విలువ (జీఏవీ) రూ. 2.5 లక్షల కంటే తక్కువగా ఉంటే అద్దె ఆదాయంపై పన్నులు చెల్లించకుండా ఒక వ్యక్తికి మినహాయింపు ఉంటుంది. ఏదేమైనప్పటికీ అద్దె ఆదాయం ఒక వ్యక్తికు సంబంధించిన ఆదాయానికి ప్రాథమిక వనరు అయితే వారు పన్ను బాధ్యతలకు మీరు అద్దె ఆస్తిని సంపాదించడానికి లేదా నిర్మించడానికి హెూమ్ లోన్ తీసుకుంటే మీరు చెల్లించిన వడ్డీపై మినహాయింపులను క్లెయిమ్ చేయవచ్చు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 24(బి) వడ్డీ భాగంపై సంవత్సరానికి రూ. 2 లక్షల వరకు తగ్గింపును అనుమతిస్తుంది.

ఉమ్మడి యాజమాన్యం

అద్దె ఆస్తిని బహుళ యజమానులు పంచుకుంటే, పన్ను భారాన్ని వారి మధ్య విభజించవచ్చు. ఇది వ్యక్తిగత పన్ను బాధ్యతలను తగ్గించడంతో పాటు మొత్తం పన్ను ఆదాలను ఆప్టిమైజ్ చేయడంలో సహాయపడుతుంది.

స్టాండర్డ్ డిడక్షన్

మునిసిపల్ పన్నులు, రుణాలపై వడ్డీని తీసివేసిన తర్వాత నికర అద్దె ఆదాయంపై 30 శాతం వరకు స్టాండర్డ్ డిడక్షన్‌ను క్లెయిమ్ చేయండి. ఈ మినహాయింపు పన్ను విధించే అద్దె ఆదాయాన్ని తగ్గిస్తుంది.

నిర్వహణ, మరమ్మతు ఖర్చులు

అద్దెకు తీసుకున్న ఆస్తి నిర్వహణ, మరమ్మతుల కోసం అయ్యే ఖర్చులను ట్రాక్ చేయాలి. ఈ ఖర్చులను అద్దె ఆదాయానికి వ్యతిరేకంగా తగ్గింపులుగా క్లెయిమ్ చేయవచ్చు. తద్వారా పన్ను విధించదగిన మొత్తం తగ్గుతుంది.

## సినిమాహాల్‌లో పాప్‌కార్న్ తినేవారికి గుడ్‌న్యూస్.. ఆన్‌లైన్ గేమింగ్‌పై జీఎస్‌టీ బాదుడు..





గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై 28 శాతం జిఎస్‌టి విధించనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. నైపుణ్యం అవసరమయ్యే ఆటలు, అదృష్టంతో గెలికునే ఆటలపై వాతలు పెడుతున్నట్లుగా ప్రకటించారు.

ఆన్‌లైన్ గేమ్‌లు ఆడాలా.. వద్దా..? క్యాసినోకి వెళ్లి మీ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారా అయితే మీ కోసం కేంద్ర ప్రభుత్వం మరో పెద్ద నిర్ణయం తీసుకోబోతోంది. ఆన్‌లైన్ గేమింగ్, గుర్రపు పందెం, కాసినోలపై 28 శాతం వస్తువులు, సేవల పన్ను లేదా జీఎస్‌టీ విధించబడుతుంది. మంగళవారం జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశం అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని ప్రకటించారు. ఆన్‌లైన్ గేమింగ్, గుర్రపు పందాలపై జీఎస్టీ విధించాలని కేంద్రం చాలా కాలంగా యోచిస్తోందని. ఎట్టకేలకు నిర్ణయం అమలులోకి వచ్చిందన్నారు.

ఒక ఉత్పత్తిపై విధించే %+ూ% శాతాన్ని బట్టి, ఉత్పత్తి ధర తగ్గుతుంది లేదా పెరుగుతుంది. ఒక ఉత్పత్తిపై జీఎస్టీ ఎంత శాతం విధించాలో జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయిస్తుంది. మంగళవారం జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ నిర్ణయాలను తీసుకుంది. అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినోలపై 28 శాతంవిధించాలని మరియు అనేక ఉత్పత్తులపై ని తగ్గించాలని కేంద్రం నిర్ణయించింది.

ఆన్‌లైన్ గేమింగ్‌పై జీఎస్‌టీ విధిస్తారని ఇప్పటికే ఊహాగానాలు వచ్చాయి. అయితే ఈ జీఎస్‌టీ బెట్టింగ్ మొత్తంపై ఆధారపడి ఉంటుందా లేదా గేమింగ్ ద్వారా వచ్చే సగటు ఆదాయంపైనా లేక ప్లాట్‌ఫారమ్ ఫీజుపైనా ఆధారపడి ఉంటుందా అనేది పెద్ద ప్రశ్నగా మిలిపోయింది. గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై 28 శాతం జీఎస్టీ ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం తెలిపారు. నైపుణ్యం అవసరమయ్యే ఆటలు, అదృష్టంతో గెలిచిన ఆటలు విడిగా నిర్ణయించబడవు. గుర్రపు పందాలు, క్యాసినోలు కూడా 28 శాతలోబడి ఉంటాయి.

అయితే కేవలం జీఎస్టీ పెంపుదల మాత్రమే కాదు, కౌన్సిల్ సమావేశంలో పలు ఉత్పత్తులపై జీఎస్టీని తగ్గించడం లేదా మినహాయించడం కూడా జరిగింది. ఉదాహరణకు, క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే మందులు, అరుదైన వ్యాధుల చికిత్సలో ఉపయోగించే మందులపై మినహాయింపు ఉంటుంది. ఈ మందులపై ఎటువంటి విధించబడదు. తద్వారా ఈ ఔషధాల ధర తగ్గుతుంది.

అంతేకాకుండా, శాటిలైట్ లాంచ్ సర్వీస్‌లలో పాల్గొనే ప్రైవేట్ కంపెనీలకు కూడా % నుంచి పూర్తిగా మినహాయింపును ఇచ్చింది. ముందుగా వండిన స్నాక్స్ లేదా వండని స్నాక్స్‌పై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. లేస్ నూలుపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. సినిమా హాళ్లలో విక్రయించే ఆహారంపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు.

# క్రీడలు

## దుబాయ్‌లో టీమిండియాకు సేఫ్ కాదు భయ్యో.. 16 ఏళ్లుగా ఇదే ట్రెండ్



ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతుంది. ఈ మైదానంలో భారత జట్టు 3 గ్రూప్ దశ మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. కానీ, ఆస్ట్రేలియాను ఓడించడం వారికి అంత సులభం కాదు.

%×చీణ ఐం౼ాఖూ%: దుబాయ్‌లో టీమిండియాకు సేఫ్ కాదు భయ్యో.. 16 ఏళ్లుగా ఇదే ట్రెండ్

ాంపియన్స్ ట్రోఫీ 2025లో, టీం ఇండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లోనే ఆడుతోంది. నిజానికి, భారత జట్టును పాకిస్తాన్‌కు పంపకూడదని బీసీసీఐ నిర్ణయించుకుంది. ఆ తరువాత ఐసీసీ ఈ టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించింది. టీం ఇండియా ఇప్పుడు సెమీఫైనల్స్‌కు అర్హత సాధించింది. ఈ కీలక మ్యాచ్‌లో భారత జట్టు ఆస్ట్రేలియా జట్టుతో తలపడేందుకు సిద్ధమైంది. భారత జట్టు తన గ్రూప్ దశలోని అన్ని మ్యాచ్‌లను దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆడింది. అందుకే టీమిండియాదే పైచేయిగా ఉంటుందని చాలా మంది అనుభవజ్ఞులు విశ్వసిస్తున్నారు. కానీ, భారత జట్టు దుబాయ్‌లో సురక్షితం కాదని తెలుస్తోంది.

గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ భారత జట్టు గెలిచినప్పటికీ, ఆస్ట్రేలియాను తేలికగా తీసుకోలేం. నాకౌట్ మ్యాచ్‌లలో ఆస్ట్రేలియా జట్టును ఓడించడం చాలా కష్టం. అదే సమయంలో, ఈ మ్యాచ్ దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగుతోంది. ఇది టీం ఇండియాకు పెద్ద ఉద్రిక్తతను కలిగిస్తుంది. నిజానికి, దుబాయ్‌లోని ఈ మైదానంలో ఆస్ట్రేలియన్ జట్టు ఆధిపత్యం చెలాయించింది. 16 సంవత్సరాల క్రితం ఈ మైదానంలో ఆస్ట్రేలియా తన చివరి, ఏకైక మ్యాచ్‌లో ఓడిపోయింది.

దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం

## లారెస్ వరల్డ్ కమ్‌బ్యాక్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు రిషబ్ పంత్ నామినేషన్.. అద్భుతమైన రీ ఎంట్రీ



2022లో జరిగిన ఘోర ప్రమాదం తర్వాత రిషబ్ పంత్ క్రికెట్‌కు విజయవంతంగా తిరిగి వచ్చాడు. అతని అద్భుతమైన రీఎంట్రీ కారణంగా, లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డ్స్‌లో 'కమ్‌బ్యాక్ ఆఫ్ ది ఇయర్' విభాగానికి నామినేట్ అయ్యాడు. ఐపీఎల్ 2024లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున తానేం కోల్పోలేదని రుజువు చేసుకున్నాడు. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో అతని కష్టాన్ని గుర్తిస్తూ, ప్రపంచవ్యాప్తంగా క్రీడా అభిమానులు పంత్‌ను ప్రశంసిస్తున్నారు.భారత క్రికెట్ జట్టు వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ జీవితాన్ని మార్చిన ఘోర ప్రమాదం నుంచి తిరిగి నిలిచి మైదానంలో తన మునుపటి జోరును ప్రదర్శిస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. ఈ అత్యంత సాహసోపేతమైన తిరిగి రావడం కారణంగా పంత్ 2025 లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డుల్లో 'కమ్‌బ్యాక్ ఆఫ్ ది ఇయర్' విభాగానికి నామినేట్ అయ్యాడు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానోత్సవం ఏప్రిల్ 21న స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో జరగనుంది.

2022 డిసెంబర్ 30న ఢిల్లీ నుండి తన స్వస్థలం రూర్కీకి కారులో వెళ్తూ రిషబ్ పంత్ ప్రమాదానికి గురయ్యాడు. అతని కారు వేగంగా వెళ్తూ డివైడర్‌ను ఢీకొట్టి పూర్తిగా దగ్ధమైంది. అయితే, అదృష్టవశాత్తూ ఒక ట్రక్కు డ్రైవర్ సహాయంతో రిషబ్ పంత్ ప్రమాద స్థలంనుంచి బయటపడగలిగాడు.

అతను మొదట డెహ్రాడూన్‌లోని ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స పొందాడు. ఆ తర్వాత %దీజజ×% ప్రత్యేక ఏర్పాట్లతో ముంబైకి తరలించి, స్పెషలిస్ట్ కన్సల్టెంట్ల సహాయంతో చికిత్స అందించబడింది.

అతని కుడి మోకాలిలోని మూడు స్నాయువులు పూర్తిగా దెబ్బతిన్నాయి, దాంతో అతనికి పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు చేయాల్సి వచ్చింది. తర్వాత బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో (%చీజూ%) పునరావాస కార్యక్రమం కొనసాగించాడు. కోలుకునే క్రమంలో ఫిజియోథెరపిస్టులు, ట్రైనింగ్ నిపుణులు, %దీజజ×% వైద్య బృందం అతనికి అద్భుతమైన సహాయాన్ని అందించారు.

సుదీర్ఘ విరామం అనంతరం రిషబ్ పంత్ ఐపీఎల్ 2024లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున మైదానంలోకి అడుగుపెట్టాడు. ముల్లన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శించాడు. అభిమానుల మద్దతుతో, తన ప్రత్యేక బ్యాటింగ్ శైలితో పంత్ మళ్లీ క్రికెట్ ప్రపంచానికి తన శక్తిని రుజువు చేశాడు.

# విశుద్ధ భక్తులుగా మార్చే భక్తిమంత్రం దామోదర దివ్య లీల!





పరమ పవిత్రమైన కార్తీకమాసానికే 'దామోదర మాసమని' కూడా పేరు. వైష్ణవ సంప్రదాయాన్ని పాటించేవారిలో కొందరు ఈ ప్రత్యేక మాసాన్ని పౌర్ణమినుండి పౌర్ణమివరకు, మరికొందరు అమావాస్యనుండి అమావాస్య వరకు జరుపుకుంటారు. ఈ మాసం పొడుగునా భక్తులు శ్రీకృష్ణుడిని దామోదరుడిగా కొలవడం విశేషం. తల్లి యశోద చేతిలో బద్ధుడై తాడుతో రోకలికి కట్టేయించుకున్న చిన్ని కృష్ణుని లీలనే 'దామోదర లీల'గా ప్రసిద్ధి చెందింది. ఆ విశేషాలే ఈవారం ఇక్కడ.

**గోష్టే దామోదర ఇతి గోపీభిః పరిగీయత....**

శ్రీకృష్ణునికిగల ఈ దామోదర నామం గొప్పతనాన్ని ఈ శ్లోకం చక్కగా వివరించింది. శ్రీకృష్ణుడు ఏ విధంగా భక్త పరాధీనుడో 'దామోదర లీల' చాటుతుంది. శ్రీకృష్ణుడు దేవాదిదేవుడైనా, దేవతామూర్తులు అందరూ వారి ఆధీనంలోనే వున్నా తన విశుద్ధభక్తురాలైన యశోదమ్మకు మాత్రం తానే బద్ధుడయ్యాడు. అదెలా అన్నదే ఇక్కడ అత్యంత ఆసక్తికరం. యశోదా కృష్ణుల మధ్యగల ఈ వాత్సల్యరసాన్ని శ్రీల ప్రభుపాదులవారు గొప్పగా వ్యాఖ్యానించారు. 'దేవదేవుడైన శ్రీకృష్ణుని లీలలతో కలిగే సంభ్రమాశ్చర్యాలకు ఇదొక ఉదాహరణ. సకల సర్వావస్థలలోనూ భగవంతుడు భగవంతుడే. తాను దేవాదిదేవుడైనా సరే, తన శుద్ధభక్తుని ముందు మాత్రం ఒక ఆటవస్తువుగా మారతాడు. విశుద్ధభక్తులైనవారు కేవలం అంతటి నిర్మలమైన ప్రేమభావనతోనే శ్రీకృష్ణునికి భక్తిపూర్వక సేవలు చేస్తారు. ఆ సమయంలో ఆ శుద్ధభక్తులు ఒక్కోసారి భగవంతుని నిజస్థితినీ మరచిపోతుంటారు. సహజ అనురాగంతో, అప్రయత్న పూర్వకంగా, ఐశ్వర్యభావ రహితంగా వారు చేసే ఆరాధనలను భగవంతుడు మరింత ప్రియంగా స్వీకరిస్తాడు.

**భగవంతుడు ఎప్పుడు అతిప్రసన్నుడవుతాడు?**

సాధారణంగా, ఎక్కువ మంది భక్తులు భగవంతుణ్ణి ఐశ్వర్యభావంతోనే సేవిస్తుంటారు. కానీ, భక్తుడు తన విశుద్ధమైన ప్రేమానురాగాల కారణంతో 'భగవంతుడు తనకన్నా అంత ముఖ్యుడు కాదని' తలుస్తుంటాడు. అప్పుడే ఆ దేవదేవుడు అతిప్రసన్నుడవుతుంటాడు. ఆదిధామమైన గోలోక బృందావనంలో ఇలాంటి భావనలోనే దామోదర లీలలు సాగాయి. కృష్ణుని స్నేహితులు అతనిని తమలో ఒకనిగానే భావించారు. మర్యాదపూర్వకమైన ప్రత్యేకతలు చూపాలని అనుకోలేదు. అదే విధంగా, విశుద్ధభక్తులైన శ్రీకృష్ణుని తల్లిదండ్రులుకూడా అతనిని తమ పిల్లాడిలానే భావించారు. తల్లిదండ్రుల చివాట్లనూ 'వేదమంత్రాల ప్రార్థనలకన్నా ప్రియంగా' విన్నాడు. జనసామాన్యాన్ని ఆకర్షించే నిమిత్తం దివ్యధామమైన గోలోక బృందావనంలోని తన నిత్యలీలలను ప్రదర్శించేందుకు ఆ దేవదేవుడైన శ్రీకృష్ణుడు ఈ భౌతిక జగత్తులో అవతరించినపుడు తన తల్లి యశోదకు సంపూర్ణ ఆధీనతనే ప్రదర్శించాడు. వెన్నకుండలను పగులగొట్టి అందులోని వెన్నను మిత్రులకు, తోటి ఆటగాళ్లకు, బృందావనంలోని భాగ్యవంతమైన కోతులకు పంచి పెట్టి, యశోదమ్మ కూడబెట్టిన వెన్నను పాడు చేసేవాడు.

**కన్నీటి పర్యంతమైన కృష్ణుడు....**

యశోదమ్మ అది చూసి, ప్రేమతో తన పుత్రునిపట్ల ఒక బూటకపు శిక్షను ప్రదర్శించాలని అనుకుంది. సాధారణంగా, ఇండ్లలో జరిగే విధంగా 'ఒక తాడు తెచ్చి బంధిస్తున్నానని' కృష్ణుడిని భయపెట్టింది. యశోదమ్మ చేతిలోని తాడును చూసి భగవంతుడు భయంతో తల దించుకొని, సామాన్య బాలుని వలె ఏడవటం ప్రారంభించాడు. ఆ కన్నీటితో కంటి కాటుక చెదరిపోయింది. కన్నీరు చిన్నిబుగ్గలపై ఏకధాటిగా కారసాగింది. శ్రీకృష్ణుని దివ్యస్థితిని గురించి తెలిసిన కుంతీదేవికి ఈ సన్నివేశం అత్యంత ప్రియంగా తోచింది. వాస్తవానికి, శ్రీకృష్ణుడు భయానికే భయం కలిగించేవాడైనా తనను శిక్షించాలనుకున్న తల్లిని చూసి భయపడ్డాడు.

కుంతీదేవికి ఆ దేవదేవుని దివ్యత్వం తెలుసు. యశోదమ్మ ఇవేవీ పట్టించుకోలేదు. ఆమె స్థితి కుంతీదేవికన్నా ఉన్నతమైంది. యశోదమ్మ భగవంతుడినే తన పుత్రునిగా పొంద గలిగింది. అయితే, తన పుత్రుడు భగవంతుడనే విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేసింది ఆ దేవదేవుడే. ఒకవేళ ఆమెకు శ్రీకృష్ణుని దివ్యత్వమే తెలిసి వుంటే అతనిని శిక్షించడానికి సంకోచించేది. కానీ, తాను తన ప్రియమైన తల్లిముందు బాల్యచేష్టలను ప్రదర్శించాలని శ్రీకృష్ణుడు తలచడం వల్ల ఆ విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేశాడు.

**ఎంతటి అదృష్టవంతురాలో....**

ఆ తల్లి తనయుల నడుమ వాత్సల్య భావన అక్షరాలకు అందనిది. అత్యంత సహజాతి సహజంగా అది వెల్లడైంది. ఈ సంఘటనను తలచుకున్న కుంతీదేవి మోహపరవశురాలైంది. ఆ తల్లీ తనయుల ప్రేమను కీర్తించడం కన్నా మరొకటి చేయలేకపోయింది.

సర్వశక్తి సంపన్నుడైన శ్రీకృష్ణుడినే ప్రియపుత్రునిగా అదుపులో వుంచగలిగిన యశోదమ్మ ప్రేమస్థితి అద్వితీయం, అనిర్వచనీయం. చరాచర జగత్తులోని సమస్త ప్రాణులకూ ముక్తిని ప్రసాదించేవాడైన ఆ దేవదేవునితో బ్రహ్మదేవుడు గాని, పరమశివుడు గాని, చివరకు అర్థాంగి సాక్షాత్తు లక్ష్మీదేవి గాని పొందని దుర్లభమైన కృప తల్లి యశోద పొందింది (శ్రీమద్భాగవతం: 10.9.20). శ్రీల ప్రభుపాదవంటి గొప్ప విశుద్ధభక్తుని మార్గనిర్దేశకత్వంలో 'మనమూ శ్రీకృష్ణునిపై అంతటి గొప్పభక్తిని కలిగివుందాం'. అంతటి నిర్మల భక్తుడు మాత్రమే కృష్ణభక్తిని జాతి, కుల, మత బేధాలకు అతీతంగా సమస్త మానవాళికీ ప్రసాదించగలడు.

**భగవంతుడు ఒక్కడే....!**

ఎంతోమంది తాము భగవంతుడవ్వాలనే కోరికతో ఆధ్యాత్మికంగా అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి వారికి చివరకు మిగిలేది వట్టి ప్రయాస మాత్రమే. ఎందుకంటే, జీవాత్మ ఎన్నటికీ భగవంతుడు కాలేడు గనుక. భగవంతుడనేవాడు ఎన్నటికీ ఒక్కడే. జీవాత్మలమైన మనమంతా భగవంతుని అంశా స్వరూపులం. పరమాత్మ ముందు జీవాత్మ అత్యంత అల్పం. కేవలం మనలోని అహంకారమే మనం పరమాత్మతో సమానమనే భావనను కలిగిస్తుంటుంది. ఇది మానవుని అతిపెద్ద భ్రమ. కానీ, భక్తులు మాత్రం తమకుగల విశుద్ధమైన ప్రేమతో యశోదమ్మలా భగవంతుణ్ణే జయిస్తుంటారు. ఇది శ్రీకృష్ణుడు తన భక్తులపై చూపే కారుణ్యవర్షం. యశోదమ్మ పొందిన ఈ మహద్భాగ్యాన్ని శుకముని కొనియాడిన తీరు అపురూపం.

# రాశిఫలాలు



**మేషం :** ఇతరులతో గౌరవించబడే ప్రయత్నంలో సఫలమవుతారు. కుటుంబపరిస్థితులు సంతృప్తికరంగా లేకపోవడంతో మానసిక ఆందోళన చెందుతారు. ప్రతిపని ఆలస్యంగా పూర్తిచేస్తారు. వృత్తిరీత్యా జాగ్రత్తగా ఉండటం మంచిది. విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

**వృషభం :** విందులు, వినోదాలకు దూరంగా ఉండట మంచిది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. మానసిక ఆందోళనతో ఉంటారు. కుటుంబంలో మార్పును కోరుకుంటారు. ప్రతి చిన్న విషయంలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం.

**మిథునం :** తోటివారితో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త వహించడం మంచిది. వ్యాపార మూలకంగా ధననష్టం కలిగే అవకాశాలు ఉన్నాయి. వృధా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. కుటుంబ విషయాల్లో అనాసక్తితో ఉంటారు. స్త్రీలు విశ్రాంతి తీసుకోవడం అవసరం.

**కర్కాటకం :** ప్రయాణాలు ఎక్కువగా చేయాల్సి వస్తుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. అనవసరంగా డబ్బు ఖర్చువడంతో ఆందోళన చెందుతారు. విదేశయాన ప్రయత్నాలకు మార్గం సుగమమవుతుంది. ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించక తప్పదు.

**సింహం :** నూతన గృహకార్యాలపై శ్రద్ధవహిస్తారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందిస్తారు. బంధు, మిత్రులతో కలిసి విందు, వినోదాల్లో పాల్గొంటారు. దైవదర్శనం చేసుకుంటారు. భక్తిశ్రద్ధలు అధికమవుతాయి. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడతాయి.

**కన్య :** ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. సమాజంలో మంచిపేరు సంపాదిస్తారు. ఇతరులు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకోవడానికి కృషిచేస్తారు. స్త్రీలు, బంధు, మిత్రులను కలుస్తారు. కుటుంబపరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి.

**తుల :** ఆకస్మిక ధనలాభం ఉంటుంది. కుటుంబం అంతా సంతోషంగా కాలక్షేపం చేస్తారు. ప్రయత్నకార్యాల్లో దిగ్విజయాన్ని పొందుతారు. ఒక ముఖ్యమైన పని పూర్తికావడంతో మిక్కిలి ఆనందిస్తారు. కీర్తి, ప్రతిష్ఠలు పొందుతారు. శాశ్వత పనులకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం :** మీ పరాక్రమాన్ని ఇతరులు గుర్తిస్తారు. శతృబాధలు తొలగిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. మిక్కిలి ధైర్య, సాహసాలు కలిగి ఉంటారు. సూక్ష్మబుద్ధితో విజయాన్ని సాధిస్తారు. ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక లాభాలు ఉంటాయి.

**ధనుస్సు :** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. పోట్లాటలకు దూరంగా ఉండటం మంచిది. అనారోగ్య బాధలను అధిగమించడానికి ఔషధసేవ తప్పదు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో తొందరపాటు పనికిరాదు. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశం ఉంటుంది.


**మకరం :** కుటుంబ కలహాలు దూరమవుతాయి. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. వృథా ప్రయాణాల వల్ల అలసట చెందుతారు. చెడు పనులకు దూరంగా ఉండటం మంచిది. అందరితో స్నేహంగా ఉండటానికి ప్రయత్నించాలి. ఆర్థిక ఇబ్బందులు స్వల్పంగా ఉంటాయి.

**కుంభం :** కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. వేళప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలం వల్ల కొన్ని ఇబ్బందులెదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. పిల్లలపట్ల ఏమాత్రం అశ్రద్ధ పనికిరాదు.

**మీనం :** కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనంవహించడం అన్నివిధాలా మేలు. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది.

# అభ్యాస నిష్ఠతోనే ఆధ్యాత్మిక పరిమళం!

అభ్యాసమంటే ఉద్దేశపూర్వకంగా, నియమబద్ధంగా పదేపదే చేసే ప్రయత్నం. మనిషి జీవితం సంస్కృతి, నాగరికతలతో నిర్మితమయ్యేది కాబట్టి, మారే వ్యావహారిక విలువలను, సాంకేతిక నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అలవరచుకొని సమర్థ జీవనం గడపవలసి ఉంటుంది. కాలం గడిచేకొద్దీ ఈ మార్పుల వేగం పెరుగుతుండటం వల్ల వాటికి అనుగుణంగా మనిషి తన అభ్యాస నేర్పునూ పెంచుకోవలసి వుంటుంది. ప్రాతఃకాలంలో చేసే అభ్యాసం అనతికాలంలో సత్ఫలితాన్నిస్తుందన్నది అనుభవజ్ఞుల మాట. ఇతర జీవులలో సహజాతాల పాత్ర ఎక్కువకానీ, మనిషి జీవనంలో అభ్యాసానిదే ప్రధానపాత్ర. అది ఐహిక విషయమైనా, ఆముష్మిక విషయమైనా. సాధారణంగా ఐహిక విషయాలలో ఒకటి నేర్చుకొనడానికి చేసే చక్రీయకృషిని 'అభ్యాసం' అంటాం. ఆముష్మికాంశాలలో ఒక దిశలో స్వభావగతంగా ఎదగడానికి చక్రీయంగాగానీ, నిరంతరంగాగానీ చేసే కృషిని 'సాధన' అంటాం. ఏదేని విషయాన్ని నేర్చుకొనడంలో, నేర్చుకొన్నది దోషాలు తొలగి బలపడటంలో, బలపడింది అవగాహనలో వికసించడంలో, అట్లా వికసించింది మన స్వభావంగా మారడంలో 'అభ్యాసమే' కీలక ఊతమై నిలుస్తుంది. అప్పుడు మనం నేర్చుకొన్నది సందర్భోచితంగా, సహజంగా, సమర్థంగా, అప్రయత్న ప్రవర్తనగా ప్రకటితమవుతుంది. 'అభ్యాసం కూసు విద్య' అన్న నానుడికి అసలు అర్థం ఇదే. ఇంగ్లిషులో దీన్నే 'సెకండ నేచర్' అంటారు. అభ్యాసానికి ముందు నిర్ధారిత విషయ పరిజ్ఞానం, ప్రయోగ మార్గదర్శనం అనుభవజ్ఞులైన గురువుల నుండి తప్పనిసరిగా పొందవలసిందే. లేకుంటే కృషి సరైన దిశలో సాగక సత్ఫలితాలకు బదులు దుష్ఫలితాలు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే అంటారు మనవాళ్ళు, 'గురువు లేని విద్య గుడ్డివిద్య' అని. సాధారణంగా అభ్యాస స్థాయి వ్యక్తి వయసు, మానసిక పరిణతి, పట్టుదలపైన ఆధారపడి ఉంటుంది. మనకు అందే, మనం పొందే ప్రేరణాబలం వాటి



పరిమితులను కొంతవరకు చెరుపగలుగుతుంది. అభ్యాసం కుంటుబడకుండా సవ్యంగా, సబలంగా సాగడానికి తదనుకూలమైన ఆహార అలవాట్లు, పరిసరాలు, సాంగత్యం వంటివీ అత్యవసరం. ఈ విషయంలో జాగ్రత్తపడకుంటే తగు స్థాయి ఫలితాలు సంప్రాప్తించకపోగా, వైఫల్యమూ ఎదురవవచ్చు. అభ్యాస నాణ్యతను, ఉన్నతిని నిర్ణయించే ఇంకొక అతి ముఖ్యమైన విషయం 'అభ్యాసకుడి వైఖరి' (ఆటిట్యూడ్). ఇది స్వార్థపూరితమైతే అభ్యాసం తీవ్ర ఏకాగ్రతతో సాగినా, ఆశించిన ఫలం సంపూర్ణంగా లభించినా, ఆ ఫల వినియోగం పరహితాన్ని మరచి అహంకారంతో, అత్యాశతో, భయక్రోధాదులతో సాగి పాపాన్ని మూటకడుతుంది. పర్యవసానంగా అది సాధకుని వినాశనానికే దారితీస్తుంది. ఒకవేళ ఈ వైఖరి పరహితార్థమైందైతే ఆ ఫల వినియోగం సకల సజ్జన సుఖాపేక్షతో, ప్రేమ, సంతోషం, తృప్తి వంటివాటితో సాగి పుణ్యాన్ని మోసుకొస్తుంది. ఈ నిస్వార్థ వైఖరే నిరంతరం అంతఃప్రేరణగా ప్రజ్వలిస్తూ అభ్యాసాన్ని పవిత్రనిష్ఠగా, నిరవధికంగా కొనసాగింపజేస్తుంది. అలాంటి అభ్యాసమే జీవన కౌశలాలను పదునుపరచి, మూల్యాలను మెరుగుపరచి, సమర్థతతో సమాజంలో ఆదర్శప్రాయునిగా నిలిపి, అనుభూతిలో సంతృప్తిని నింపి, సంస్కారాలకు పుణ్యబలాన్నిచ్చి జన్మను సార్థకం చేస్తుంది. మన జీవన విధానంలోకానీ, పలు రకాల అభ్యాసాలలోకానీ ఆధ్యాత్మిక ప్రభను అంటే ప్రకృతిపట్ల, సమాజం పట్ల, వాటి శాసనసూత్రమైన ఈశ్వర శక్తిపట్ల ఆర్ద్ర, అభేద, ఆత్మీయ, అనన్య భావనను ప్రతిష్ఠింపజేయాలి. దీంతో దక్కే ఏ ఫలాన్నైనా 'ఈశ్వర ప్రసాదం'గా స్వీకరించినప్పుడు జీవితమే కర్మయోగమవుతుంది. ఏ కర్మాసక్తులూ కట్లు బిగించవు. అప్పుడు జీవితం 'మోక్ష పథగామి'గానూ సాగుతుంది. అభ్యాస జీవనాన్ని ఇలా ఆధ్యాత్మిక పరిమళంతో నింపుకోవడం ద్వారా భౌతిక జీవనాన్ని ధర్మబద్ధంగా సంపన్నమయం చేసుకోగలం. ఫలితంగా పుణ్యగంధాల ఆత్మానందంతో మానవజన్మ ధన్యమవుతుంది.



# సకల ఐశ్వర్య ప్రదాయకం ఓం శ్రీం శ్రియై నమః

సువర్ణవృద్ధిం కురు మే గృహే శ్రీః
సుధాన్యవృద్ధిం కురు మే గృహే శ్రీః
కళ్యాణవృద్ధిం కురు మే గృహే శ్రీః
విభూతి వృద్ధిం కురు మే గృహే శ్రీః

ధనం, ధాన్యం, పుత్రులు, మిత్రులు, బంధువులు, వాహనాలు, భృత్యులు, దాసీజనం మొదలైన వానిని 'అష్ట ఐశ్వర్యాలు' అని పూర్వకాలంలో అనేవారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యం, సంతోషం, సంతృప్తి, ప్రశాంతత, ధైర్యం, జ్ఞానం, విద్య, శక్తి మొదలైన వానిని 'అష్ట ఐశ్వర్యాలు'గా గుర్తించాల్సి ఉంది. మొదటివి కనిపించే ఐశ్వర్యాలు కాగా, తర్వాతివి కనిపించకుండా మనలోనే ఉండి మనలను ప్రేరేపించి, మన స్థాయిని పెంచే ఐశ్వర్యాలు. ఇవన్నీ మనలో, మనతోనే ఉండాలంటే మనం వాటికి మూలమైన పాంచభౌతిక శక్తితో కలిసి ఉండాలి. కనిపించే సంపదలన్నీ అనుభవిస్తుంటే అయిపోతుంటాయి. కనిపించని సంపదలు ఎంత అనుభవించినా తరగకుండా ఉంటాయి. సంతోషం, ధైర్యం, ఆరోగ్యం, జ్ఞానం మొదలైన వాటన్నిటికీ లెక్కలు కట్టడం అసాధ్యం. ఇవి తరగని సంపదలు. ఇంకా పెరుగుతూనే ఉంటాయి. వాటిని ఇంకా పెంచుకుంటూ పోవాలి. అవి పెరుగుతుంటేవ్యక్తిలో శక్తి పెరిగి, నందాత్ముడవుతుంటాడు. మనలోని, మన చుట్టూ వున్న పాంచభౌతిక శక్తికే 'శ్రీం' అని పేరు. ఆ శక్తితో మనం ఎంత ఎక్కువసేపు గడిపితే అంతగా మనలోకి ప్రసరించి, మన మానసిక, భౌతిక శరీరాలను సమన్వయం చేస్తుంది. ఈ లోకంలో మనం శక్తివంతులం అనిపించుకోవాలంటే శరీరానికి, మనసుకు రెండిటికీ శక్తి ఉండాల్సిందే. పార్వతిగా, లక్ష్మిగా, సరస్వతిగా భావించే మూలరూపమైన ఆ 'శ్రీమాత'ను నిరంతరం ఉపాసిస్తే ఈ కనిపించే, కనిపించని సంపదలు, ఐశ్వర్యాలన్నీ మనతోనే ఉంటాయి. పాంచభౌతిక శక్తిలోనే సంపదలన్నీ ఇమిడి ఉంటాయి. అందుకే ఆ శక్తి స్వరూపిణి అయిన శ్రీమాతను 'ఓం శ్రీం శ్రియై నమః' అనే మంత్రంతో ఆరాధిద్దాం. ధన కనక వస్తు వాహన పుత్ర పౌత్రాది దృశ్య సంపదలు అపరిమితంగా మనతో చేరడానికి శక్తి, జ్ఞానం, ధైర్యం, సంతృప్తి మొదలైన ఆదృశ్య సంపదలు మనతోపాటే ఉండటానికి కనీసం ఒక గంట ఈ జపం చేద్దాం. అవసరాన్నిబట్టి దీక్షతో లక్షల సంఖ్యలో జపిస్తే సర్వ దారిద్ర్యాలు దూరమవుతాయి.

## సమస్యా నీదే.. పరిష్కారమూ నీదే!

- గీతా వాక్యం - న కాంక్షే విజయం కృష్ణ! న చ రాజ్యం సుఖానిచ!

- కింనో రాజ్యేన గోవింద! కిం భోగైర్జీవితేన వా? (భగవద్గీత - 1- 32)

'కృష్ణా! నాకు విజయంపై కోరికలేదు. ఓ! గోవిందా.. నాకు ఈ రాజ్యంతో గానీ, భోగాలతో గానీ, జీవితంతో గానీ ఏ విధమైన ప్రయోజనం లేదు!' అంటూ కురుక్షేత్రంలో అర్జునుడు అస్త్రసన్యాసం చేశాడు. అది కురుక్షేత్రం. అంటేనే కార్యక్షేత్రం. అక్కడ కర్తవ్యాన్ని నిర్వహించాలే కానీ, సొంత భావనలకు అవకాశం ఉండదు. క్షత్రియుడిగా అర్జునుడి కర్తవ్యం ధర్మహాని జరుగుతున్న సమయంలో, అధర్మాన్ని నిగ్రహించి ధర్మాన్ని సంస్థాపించడం. నిర్దేశిత ధర్మాచరణకు సిద్ధమై కురుక్షేత్రానికి వచ్చిన అర్జునుడు.. ఇరుసైన్యాలలో తనవారిని చూసి, విమోహియై అస్త్రసన్యాసం చేస్తున్నాడు. కార్యాచరణవేళ సమర్థుడైన వ్యక్తి అస్త్రసన్యాసం చేయడం అవాంఛనీయం. లక్ష్యం నిర్దేశితమైంది. వనరులు సమకూర్చుకున్నారు. యోజనా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఎవరి బాధ్యతలు వారికి అప్పగించడం జరిగింది. అర్జునుడి కార్య నిర్వహణా దక్షత, ధైర్య సాహసాలు, ప్రజ్ఞాపాటవాలు, గతంలో తాను సాధించిన విజయాలు ప్రాతిపదికగా.. అతణ్ని పూర్తిగా నమ్మి ఏడు అక్షౌహిణులతో పదకొండు అక్షౌహిణుల సైన్యాన్ని ఎదిరించడానికి రంగం సిద్ధమైంది. ఆ సమయంలో అర్జునుడు అస్త్రసన్యాసం చేశాడు. ఇక్కడ కృష్ణా, గోవిందా అనే రెండు సంబోధనలు ముఖ్యమైనవి. 'కృష్..' అనేది భూవాచకం. భూమి ఫలితాన్నిస్తుంది. భూమి కృషికి, కర్తవ్యపాలనకు సంకేతం. 'ణ' కారం నివృత్తి మార్గం. ఫలితాపేక్షతో చేసే కృషి వల్ల మోక్షం రాదు. ఫలితాపేక్షలేకుండా ఎవరైతే కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహిస్తారో వారికి మోక్షం వస్తుంది. 'నేను చంపుతున్నాను' అనే కర్తృత్వ భావన అర్జునుడిలో ఉంది. గోవిందా అనడంలో 'గో' శబ్దం ఇంద్రియాలకు ప్రతీక. ఇంద్రియాలను జయించిన వారికి శాశ్వతమైన ఆనందాన్ని ఇచ్చేవాడు గోవిందుడు. ఇంద్రియాలను జయించడం అంటే ఇంద్రియాల పని విధానాన్ని అవగాహన చేసుకొని, వాటిని ప్రభావవంతంగా ఉపయోగించుకోవడం మాత్రమే. జీవితమనే మరొక పదం ఉన్నది ఇందులో. బతకడం వేరు, జీవించడం వేరు. జీవించడంలో ప్రయోజనం ఉంది. అర్థవంతమైన, ప్రయోజనకరమైన, ఆనందకరమైన, అభ్యుదయకారకమైనది జీవితం. సుఖభోగాలు రెండూ భౌతిక జీవితానికి సంబంధించినవే. ప్రలోభానికి గురిచేసేవే. రాజ్యమూ శాశ్వతం కాదు. 'అశాశ్వత రాజ్యభోగాల కోసం, అయినవారిని అంతమొందించడం యుక్తమా?' అని సంశయిస్తున్నాడు అర్జునుడు. అర్జునుడు ఇప్పుడు తన సమర్థత కన్నా తక్కువ స్థాయి భావాలని ప్రదర్శించి అవే ఉదాత్తమైనవిగా భ్రమపడుతున్నాడు. తనకు యుద్ధాలు కొత్తనా? ఎన్నో యుద్ధాలలో పాల్గొని జైత్రయాత్రలు చేశాడు. ఆ యుద్ధాలలో ఎందరు చనిపోలేదు? పిరికివాడా.. అంటే కాలకేయ నివాత కవచాది రాక్షసులను నిగ్రహించాడు. ఇంద్రుని అర్ధ సింహాసనాన్ని అధిష్ఠించాడు.